# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Thursday, the 27th September 1956.**

The House met in the Assembly Hall, Kurnool, at Nine of the Clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

## I. QUESTIONS AND ANSWERS

### STARRED QUESTIONS

*Integration of the Laws of Andhra and Telangana*

298.

476* Q : SRI M. NAGI REDDI:—Will the Hon. the Chief Minister be pleased to state whether the Government of Andhra and Hyderabad propose to appoint a Committee of legal experts to go into the matter of integration of the Laws of Andhra and Telangana?

THE HON. Dr. B. GOPALA REDDI :—

Under clause 121 of the States Reorganisation Bill adaptations or modifications of laws whether by way of repeal or amendment should be made before the expiry of one year after the appointed day. The laws in Hyderabad are all in Urdu except those enacted in recent years. The Government, therefore, considered it necessary to employ special staff to go into the question of adaptation of the Hyderabad laws immediately and have accordingly sanctioned the employment of one Deputy Secretary with ancillary staff in the Law Department to take up this work in collaboration with the special staff sanctioned in the Law Department of the Hyderabad Government. The question of integration of laws of Andhra and Hyderabad will be left over for examination by the future Government of Andhra Pradesh as it would in many cases involve questions of policy.

There is no proposal to appoint a Committee at present for the purpose.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—మనం క్రొత్తగా వెళుతున్నాము కనుక Acts అన్ని తెలియడం కష్టంగా ఉంటుంది, బొంబాయి గవర్నమెంటు వారు 10 సంవత్సములకు ఒక సారి చట్టముల నన్నింటిని consolidate చేసి codes గా వేస్తున్నారు. అదే విధంగా హైదరబాదు చట్టాల నన్నింటిని codes వేసి సభ్యులకు అందచేస్తారా.

THE HON. SRI B. GOPALA REDDI :—మద్రాసు గవర్నమెంటు వారు కూడా చేస్తారు ఆ విధంగా. తప్పకుండా ఆ విధంగా ఇక్కడ కూడా చేస్తారు.

SRI R. B. RAMAKRISHNA RAJU .—Does it mean. Sir, that till the integration of laws takes place, the present Andhra State will be administered by different laws in Hyderabad ?

THE HON. Dr. B. GOPALA REDDI :—Yes, for the time being·

SRI PRAGADA KOTAIAH:—చట్టాలసంగతి ప్రభుత్వం ఆలోచిస్తోంది. పెద్ద పెద్ద co-operative institutions merger గురించి పధకం ఏమైనా ఉన్నదా?

THE HON. SRI B. GOPALA REDDI :—అన్నీ ఆలోచిస్తారు.

SRI G. YALLAMANDA REDDI :—చట్టాలన్నింటిని integrate చేసే ముందు ఉరుదులోని చట్టాలను ఇంగ్లీషులోనికి తర్జుమా చేసి సభ్యులకు అంద చేయడానికి అవకాశం కల్పిస్తారా.

THE HON. Dr. B. GOPALA REDDI :— అన్నిప్రయత్నాలు జరువ బడుతున్నాయి.

*Construction of Buildings at Kurnool.*

299.

*203 Q: SRI S. VEMAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state the amount now outstanding out of the money sanctioned by the Government of India for the construction of buildings at Kurnool ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—No amount was sanctioned by the Government of India for the construction of buildings at Kurnool.

*Land requisitioned in Koritapadu village, Guntur taluk*

300.

*516 Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) whether the Government of the Composite Madras State have requisitioned the land with Survey No. 288-B. etc., in Koritapadu village, Guntur taluk, Guntur district under the Defence of India Act of 1940 ;

(b) whether the Government of the Composite Madras State or the Government of Andhra, its successor have handed over those lands

after the war purposes were over to the original land owners under the Madras Requisitioning Land (Continuance of Powers) Act, 1952; and

(c) if not, why not?

THE HON. SRI K. CHANDRAMOULI:—

*Clause* (a) The answer is in the affirative.

*Clause* (b) The answer is in the negative.

*Clause* (c) Since after requistion, the lands in question were acquired permanently, and since the owners of the lands were paid due compensation, the question of returning the lands to the original owners does not arise.

SRI VAVILALA GOPALA KRISHNAYYA:— Defence of India Act క్రింద వాటిని తీసుకున్నపుడు యుద్ధ సమయానికి మాత్రమే అని తరువాత return చేస్తాము అని అన్నారు. తరువాత extend చేసేటప్పుడు ఇదే సమస్య మద్రాసు అసెంబ్లీలో వచ్చినపుడు పొలాలు వాళ్లకుఇస్తాము అన్నారు. Compensation ఇవ్వలేదు. తీసుకుంటే గవర్నమెంటు తీసుకోవాలి. లేకపోతే owner కు రావాలి. కాని నడుంగా acquisition తీసుకున్నవాళ్ళకు ఇవ్వడం ఏ విధంగా సబబు అవుతుంది? ఈ విషయం ఆలోచిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI:— నడుమ ఉన్నవాళ్ళకు ఈ ప్రశ్నకు సంబంధంలేదు. Compensation pay చేసాము. గవర్నమెంటు acquire చేసింది.

Mr. SPEAKER:— The land is acquired and compensation is paid to him.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ఇవి Land acquisition Act క్రింద తీసుకున్నది కాదు. Defence of India Act క్రింద technical institutions కోసము గవర్నమెంటు స్వాధీనం చేసుకున్నారు. అది కూడా temparory గా యుద్ధకాలానికి మాత్రమే తీసుకున్నారు. Extend చేసేటపుడు కూడా ఒక సంవత్సరం మాత్రమే extend చేస్తున్నాము అన్నారు.

THE HON. SRI K. CHANDRAMOULI:—మొదట్లో temporary అనవచ్చును. గవర్నమెంటుకు land acquire చేసే హక్కు ఉన్నది అని గోపాల కృష్ణయ్యగారికి బాగా తెలుసును. Compensation pay చేశాము. Acquire చేశాము.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— గవర్నమెంటు acquire చేయవచ్చును. కాని వీనిని Defence of India Act క్రింద తీసుకున్నారు. It cannot be taken Sir.

[27th September 1956

THE HON. SRI K. CHANDRAMOULI :— గవర్నమెంటుకు right ఉన్నదని నేను చెబుతున్నానుకదా ?

SRI S. VEMAYYA:— ఏ purpose కోసము తీసుకున్నారో ఆ purpose fulfil అయినదా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— మొదట ఒక purpose కోసము తీసుకున్నా తరువాత మార్చుకోవచ్చు. గవర్నమెంటుకు కావాలని తీసుకున్నాము.

SRI G. YALLAMANDA REDDI :— Acquire చేయవలసిన ప్రత్యేక పరిస్థితులు ఏమి ? ప్రభుత్వం తీసుకొనవలసిన అవసరం ఏమి వచ్చింది ?

THE HON. SRI K. CHANDRAMOULI :— ప్రభుత్వానికి కావలసి తీసుకున్నాము అంటే ఆలోచన ఏమిటి ?

SRI PILLALAMARRI VENKATESWARLU :— ప్రభుత్వానికి ఏ purpose కు కావలసి తీసుకున్నారు?

THE HON. SRI K. CHANDRAMOULI :— దేనికి కావలసివస్తే ఆ purpose కోసము వినియోగిస్తారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— నేను అడిగేది ఏ purpose కోసము తీసుకున్నారని—తరువాత మీ ఇష్టం వచ్చినట్లు చేయవచ్చు.

THE HON. SRI K. CHANDRAMOULI :— Orignial గా ఒక purpose కోసం తీసుకోవచ్చు. తరువాత మారవచ్చు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా ఏ purpose కోసం అని అడిగితే చెప్పడం లేదు; చెప్పించాలని కోరుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI :— వాటిమీద Buildings కట్టారు. ఏ purpose కోసమయినా వినియోగించుకోవచ్చు.

SKI VAVILALA GOPALAKRISHNAYYA. దీనిపై అర్ధగంట డిబేటు ఇప్పించాలని లేదా ఇంకాకొన్ని Supplementaries allow చేయాలని కోరుతున్నాను. ఇందులో చాలా Important సమస్య involve అయియున్నది.

Mr. SPEAKER: The matter is not one of public importance in which all members are interested. It is a matter relating to a particular locality in which the Hon. Member Sri Vavilala Gopalakrishnayya is alone interested.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—ఇది personal interest కానేకాదు. ఒక policy involve అయియున్నది. Defenee of India Act క్రింద ఒక purpose కోసము తీసుకున్నారు. ఆ purpose కోసము వాడుకోకుండా మరొక purpose కోసము individual వాడుకోడానికి గవర్నమెంటు acquire చేసిఇచ్చారు. Individual వాడుకోడానికి గవర్నమెంటు భూమి aequire చేసి ఇస్తుందా? Defence of India Act క్రింద తీసుకుంటే మరొకపనికి ఇస్తారా ? ఇపుడు Defence of India Act క్రింద గవర్నమెంటు purposes ఏమిలేవు. మద్రాసు ఎసంబ్లీలో extend చేసినపుడు - తమకుకూడా గుర్తు ఉండవచ్చును - సుబ్రహ్మణ్యంగారు consider చేస్తాము అన్నారు.

THE HON. SRI K. CHANDRAMOULI:— నోటి మాటలు జరిగి ఉండవచ్చును. Writing లో ఏమీలేదు.

SRI K. BRAHMANANDA REDDI:— ఈ విషయంలో కొంత misunderstanding, confusion ఉన్నది కనుక position explain చేస్తూ వివరాలు table మీదపెడతారా?

THE HON. SRI K. CHANDRAMOULI:— ప్రశ్నలో confusion ఏమీలేదు. Compensation ఇచ్చారా, లేదా అని అడిగారు. Compensation pay చేసాము.

Mr. SPEAKER:— In the Madras State, the life of the Act was extended so as to enable the Government to restore properties to the owners, if I remember right.

*Subsidies for library buildings.*

301.

*150 Q: SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether it is a fact that the Government instructed the Planning and Development Committees not to grant subsidies for library buildings; and

(b) if so, whether it will not hinder the progress of the socia education?

THE HON. SRI K. VENKATA RAO:—

(a) It is not permissible to utilise Block funds for the grant of subsidies for the construction of library buildings in Community Project, Community Development and National Extension Service areas. The libraries should be located in Community Centres, village schools, panchyat-ghars or in buildings provided by the public for the purpose.

(b) No difficulty has been experienced in starting libraries and as such it cannot be said that progress of social education has been hindered on this account.

SRI V. VISWESWARA RAO :—Social Educaion అంటే Library ఉద్యమాలు మొదలయిన వాటికి గ్రామాలలో భవనాలు కట్టడానికి ప్రజల సహకారంతో ప్రభుత్వంవారు పూనుకుంటారా ?

THE HON. SRI K. VENKATA RAO :—Comunity Centres కనుక కడుతున్నారు, కట్టిన తరువాత Libraries పెట్టుకుంటున్నారు. Libraries కోసం buildings కడుతుంటే ఇంక development ఉండదు ; డబ్బు అంతా buildings కే పోతుంది.

SRI P. VENKATASUBBAYYA :—N. E. S. Blocks, Community Blocks లేనిచోట లైబ్రరీలకోసము buildings కడతారా ?

THE HON. SRI K. VENKATA RAO :— గవర్నమెంటు ఏ బిల్డింగులు కట్టరు. Local Development Works లో ఎవరయినా దానం చేసి కాని శ్రమదానం చేసికాని సుబ్బయ్యగారు కట్టిస్తే మాకు అభ్యంతరం లేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—Grant, subsidy ఎంత మొదలుకొని ఎంతవరకు ఇవ్వటానికి అవకాశం ఉంది ?

THE HON. SRI K. VENKATA RAO :—Local Development Work లో చెరిసగం పప్పు ఉప్పు అని అనేకమార్లు చెప్పాను. ఆయన జ్ఞాపకం పెట్టుకోడు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—పప్పు ఉప్పు కాదు. Grants subsidy ఇపుడు books మొదలైన వాటికి ఎంతవరకు ఇవ్వటానికి వీలుంటుంది ?

THE HON. SRI K. VENKATA RAO — అది అక్కడి స్థలాన్ని బట్టి ఉంటుందండి. దీనిని గురించి permanent గ ఏమీ లేదు.

SRI B. APPA RAO :— వ్యక్తులు గ్రంథాలయాలకు భవనములు ఇస్తున్నా block areas లో గ్రంథాలయాలను ప్రోత్సహించడానికి grant లు ఇవ్వలేదు. అది ఆలోచిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—ఇస్తున్నారండి చాల చోట్ల ఏ ఊళ్లో ఇవ్వలేదో తెలియ పరిస్తే ఆలోచిస్తాను.

27th September 1956]

SRI N. SREENIVASA RAO :—అధ్యక్షా, మంత్రి గారు పప్పు,ఉప్పు అంటున్నారు. పప్పు శేరు 10 అణాలు ఉప్పు శేరు బేడ. ప్రజలు బేడ పెట్టి కొంటారు. ప్రభుత్వం వారు పది అణాల చొప్పున పప్పు కొంటే ఉప్పు ప్రజలు కొంటారు. ఆ విషయం ఆలోచిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—సాధారణంగా ఉప్పు వేస్తేగాని రుచిరాదు గనుక ప్రభుత్వం ఉప్పు ఇస్తుంది. పప్పు Sreenivasa Rao గారు పట్టుకొని రావాలి.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, Block area లో గ్రంథాలయాలు కట్టుతున్నారని చెప్పి మంత్రి గారు సెలవిచ్చారు, N. E. S. Blockarea లో, ఒక్క గ్రామంలోనే కట్టడం జరుగుతున్నది. అక్కడే ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టడం జరిగింది. అట్లా కాకుండా దానిని ఎక్కువ గ్రామాలలో జరిగేటట్లు చూస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—అందుకోసమే circulating libraries పెట్టామండి. ఒక చోట పుస్తకాలు పెట్టుకొని ప్రతి గ్రామంలోకి social educational organisers, village level workers పుస్తకాలు తీసుకెళ్లి చదివించేటటువంటి ఏర్పాట్లు జరుగుతాయి.

Buildings కట్టితే ఉన్నటువంటి 75 వేల రూపాయలు library buildings కే అవుతుంది. ఇక గ్రామాలలో ఏ పని జరుగదు. ఇది అంతా లెక్క చూచుకునే ఈ కార్యక్రమం మొదలు పెట్టాము.

*Assistant Supervisors in the Chittivalasa Jute Mills.*

302.

*252 Q: SRI B. RATNASABHAPATHI :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

(a) whether it is a fact that there is disparity in the scales of pay and also allowances in respect of Andhra and non-Andhra Assistant Supervisors in the Chittivalasa Jute Mills in Visakhapatnam district;

(b) if so, the respective scales of pay between these two categories:

(c) whether a copy of the Government Memorandum No. 53878 G. 55, dated 17th October 1955 will be placed on the Table of the House; and

(d) in spite of the above Government Memorandum why Andhra Assistant Supervisors in Chittivalasa Jute Mills in Visakhapatnam district have been denied the benefit of Bonus since 1950 given to the labourers even though they form part of the same labour union?

[27th September 1956

THE HON SRI G. LATCHANNA:—

(a) Yes, Sir. There is difference in the scales of pay of Assistant Supervisors in the preparing and Spinning Department in the Mills which is due to difference in experience and qualifications.

(b) This does not arise as there are no separate scales of pay as such for Andhras and non-Andhras.

(c) A copy * of the Memorandum No. 53878 G/55 dated 17-10-55 is laid on the table of the House.

(d) This does not arise as there is nothing in the Memorandum regarding payment of Bonus to the Assistant Supervisors.

(a) అవునండి. గాని ఇది ఆంధ్ర, non-Andhra అనే పద్ధతిలోగాక seniority, juniority పద్ధతిలో ఉన్న తేడాలు అవి.

(b) మొదట (a) clause కు ఇచ్చినటువంటి జవాబును అనుసరించి (b) ప్రశ్నకు అవకాశం లేదు.

(c & d) memorandum అనేది ప్రభుత్వానికి 17–10–55 వ తేదీన వచ్చినది. దానిని Table మీద పెట్టడం జరిగింది. అది bonous కు సంబంధించింది.

SRI B. RATHNASABHAPATHI :— ఈ Jute మిల్సులో ఉన్నటువంటి ఆంధ్రులు అందరుకూడ non-Andhras కు juniors అనా మీ అభిప్రాయం?

THE HON SRI G. LATCHANNA :— నా అభిప్రాయం కాదు. ఉన్న లెక్కలు అవి. Andhras 4 సంవత్సరములవారు ఉన్నారు. Non-Andhras 15 సంవత్సరములు 20, సంవత్సరములవారు ఉన్నారు.

SRI B. RATHNASABHAPATHI :—ఇవి labour department వారు విచారణ చేసిన సంఖ్యలేనా ?

THE HON. SRI G. LATCHANNA :— నేను ఇందాక మనవిచేసింది అభిప్రాయంగా చెప్పలేదు. లెఖలుగ చెప్పుతున్నానని మనవి చేస్తున్నాను.

SRI G. YELLAMANDA REDDI :— అధ్యక్షా, ఇక్కడ మన table మీదపెట్టిన కాగితంలో ఆ discrimination ను గురించి workers గాని, Workers Union గాని complaint చేయలేదని చెప్పబడింది. Complaint చేయలేదు కాబట్టి ప్రభుత్వంవారు విచారణ చేయలేదా ? విచారణ సాధ్యంకాదని కూడ చెప్పబడిందన్నమాట. అందువల్ల passive గ దాంట్లోఉన్న complaint ను అంగీకరించినట్లే అర్థంఅవుతుంది. అందువల్ల మంత్రిగారికి workers ఏమైనా complaint చేశారా

* Vide appendix I at page 282 infra.

లేదా అనే point నుంచి కాకుండా అసలు దానిని పూర్తిగ investigation సాగించడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :— ఇచ్చిన సమాధానాలను వింటే గౌరవసభ్యుల ఈ ప్రశ్నకు అవకాశంలేదు. మేము ఇచ్చినది యూనియన్ తరపున complaint రాలేదు. Private ఆసామీచేత complaint అయినప్పటికి విచారణ చేశాము, ఈ భోగట్టాలు అన్నీ కనుకొన్నాము అని మనవి చేస్తున్నాను.

*Kumaresa Handloom Weavers' Co-operative Society, Podaturpet*

303.

* 680 Q: SRI S. RANGANATHA MUDALIAR :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state:

(a) is it a fact that the Board of Directors of the Kumaresa Handloom Weavers' Co-operative Society at Podaturpet (Chittoor district) was superseded in 1955 and a Special Officer was appointed.

(b) whether it is a fact that the Deputy Registrar of Co-operative Societies, Tirupati, has not given any support to revive the Society but recommended for its liquidation and issued instructions to the manager of the Tiruttani Central Godown to stop supply of yarn to the Weavers' Co-operative Societies in Podaturpet area; and

(c) if so, the reason for such drastic action?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) Yes, sir.

(b) It is not a fact that the Deputy Registrar, Tirupathi, has not given any support to the Society. All possible assistance was given by him to enable the Society to recover. It is also not a fact that he instructed the Manager of the Tiruttani Central Godown to stop supply of yarn to the Weavers' Co-operative Societies in Podaturpet area.

(c) The Deputy Registrar recommended the liquidation of the Society, as there was no improvement in its affairs, in spite of all the help rendered by the Department.

SRI S. RANGANATHA MUDALIAR:— Will the Government onsider the revival of the society with a new set of directors?

THE HON. SRI D. SANJIVAYYA:— I don't think it will be possible on account of the fact that the society sustained a loss of Rs. 46, 120/- in 1953-54 and it is also indebted to the Central Bank to the extent of Rs. 62,000 and odd.

[27th September 1956

SRI P. VENKATASUBBAYYA.— ఈ societies ని liquitate చేసే ముందు దానిని revive చేయడానికి ప్రయత్నంగా ఆ బోర్డును reconstitute చేస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:— ఇపుడు supersede చేశాము. Special Officer ఉన్నాడు. మూడు వేల రూపాయలుకూడ ఇచ్చి revive చేయ మని అడిగాము. Cuddapah Regional Marketing Officer వల్ల అదికూడ జరుగ లేదు. అందువల్ల there will be no proposal.

SRI P. GOPALU REDDI:— అధ్యక్షా, ప్రొద్దుటూరు పేట గ్రామంలో ఇదేవిధంగా 9 societies ఉన్నాయని ప్రభుత్వానికి తెలుసుకదా? ఆ 9 society లలో ఒక్కొక్క society ఒక family తో సంబంధించిన దేనా ? లేక ప్రజలందరు మెంబర్లుగా ఉన్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON. SRI D. SANJIVAYYA:— తొమ్మిది సొసైటీలు ఉన్న సంగతి మాత్రం తెలుసునుగాని అది నేను Co-operative minister కాకపూర్వమే జరిగింది. వాటి అన్నిటిని amalgamate చేస్తే, M. L. A ల వద్దనుంచి amalgamate చేయవద్దని representation రాకపోతే నేను వాటిని amalgamate చేస్తాను.

*Allotment of additional seats to Panchayats.*

304.

* 241 Q: SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state:

(a) the reasons for asking the District Panchayat Officers to conduct Panchayat Elections without the Government themselves allotting the additional seat to each Panchayat; and

(b) whether the Government instructed the District Panchayat Officers orally or in writing regarding the process of allotting additional seats to Panchayats?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—

(a) It is not possible for the Government to allot additional seats to each of the nearly 7000 panchayats in the State. The District Panchayat Officers being district officers are in a better position to make the allotment after considering all relevant circumstances.

(b) A copy * of the circular of the Inspecter-General of Local Administration is placed on the table of the House.

---

* Vide appendix II at page 282 infra.

SRI V· VISWESWARA RAO :— అధ్యక్షా, ప్రభుత్వంవారికి సీట్లు పంచిపెట్టడం సాధ్యంకాదు అని చెప్పారు. కాని L. A. వారి circular ను అనుసరించి అయినాసరే, ఈ seats పంచిపెట్టారా ? అట్లా పంచిపెట్టనటువంటి District Panchayat Officer ల మీద చర్య తీసుకొన్నారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— అన్నీ అలా పంచిపెట్టారనే ప్రభుత్వానికి ఇంతవరకు తెలిసిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. ఎక్కడో కొద్దిగా సుమారు ఒక్క అరడజను కేసులదాకా ప్రభుత్వనోటీసుకు వచ్చాయి. ఇవి తిరిగి ఏమిచేయాలాఅని ఇపుడు law department లో consultation చేస్తున్నాము. వారి opinion వచ్చినతర్వాత దానిమీద చర్యతీసుకొంటాము. వాండ్లు చేసినది తప్పు అని తోస్తే, తప్పకుండా జిల్లాపంచాయితి ఆఫీసరుమీద action తీసుకొంటాము.

SRI G. YELLAMANDA REDDI :— అధ్యక్షా, ఈ మెంబరును జిల్లా పంచాయితీ ఆఫీసరు appoint చేసేటప్పుకు, లేదా సీటు appoint చేసే టపుడు ఒక చట్టప్రకారం కాకుండా Discrimination ఇచ్చినట్టు తెలుస్తుంది. ఆరకంగా అనేకచోట్ల సీట్లు allot చేసినారు. Disscrimination point లేకుండా ఖచ్చితమైన రూలు ఒకటి ఎందుకు పంపకూడదని అడుగుతున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—మొట్ట మొదటి లో, 2–3–56 తేదీని Go. No. 334 ( L. A. ) లో వారికి powers issue చేశారు. Specific instances చేస్తూ, examples quote చేస్తూ, Inspector General of Local Administration గారు ఇచ్చిన circular House లో Table మీద ఉంది. దాని ప్రకారమే చేస్తున్నారు. దీనిలో తప్పులు గనుక ఉన్నట్టయితే తప్పకుండా వారిమీద చర్య తీసుకొంటాము. అటువంటివి సరిగాలేదని ప్రభుత్వ నోటీసులోకి ఒక్క అరడజను కేసులు మాత్రమే వచ్చాయి.

SRI V. VISWESWARA RAO :—మంత్రి గారు సెలవిస్తూ ½ dozen కేసులు మాత్రం ఉన్నాయి అన్నారు. నేను కూడ ఒక కేసు మంత్రి గారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ముందు instructions ఇచ్చారని మంత్రి గారు చెప్పు తున్నారు. Instructions కు ను,ఈ circular కు ను ఏమి వ్యత్యాసము లేదని, Instruction, circular ఒకటే అని నేను అభిప్రాయ పడుతూ ఉన్నాను, Instructions లో ఇచ్చింది ప్రత్యేకించి పంచాయితీ ఆఫీసర్లకు powers ఇవ్వడం జరిగింది అనుకొంటాను, ఏమైనప్పటికి కూడ వారి మీద చర్య తీసుకొంటాం అన్నారు కాని అట్లా ఎక్కడైతే అన్యాయం జరిగిందో ఆ గ్రామాలలో ఎన్నికలు ఆపివేసి అక్కడ తిరిగి ఈ circular ప్రకారం ఎన్నికలు జరిపించటానికి పూనుకుంటారా ?

[27th September 1956

THE HON. SRI A. B. NAGESWARA RAO :—కొన్ని సందర్భాలలో ఎన్నికలు ఆపటానికి వీలులేదు. వీలున్న చోట్ల ప్రభుత్వం కూడ ప్రయత్నం చేస్తుంది తప్పులుమాత్రం 7 వేల పంచాయితీలలో ఆరు instances మాత్రమేవచ్చాయి. అందు వల్ల అందరికీ మొత్తం మీద చట్టం తీసుకొని రావడానికి సావకాశం లేదు. ప్రభుత్వానికి వచ్చిన సమాచారాన్ని బట్టి. exeept six instances, వీటైనంత వరకు అన్ని సక్రమంగానే జరిగినాయి. These about six are being examined by the law department.

*Agricultural Farms at Yemmiganur of Adoni taluk*

305.

* 741 Q: SRI T. G. THIMMAIAH CHETTY :—Will the Hon. the Minister for Agriculture be pleased to state :

(a) the relative estimated costs of the Agriculture Farms formerly proposed to be located at Kautalam of Adoni taluk but now established at Yemmiganur of Adoni taluk;

(b) the reasons for the change in their location in the same taluk; and

(c) the reasons why an optimum size model farm should not be located instead of a small one at Yemmiganur?

THE HON. SRI K. OBULA REDDI :—

(a) The estimated cost of the Agricultural Farm originally proposed to be located at Kautalam was Rs. 1,00,000 while that of the Yemmiganur Farm was Rs. 2,21,086 for a period of 5 years.

(b) Yemmiganur has been preferred as it is more centrally situated in the Tungabhadra Project area than Kautalam. Also it contains various representative soils of the tract.

(c) The present farm at Yemmiganur is by no means a small one; it has a total area of 75 acres, of which an extent of 37.68 acres has already been acquired by the Government, the remaining extent having been taken on lease.

*Letters or Petitions to Ministers and Heads of Departments.*

306.

* 627 Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government have issued any notification to the effect that letters or petitions shall not be addressed to the Ministers and Heads of Departments direct before approaching the lower authorities concenned in the first instance.

27th September 1956]

(b) whether it is a fact that the Government gave an assurance that the letters addresssed to District Officials will be got acknowledged;

(c) if so, whether the Government are aware that the said assurance has not been observed; and

(d) if so, will the Government take suitable steps to set right the matters?

THE HON Dr. B. GOPALA REDDI :—

(a) and (b) "Yes, Sir".

(e) No such case has come to the notice of Government so far.

(d) The question does not arise.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్షా ? పై ఉద్యోగులకు సరాసరి వ్రాయికుండా మంత్రులకును క్రిందివారికిని ఏమన్నా ఉత్తరాలు వ్రాసుకొనేటట్టుంటే వారు జవాబులు త్వరగా ఇవ్వలేమని చెపుతున్నారు. మేము ఒక్కొక్కరం ఎన్నెన్నో ఉత్తరాలను వ్రాశాం. వాటికి జవాబులు రాకపోగా Acknowledgements లు కూడా రాకపోవడం జరుగుతున్నది. అట్లాంటి పరిస్థితులలో ఏమి చేయాలో instructions ను ఇచ్చి అమలు జరపటంలేదని కొన్ని Department పై officers కూడా క్రింది officers దగ్గరనుంచికూడా జవాబులు రావటంలేదు అని అంటారు. దాన్నేమైనా ఆలోచిస్తారా ?

THE HON Dr. B. GOPALA REDDI:— మీ సలహాప్రకారం కార్యం కావాల్నా ? Acknowledgement కావాల్నా ? కార్యంమాత్రం జరుగుతూన్నది. Acknowledgement మాత్రం లేకపోతేనేమి?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— కార్యం జరుగుతున్నదేమో నాకు తెలియదనుకోండి. వారు అనుభవం లేదంటున్నారు. నాకు ఆ కార్యాల విషయంలో అనుభవంకూడా లేదు. రెండవది అసలు మేము పిటిషన్లను పెట్టితే consider చేస్తున్నామని జవాబులు వస్తే సంతోషమే, జవాబులు రాకపోగా దానికి Acknowledgement కూడా రాలేదు. ఈ రెండూ రాకపోతే ఏమవుతుందని నేను అడుగుచున్నది. మంత్రిగారికైనా చెప్పాలి. క్రింది officers కు అయినా చెప్పాలి. క్రింది officers ఏమో వినరు. జవాబులు వ్రాయరు. పైవాళ్లకేమో వ్రాయటానికి వీల్లేదు, కనుక మా position ఏమవుతుంది ? Representation ఏమి చేసుకోవాలి ?

THE HON. Dr. B. GOPALA REDDI :— వచ్చినటువంటి representations ను అన్నీ సక్రమంగా పరిశీలనచేసి త్వరలోనే కార్యనిమగ్నులు

[27th September 1956

కావాలని మేము తాఖీదులు ఇస్తాం. Acknowledgement కు మీరు అట్టే insist చేయబోకండి.

SRI R. B. RAMAKRISHNA RAJU :— Acknowledgement రాకపోతే కార్యం జరుగుతున్నదెట్లు తెలుస్తుందండి !

THE HON. Dr. B. GOPALA REDDI :— అప్పుడు మీరు ఆ రంగంలోకి పోయిచూస్తే తెలుస్తుంది.

SRI S. VEMAYYA :— కార్యం జరుగుచున్నదో లేదో తెలుసుకొనే దానికి acknowledgement అవసరం కాబట్టి తప్పకుండా acknowledgement ను పంపించేటటువంటి instructions ను ఇస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— దీంట్లో కొంచెం సాధక బాధకాలను గమనించాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు తాసీల్ దారులో, లేక చిన్న చిన్న Assistant Engineers, ఓవర్సీయర్సు, సూపర్ వైజర్సు వాళ్లు అంతా కూడా వచ్చిన petition లకు acknowledgements ఇస్తూ కూర్చుంటే ఇక వాళ్లు వేరే కార్యం చెయ్యడానికి వీలుండదు. కేవలం Ministerial Staff గా సరిపోతుం టుంది. అందువల్ల acknowledgement లేకపోయినా పని జరిగేటట్టు మీరు చూడండి. దానికి కావాలంటే fresh గా ఏమైనా తాఖీదులివ్వడానికి మాకేమి ఆక్షేపణ లేదు.

SRI VAVILALA GOPALA KRISHNAYYA :— కనీసం ఒకటి చేయండి. మేము concede చేస్తున్నామని జవాబైనా వస్తే, ఆలోచనలో ఉంద నుకోవచ్చు. జవాబు రాదు. మీరు చెప్పినట్లు మాకు acknowledgement ప్రధానం కాదు. అసలు దానియొక్క ఫలితం ఏమని చూస్తున్నాం. ఫలితం అనుకూలంగా ఉంటే, అనుకూలంగా ఆర్డర్లను వేయమనండి. లేకపోతే మేము చెయ్యటానికి వీల్లేదని అయినా తెలిపేటట్లుగా instuctions ను ఏమైనా ఇస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—పోనీ ఒకటి చేయవచ్చు నండీ. పరిశీలన పూర్తి అయినతర్వాత ఏమి action తీసుకొంటున్నారో ఆ ఆ పార్టీకి తెలుపమని మేము చెప్పుతాం. అంటే initial acknowledgement కాకుండా examination అంతా అయిపోయినతరువాత ఇదిగో దీనిమీద ఫలానా చర్య మేము తీసుకోబోతున్నాం అవి చెప్పటానికి వీలుంటే ప్రయత్నం చేస్తాం.

SRI P. SREERAMULU :—అధ్యక్షా, acknowledgement ఇవ్వమని insist చేయవద్దు అని చెప్పారు. కాని అసలు మేము వ్రాసినటువంటి ఉత్తరాలుగానీ పెట్టిన petitions గానీ అందినవో లేవో అదిఅయినా తెలుసుకోవడానికి acknow-

ledgement కావాలని insist చేస్తున్నాము. ప్రతి petition కూ acknowledgement ఇవ్వకపోయినప్పటికీ, కనీసం శాసనసభ్యుల ఉత్తరాలకైనా acknowledgements ఇచ్చేటట్లు ఉత్తరవు లిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—అది చేరిందోలేదో తెలుసుకోవడానికి Registered Post Acknowledgement due అని వ్రాస్తే తెలిసిపోతుంది. తర్వాత కొదవ విషయాలు నేను చెప్పినట్లుగా కొంతమంది చిన్న ఉద్యోగస్థులు కూడా ఉంటారు. వారు అన్ని petitions కు కూడా acknowledgements లను ఇస్తూ కూర్చుంటే కష్టమవుతుంది. చూస్తాం. M. L. A. విషయం ఆలోచించవలసిన విషయమే.

SRI M. SATYANARAYANA RAJU :—అధ్యక్షా, ఇచ్చిన petitions కార్యరూపం దాల్చటానికి ఏ సూత్రం time పట్టుతుంది? మేము ఎంత కాలం చూచి దానిని మేము తిరిగి తెలుసుకోవాలిసి ఉంటుంది?

THE HON. Dr. B. GOPALA REDDI :—3 నెలలు వేసుకోండి.

*East Godavari Central Delta Irrigation Advisory Board*

307.

* 447 Q : SRI A. VENKATRAMA RAJU :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :—

(a) whether the Government have received a copy of the resolutions passed by the East Godavari Central Delta Irrigation Advisory Board at its Conference held on 30th May 1956 ;

(b) whether the Government have examined the resolution recommending the inclusion into the permanant ayacut of the lands irrigated on a temporary basis for over ten years ; and

(c) when do the Government give effect to that resolution ?

THE HON. SRI N. SANJEEVA REDDI —

(a) Presumably the member refers to the Half yearly District Irrigation Conference held on 30-5-56 at Amalapuram. Copy of the resolutions has not been received by the Government. The Collector, East Godavari District and Superintending Engineer, Dowlaishwaram Circle have received a copy of them.

(b) No such resolution has been received by the Collector, East Godavary or the Superintending Engineer, Dowlaiswaram Circle.

(c) Does not arise.

[27th September 1956

SRI A. VENKATRAMA RAJU:— ఆ తీర్మానాన్ని ఇప్పుడు ప్రశ్న వచ్చిన తర్వాతనైనా వెంటనే దీనిని పరిశీలించి recommend చేయటానికి ప్రభుత్వానికి అభ్యంతర మేమిటి?

THE HON SRI. N. SANJEEVA REDDI మీ తీర్మానాలు చేయక ముందునుంచి కూడా Permanant Jones క్రిందట ఏదైనా fine చేయాలని ప్రభుత్వం దృష్టిలో ఉంది. కానీ చాలా additional Staff కావాల్సి వస్తుందిప్పుడు. మిగిలిన ముఖ్యమైన పనులు చాలా ఉన్నవి కాబట్టి ఇప్పుడెందుకు ఈ తొందర అని ఊరికే ఉన్నాంగానీ ఈ రకంగా II nd crop లో ఉన్న భూములను permanant jones లో చేర్చాలనే దృష్టి ప్రభుత్వానికి లేకపోలేదు. ఇకమీదట temporary jone అనేది లేకుండా ప్రతి Year Surplus గా నీళ్లు ఇవ్వడం అనేది లేకుండా permanant గా ఉండే రకంగా చెయ్యాలని ఉద్దేశం ఉందికానీ ఇప్పుడు Staff చాలదు కాబట్టి మేము ఆ ప్రయత్నానికి పూనుకోలేదు.

SRI G. NARASIMHA MURTHY :— అధ్యక్షా, అసలు Irrigation Conference లో pass అయ్యే తీర్మానలలో ప్రతి తీర్మానం కూడా ఎప్పటికి అప్పుడు ప్రభుత్వానికి అందింది అనే నిశ్చయాన్ని Collector లకు అంద చేశారు.

THE HON. SRI N SANJEEVA REDDI :— అందుసాధారణంగా Collector or Superintedin̈g Engineer మొదలైన వాళ్ళే చర్చ పుచ్చుకొంటుంటారు, అక్కడి local problems అవి. రాష్ట్రానికి మొత్తానికి సంబంధించినవి కావు. అవి మీరు pass చేసే అమలాపురంలో గానీ రాజోలులో గానీ pass చేసే తీర్మానాలు Local problems. కాబట్టి ఇక్కడ ఉన్న Collectorలు Suparintending Engineer లు చర్చ పుచ్చుకొంటారు. వాళ్ళకు అతీతమైన తీర్మానాలను మీరేమైనా pass చేస్తే National, International Issues ఇక్కడ వస్తే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వానికి పంపిస్తాం.

SRI. G. NARASIMHA MURTHY :— ఇప్పుడు గోదావరి delta కు సంబంధించినంతవరకు ఈ IInd crop Localization Scheme అనేదిఇంచుమించుగా National Issue గా భావించాలన్నదేనా అభిప్రాయం ?

Mr. SPEAKER :— వేరే ప్రశ్న వేయండి.

SRI A. VENKATARAMA RAJU:—ఇప్పుడుఇది permanant jone కు rotation jone కు సంబంధించినది కానేకాదు ఈ ప్రశ్న.

THE HON. SRI N. SANJEEVA REDDI :—Sir, may I read the question to dis prove his point? Sub-clause (b) of the question asks

‘whether the Government have examined the resolution recommending the inclusion into the permanant ayacut of the lands irrigated on a temporary basis......’.

Temporary లేక permanant కు సంబంధించినది కాకపోతే ఇంక ప్రశ్న ఏమో నాకేమీ అర్థంకావటం లేదు.

SRI A. VENKATARAMA RAJU :— ఇప్పుడు అక్కడ Ist crop కు IInd crop కు సంబంధించి నటువంటిది. వారు IInd Crop సాగుచేస్తున్నారు. Ist crop కుwater application lands ఉన్నాయి. ఈIst crop కు water application lands 10సంవత్సరాలనుంచి ఉన్నటువంటిది. Permanant అయకట్టు water regulation క్రిందకు తీసుకోవాలన్నది ఇప్పుడు ఉన్నటువంటి సమస్య ఏదో Permanant Jone కో Rotation Jone కో సంబంధించినట్టిదని తెలుపుతున్నారు. అది కాదు. 10 సంవత్సరముల నుంచి temporary basis మీద ఇస్తూన్నటువంటి వారికి permanant regulation ఇవ్వడానికి ఏమీ అభ్యంతరం ఉండకూడదు. అందుచేత పైగా ఏమిటంటే ఈ వేళ ఆయకట్టులో నున్నటువంటి capacity ఇంకా పూర్తిగా కాలేదు. Central delta లో నున్నటువంటి capacity కి దానిని మీరు ఎందుకు వెంటనే consider చేయకూడదు? Government ఏమో ఆపుచేసి ఉంచింది 44 వ సంవత్సరం తర్వాత.

THE HON. SRI N. SANJEEVA REDDI :— నేను దానికే చెప్పానండీ. ఈ సమస్యల్ని examine చేయడానికి staff ఉండి examine చేసి తర్వాత చేర్చాలికానీ Ist crop కానివ్వండి, IInd crop కానివ్వండి. ఈనాడు అవి Permanant Zone లలో లేవు. అంతవరకు వారికి స్పష్టంగా తెలుసు. Ist crop IInd crop అనే question కాదు. Permanant Zone లో ఇవి లేవు. Permanant Zone లో వీటిని చేర్చడానికి గాను దానిని examine చేసి, ఒక్కొక్క తూరి ఒక M.L.A ఇంకొకతూరి ఇంకొక M.L.A. ను బట్టి చేర్చడం బాగా లేదు. Western Delta and Eastern Delta రెండూ కలిపి ఇవి ఎల్లా చేయాలనే ప్రశ్న గురించి ఆలోచించాం మేము. ఆలోచించి కొంత staff ఎక్కువ కావాలి అవన్నీ examine చేయడానికి, Special Divisions కావాలన్నారు. అయితే నేను ఇప్పుడు ఇవ్వడానికి వీల్లేదన్నాను. వీల్లేదని చెపుతూ temporary గా postpone చేశాం అంతే. దీనిని రద్దు చేయలేదు.

*House-sites in Guntakal Municipality*

308.

* 735 Q : SRI M. RAJARAM :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) whether the Government have received a Mahajar from M. Rajaram, M. L. A., regarding assignment of house-sites in S. No. 404 of Guntakal Municipality, Anantapur district; and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI K. CHADRAMOULI :—

(a) The answer is in the affirmative.

(b) The Collector of Anantapur has reported that the assignment of plots to the encroachers will be taken up as soon as the lay-out sketches are prepared and got approved by the Director of Town Planning. The Collector has been requested to dispose of the matter expeditiously. The Member has already been informed of the position separately.

*Clearence of Slums*

309.

*498 Q: SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether the Central Government propose to give grants for the clearence of slums;

(b) whether the Central Government requested the Andhra Government to prepare and send up schemes therefor;

(c) if so, whether the schemes have been prepared and sent up; and

(d) what are the details of those schemes?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) The Central Government have proposed to give upto 25% of the cost as subsidy and 50% as loan for Slum Clearence and Sweepers Housing Schemes, provided the State Governments find the remaining 25% as a matching subsidy from out of their own resources.

(b) The anwer is in the affirmative.

(c) & (d) The Director of Town Planning has been requested to prepare detailed schemes in accordance with the instruction issued by the Government of India and they are awaited. After receipt, they will be examined and sent up to the Government of India.

(a) మురుగుప్రదేశములను బాగుచేయుటకున్నూ, Sweepers కు గృహ నిర్మాణ వసతులు కలుగజేసే నిమిత్తమున్నూ నూటికి 25రు॥ లు గ్రాంటున్నూ 50 రు॥ లను అప్పుగానూ ఇస్తామని కేంద్ర ప్రభుత్వమువారు తెలియపరిచారు. మిగిలిన 25% రాష్ట్రప్రభుత్వం భరించాలనే షరతుకూడా ఉంది.

(b) జవాబు అనుకూలము.

27th September 1956]

(c & d) దీనినిగురించి ఒకస్కీము తయారుచేసి పంపవలసిందిగా Director of Town Planning ను కోరినాము. ఆ స్కీము వచ్చినతరువాత కేంద్ర ప్రభుత్వానికి పంపబడుతుంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఇప్పుడు కొంత మంది బీదవారు గత్యంతరంలేక ప్రభుత్వస్థలాలను, ఇతర స్థలాలను Occupy చేసి పాకలు వేసుకొని నివసిస్తున్నారు. అట్టివారికి మరోప్రదేశం చూపించకుండా బలవంతాన అక్కడనుంచి తొలగించినట్లయితే వారికి వేరే ఆస్కారం లేదు. మరోచోటు చూపేవరకు వారిని అక్కడ ఉండుటకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO:— దానిని గురించి ప్రభుత్వం వారు చర్చలు జరిపారు. అట్లా ఆక్రమించినవారికి కొత్తస్థలాలను చూపించి, అక్కడకు పంపితే వారు మళ్లీ ఇక్కడికేవచ్చి మళ్లీ పాకలు వేసుకుంటున్నారు. ఈ బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టడానికి Gazette Notification అయినది. ఇది తొందరగా pass అయితే అనుకున్న కార్యక్రమాన్ని శీఘ్రగతిని అమలు చేయడానికి వీలుంటుంది.

SRI D. KONDAIAH CHOWDARY:— ఈ స్కీమును మునిసిపల్ ఏరియాకే confine చేశారా ? Major Panchayats కూడా అమలు జరుపుటకు ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI K. VENKATARAO:— అభ్యంతర మేమీలేదు. కాని మనదగ్గరున్న capacity ని బట్టి ఉంటుంది. 4వ వంతు వాటా యిచ్చుకోవాలి కనుక జాగ్రతగా ఆలోచించి ఏడాదిలో ఎక్కడెక్కడ అమలుచేసేదీ నిర్ణయించు కోవాలి.

SRI S. VEMAYYA:— రెండవ పంచవర్ష ప్రణాళికలో యిప్పటికి స్కీములో సగంకాలం పూర్తయింది. కాబట్టి వెంటనే Directr of Town Planning దగ్గరనుంచి స్కీమునుతెప్పించి కేంద్రప్రభుత్వానికి పంపడానికి ప్రయత్నిస్తారా?

THE HON. SRI K. VENKATARAO:— ఇది ఒక్క ప్రదేశానికి సంబంధించిన విషయంకాదు. ఒక ఊరిలోనే 23 చోట్లు వున్నాయి. ఒక్క గుంటూరులో 8 స్థలాలున్నాయి. వారిని పంపించే విషయంలోనూ, తీసుకువచ్చే విషయంలోనూ మనకు కొన్ని హక్కులులేవు. అట్టిహక్కులను కలుగజేసుకుందుకే ఇప్పుడు బిల్లును ప్రవేశపెడుతున్నాము. సభవారు ఆమోదిస్తే త్వరగా తీసుకోడానికి వీలుంటుంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ఇప్పుడు slums ఖాళీ చేయించిన ప్రదేశాలలో మళ్లీ ప్రవేశిస్తున్నారని మంత్రిగారంటున్నారు. అట్లాంటి వారిని ప్రభుత్వంవారు అటకాయిస్తే నాకేమీ అభ్యంతరంలేదు. కాని ఇప్పుడున్న వారికి మరోచోటు చూపకుండా తొలగించే పద్ధతిని విరమిస్తారా ?

THE HON. SRI K. VENKATARAO :— అట్లాఅయితే ఎప్పటికీ town అభివృద్ధికాదు. వీరిని తొలగించకపోతే వీధులు ఏర్పాటుచేయడం slums clearance చేయడం అసంభవం అవుతుంది కనుక ఈపద్ధతి అవలంబించకతప్పదు. కాని సాధ్యమైనంతవరకు మరోస్థలం చూపెట్టే తొలగిస్తారు. కాని compulsory కాదు.

THE HON. SRI A. B. NAGESWARARAO :— ఇప్పుడు వారు గుంటూరును గురించి చెబుతున్నారు. అక్కడే ఒక alternate site చూపించి అక్కడకు వెళ్లమంటే అది దూరం, మేము అక్కడకు వెళ్లము అన్న రోజులున్నాయని నేను స్పష్టంగా చెప్పగలను. కాబట్టి గౌరవనీయ సభ్యులు అట్టివారిని పంపించే బాధ్యత తీసుకొన్నట్లయితే alternate site చూపించుటకు తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

### *Electricity for Punganur*

310.
* 506 Q: SRI P. VENKATASUBBAYYA:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

(a) whether the Electricity Scheme for Punganur in Chittoor district has been sanctioned by the Government;

(b) if so, when; and

(c) when the Government is going to execute the scheme and supply power to Punganur?

THE HON. SRI G. LATCHANNA :—

(a) Yes.

(b) April, 1955.

(c) By about December, 1956.

(a) ఔనండి.

(b) 19 ఏప్రిల్ నెలలో sanction యివ్వబడినది.

(c) ఏమాత్రం అవకాశమున్నా ఈ ఏడాది అమలు చేయుటకు ప్రయత్నిస్తాము.

27th September 1956 ]

SRI P. VENKATA SUBBAYYA :— ఈ పదాదిలోపల అమలుజరుపు తామని మంత్రిగారంటున్నారు. ఈ లోపుగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుంది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినాసరే అమలుజరుపుతామని మంత్రిగారు హామీ యిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :— ఈ పదాది budget పై పునః పరిశీలన జరుగుతోంది. ఏమాత్రం అవకాశంవున్నా అమలుచేస్తామని మనవి చేస్తున్నాను. 'ఆంధ్రప్రదేశ్' ఏర్పడుతున్నందువల్ల budget ను తారుమారుచేసే అవకాశం లేదు. అట్లా చేస్తారని అపోహపడనక్కరలేదు.

SRI N. SRINIVASARAO :— ఈ సంవత్సరం పుంగనూరులో అమలు చేస్తామన్నందుకు అభినందిస్తున్నాను. మా ప్రాంతంలో ఒక్క Switchng on ceremony కూడా చేయలేదు. సత్వరంగా చింతలపూడిలోఅమలుచేయుటకు ప్రయత్నిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :— అట్లా మీ ప్రాంతంలో ఏమీ చేయలేదు అనుకోడం సవ్యంగాదు.

*Temporary clerks, attenders and peons in the Secretariat*

311.

* 848 Q: SRI NAMBURI SRINIVASA RAO :—Will the Hon. he Chief Minister be pleased to state:

whether the Government consider the desirability of absorbing and regularising the services of temporary clerks, attenders and peons appointed under Rule 10 (a) (i) in the Andhra Secretariat in view of the formation of Andhra Pradesh; and

(b) whether such temporary clerks, attenders and peons will be allowed to continue till the formation of Andhra Pradesh ?

THE HON. Dr. B. GOPALA REDDI :—

(a) and (b) :—There is no ban on regular appointment of temporary clerks, attenders and peons in the Secretariat in view of the formation of Andhra Pradesh. Their services are regularised if they are qualified and suitable in accordance with the rules. They will be allowed to continue till the formation of Andhra Pradesh, unless they are discharged for want of vacancies or replaced by approved candidates qualified for the posts.

SRI N. SRINIVASA RAO :— అధ్యక్షా, మదరాసునుండి వచ్చిమన రాష్ట్రంలో ఉద్యోగం చేస్తున్నావారు ఇక్కడ నుంచి వెళ్లిపోయే స్థితిలో ఉన్నారు. అదిగాక temporary గా చేస్తున్న వారిని కూడా వారి services ను count చేసి వారిని హైదరాబాద్ తీసుకు వెళ్లడానికి ప్రయత్నిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— వారిని కూడ హైద్రాబాద్ తీసుకు వెళ్లుటకు సాధ్యమైనంత వరకు ప్రయత్నిస్తాము. వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలనే ఉద్దేశ్యం లేదు. అందరిని ఉంచాలనే ప్రభుత్వ అభిప్రాయం. surplus అయితే temporary hands ను తీసివేయవలసి వస్తుంది.

SRI A. KALESWARA RAO :—హైదరాబాదులో వీలయినంత వరకు ఉద్యోగులను ఖాయం చేస్తున్నారనీ, చేశారని కూడా తెలుస్తోంది. మన రాష్ట్రంలో మాత్రం బ్రిటిష్‌వారి పాత rules ప్రకారము ఖాయం చేయడానికి యింకా ఆలోచిస్తున్నాము అంటున్నారు. ఇది నిజమైనట్లయితే ఆలోచిస్తున్నాం అనే మాట తీసేసి అమలు జరుపుతున్నా మని చెబుతారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఎక్కడ ఎవరిని regularise చేయడం అవసరమో అక్కడ వారిని regularise చేస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దృష్ట్యా తొందర తొందరగా అందరినీ regularise చేస్తే అది కేంద్ర ప్రభుత్వం వారిచ్చిన ఉత్తరువులను ఉల్లంఘించినట్లవుతుంది. కాబట్టి అన్ని విషయాలనూ సానుభూతి పూర్వకంగా ఆలోచిస్తున్నాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడుతోంది. ఇప్పుడు ఇక్కడ temperory గా ఉద్యోగాలు చేస్తున్న వారిని తొలగింప కుండా ఆంధ్ర ప్రదేశ్‌కు కూడా తీసుకు వెడతారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:—Temporary గా ఉద్యోగాలు చేసేవారు ఎప్పటికీ temporary గానే వుంటారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతున్నందు వల్ల వారిస్థానాలలో వ్యత్యాసమేమీ రావడంలేదు. temporary వారిని తీసెయ్యాలనే అభిప్రాయం లేదు. సాధ్యమైనంతవరకూ అందరినీ ఉంచడానికే అన్నివిధాలా ప్రయత్నం జరుగుతోంది. కాని vacancy లేనప్పుడు temporary వాళ్ళను తీసెయ్యవలసివస్తుంది.

SRI P. NARASIMHAPPA RAO :—హైద్రాబాదులో యించుమించు అందరినీ, ఒకనెల సర్వీసున్నవారినికూడా ఖాయపరచారు. వారిని కేంద్రప్రభుత్వం వారు explanation అడగరా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— హైద్రాబాదు ప్రభుత్వం వారు ఏమి చేస్తున్నారో మనకు సరిగా తెలియదు. అట్లాంటివి జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వంవారే ప్రశ్నింపవచ్చును

SRI S. VEMAYYA :— ఇప్పుడు Secretariat లో temporary గా పనిచేసేవారు ఎంతకాలంనుంచి పనిచేస్తున్నారు ? ఎంతమంది ఉద్యోగులున్నారు ?

THE HON. Dr. B. GOPALA REDDI :— 3 సం॥ లకంటె ఎక్కువ కాలం మించి వుండదు, ఆంధ్రరాష్ట్రం ఏర్పడి 3 సం॥ లు అయింది. కాబట్టి అంతకంటె ఎక్కువకాలంనుంచి ఉండడానికి వీలులేదు. ఎంతమంది ఉన్నారు? అనేది వేరే ప్రశ్న వేస్తే తప్పకుండా చెబుతాను.

SRI T. JIYYAR DASS:— ఆంధ్రప్రదేశ్‌లో కూడ పరిపాలనా భారం మనమీదనే వుంటుందనుకొంటాను. ఉద్యోగులలోని ప్రభుత్వ కార్యకలాపాల్లోని efficiency ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో యిక్కడ temporary గా చేస్తున్న వారి నందరినీ హైద్రాబాదుకు తీసుకువెడతారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— effieicncy సంగతి వేరు. ఇప్పుడు temporary hands ను వుంచడమా, తీసెయ్యడమా అనేదిప్రశ్న. సాధ్యమైనంత వరకు అందరినీ వుంచాలనే ప్రయత్నం జరుగుతోంది. కాని surplus అయినప్పుడు temporary వారిని తీసెయ్యడం జరుగుతుంది. ఖాళీలు ఏర్పడినప్పుడు మళ్ళీ తీసుకునే అవకాశం వుంటుంది.

SRI PRAGADA KOTAIAH:— ఇంతవరకు Secretariat కు సంబంధించిన ఉద్యోగులసంగతి చెప్పారు. Moffusil Service లోని వారినైనా regularise చేయడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తారా ?

THE HON Dr. B. GOPALA REDDI :— ఎక్కడ regularise చేయాలో అక్కడ చేస్తూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి ఉత్తరువుల ననుసరించి regularisation చేయుట లేదనుకోడం పనికిరాదు. కొన్ని Rules ఉన్నాయి ఒక department లో 5 ఏండ్ల నుంచి పనిచేస్తూంటే వారిని regularise చేయాలని వుంది. ఆ ప్రకారం regularisation జరుగుతోంది Mofiusil లోనివారు ఎక్కడి వాళ్లు అక్కడే వుంటారు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటుకు regularisetion కు సంబంధం లేదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు వల్ల నూతన పరిస్థితు లేమీ ఏర్పడటములేదు.

*Policemen from Bellary district*

312.

* 459 Q: SRI P. VENKATASUBBAYYA:

SRI M. NAGI REDDI:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) the number of policemen that have opted for Andhra from the Bellary district; and

(b) the number amongst them that have already been appointed by the Andhra Government?

THE HON. SRI N. SANJEEVA REDDI :

(a) 215.

(b) 205 Sir. Out of the remaining ten, six are not now in service and four are on leave preparatory to retirement.

SRI P. VENKATASUBBAYYA :—బళ్లారి జిల్లాలో చాల ఇబ్బందులు పడుతూ పనిచేస్తు ఉండేటటువంటి ఆంధ్రులలో అనేకమంది transfer లకు గాను Andhra Government కు అర్జీలు పెట్టుకొన్నారు. ఆ సంగతి ప్రభుత్వానికి తెలుసా ? తెలిసి ఉంటే మార్పులకు ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—అర్జీలు పెట్టుకొన్నారు. అందరిని ఒక్కసారే తీసుకురావడం సాధ్యంకాదు. ఇక్కడున్న కర్ణాటకులు కొందరు అక్కడకు పోవాలి. అక్కడున్నవాళ్లు ఇక్కడకు రావాలి. దీని విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. కాబట్టి ఆ process లోనే 217 మందిని తీసుకురావడం జరిగింది. ఇంకా ఉన్నారని తెలుసు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

It is understood that there are about 500 officers working in the transferred territory of Bellary district, who are desirous of being transferred to Andhra State.

SRI PILLALAMARRI VENKATESWARLU :— తమిళనాడు నుంచి మన రాష్ట్రానికి వచ్చినటువంటివాళ్లు కొంతమంది ఉన్నారు. వాళ్ళుకూడా అక్కడకు పోతామని Government కి అర్జీలు పెట్టుకొన్నారట. వారిని అక్కడకు పంపించి బళ్లారిలోనివాళ్ళను ఇక్కడకు తీసుకురావడానికి అవకాశంఉంటుందేమో ఆలోచిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— మనం పంపిస్తే వాళ్లు పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలికదా ? ఎప్పుడంటే అప్పుడు పంపించడానికి సిద్ధంగా ఉన్నాము. కావాలంటే రేపు ప్రొద్దున Special train లో మదరాసు పంపిస్తాను. వాళ్ళను recieve చేయడానికి తగిన ఏర్పాట్లు మీరు చేయండి.

SRI SHEIK MOULA SAHEB :— అధ్యక్షా మహాశయా, ఆంధ్రలో ఉన్నటువంటి పోలీసు నౌకర్లను ఏ జిల్లావారిని ఆ జిల్లాకు మార్చేటట్లు చేస్తారని సంవత్సరం క్రిందట జిల్లా అధికారి చెప్పారు. అటువంటి స్వల్పనౌకర్లను ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడకముందే ఏ జిల్లా వారిని ఆ జిల్లాకు పంపిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఏ ఊరి వాళ్ళను ఆ ఊరు పంపించే విషయం కూడా ఆలోచిసాము.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, ఈ మధ్య బళ్లారిలో జరిగినటువంటి గంగప్పగారి ఎన్నికలలో అందరుకూడా ఆంధ్రులతో కలవాలనే అభిప్రాయంతో ఓటు చేశారని arrest చేశారు. వాళ్ళకు ఏదైనా protection ఇస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—మైసూరు ప్రభుత్వంలో ఏదో జరుగుతూఉంటే మనం protection ఇవ్వాలనే ప్రశ్నకు అర్థం లేదు. దానికి నేను సమాధానం చెప్పడం మరీ కష్టము.

*Weavers' Co-operative Society, Pedana*

313.

* 884 Q: SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether the Pedana Weavers represented to the Hon. Minister for another Co-operative Weavers' Society in Pedana;

(b) if so, whether the Government propose to take suitable steps to organise another society; and

(c) if so, when will it be organised?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) Yes, Sir.

(b) & (c) The matter is under the consideration of Government.

(a) అవునండి.

(b) and (c) ఈ విషయం ప్రభుత్వమువారి యొక్క ఆలోచనలో ఉన్నది.

SRI V. VISWESWARA RAO :—సరిగ్గా ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— నిర్ణయానికి రావడం కోసమే ఆలోచన లేకపోతే ఎందుకు ?

*Supply of power to flour mills and factories*

314.

* 782 Q: SRI S NARAYANAPPA:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether power is supplied to flour mills and factories by the Electrical Department before the applicants obtained the necessary licenses from the local authorities for these mills and factories;

(b) whether the Government have received any complaints in this connection; and

(c) if so, the action taken by the Government?

THE HON. G. LATCHANNA :—

(a) No.

(b) Yes.

(c) Orders have since been issued to the effect that on receipt of an application, the Electricity Department should send a notice to the Local body that it should inform the Department within a period of 3 months whether it is going to grant or refuse the licences. If no reply is received within 3 months it will be assumed that the local body has no objection and Electric Supply will be given.

(ఎ) లేదండి

(బి) అవునండి

(సి) ఈ విషయంలో వీలైనంత త్వరగా industrial supply జరిగే అవకాశం కల్పించడానికి గాను ఇటీవలనే ప్రభుత్వం ఒక G O ను pass చేసినది. ఆ G. O. ప్రకారము Electricity సరఫరా గురించి ఎవరైనా ధరఖాస్తు పెట్టుకుంటే, దానికి సంబంధించి Municipality గాని పంచాయితీ బోర్డుగాని ఒక నోటీసు రూపంలో తెలియచేసి 3 మాసాలలోగా వారు licence ఇవ్వ గలిగేది, లేనిది తెలియ చేయాలని, ఆ విధంగా 3 మాసాల లోగా తెలియచేయనపుడు వారు ఇచ్చే ఉద్దేశ్యంతోనే ఉన్నారని Electricity Department Supply చేస్తుందని ఒక G. O నూతనంగా issue చేయబడింది.

SRI S. VEMAYYA :— పిండి మిల్లులకు licence ఇచ్చేటప్పుడు సామాన్యంగా 5 H. P. engines ఉండేటటువంటి వాళ్లకు ఇవ్వడం జరుగుతోంది. Practical గా చూస్తే 10 H. P. engines ఉపయోగిస్తున్నారు కాబట్టి 10 H. P. engines కే licence లు ఇచ్చే విధానాన్ని ఆలోచిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—అది వేరే ప్రశ్న అవుతుంది. ఇప్పుడు ప్రశ్న licence లేకుండా electricity ఇస్తున్నారా ? అని తొందరగా ఇచ్చేదానికి మార్గాలను ఇందులో సూచించాము.

SRI P. VENKATASUBBAYYA :—ప్రభుత్వం వారి G. O. Private Corporations కు కూడా వర్తింస్తుందా ?

THE HON. SRI G. LATCHANNA :— పంచాయతి బోర్డులోగాని Municipality లలోగాని ఫాక్టరీకిగాని, మిల్లులకుగాని licence పొందకుండా electricity ఇవ్వగలరా ? ఇచ్చే పద్ధతి ఉన్నదా ? లేదా ? అనేదే ఈ ప్రశ్న.

*Gazetted and non-Gazetted Officers among the Harijans, Backward Classes and Christians.*

315.

* 876 Q: SRI SRINIVASA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state the number of Gazetted and non-Gazetted Officers among the Harijans, Backward Classes and Christians in the State?

THE HON. Dr. B. GOPALA REDDI :—The details required are not readily available. The Government consider that the time and labour involved in collecting the statistics will not be commensurate with the public purpose served.

SRI N. SRINIVASA RAO :—అధ్యక్షా, ఈ హరిజనుల సమస్య ఒక ప్రత్యేకమైనటువంటి సమస్య. ఓటర్లను నమోదు చేయడంలో కూడా చాల ప్రత్యేకంగానే చూస్తున్నారు. అందుచేత from time to time వచ్చేటటువంటి progress ను ప్రపంచానికి దేశానికి, ప్రభుత్వానికి తెలియాలనే భావనగా ఈ యొక్క సేకరణ త్వరలోనే చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— పోయిన సంవత్సరము స్వర్ణ వేమయ్యగారు ఒక్కొక్క department గురించి ప్రశ్నిస్తూవచ్చారు. ఆ మాదిరిగానే దానికి సమాధానం ఇచ్చాము. అన్ని departments లలో ఒక్కసారిగా మీరు సమాచారం సేకరించి చెప్పండి అంటే అది చాలా శ్రమ అవుతుంది. ఆ figures బహుశా స్వర్ణ వేమయ్యగారి దగ్గర ఉంటాయేమో కనుక్కోండి.

SRI P. VENKATASUBBAYYA :— On point of order, Sir, శాసనసభా సభ్యులకు ప్రశ్నలు వేసే హక్కు ఉన్నది. ఆ ప్రశ్నలకు జవాబుచెప్పడం ప్రభుత్వం యొక్క బాధ్యత కాబట్టి శ్రమ ఉన్నదని, అందుకు ఖర్చు అమితంగా అవుతుందనే ఉద్దేశ్యంతో ప్రశ్నలకు జవాబు చెప్పకుండా ఉండడము సబబేమో అధ్యక్షులవారు సెలవివ్వాలి.

Mr. SPEAKER :— There is the answer of the Hon. Chief Minister that the trouble taken is not commensurate with the public purpose served.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, దీని విషయంలో శ్రమ ఉన్నదని అంటున్నారు. Gazetted Officers తక్కువమంటే

ఉంటారు. Non-gazetted చాల ఎక్కువమంది ఉంటారు గనుక దానిని వదలి వేయండి. Gazetted Officers అసలు ఉన్నారోలేదో అనేటటువంటి స్థితిలో ఉన్నప్పుడు ఆ సమాచారం చెప్పడానికి ఎక్కువ time పట్టదనుకొంటాను గనుక మంత్రిగారు కనీసం అదైనా చెప్పాలి.

THE HON. Dr. B. GOPALA REDDI:— Gazetted Officers కూడా తక్కువమందిలేరు; అన్ని department లు కలిపితే ఎక్కువమందే ఉన్నారు. ఏదైన ప్రత్యేకమైన departmentను గురించి అడిగినప్పుడు తప్పకుండా ఇస్తాము. దాచుకోవాలనే ఉద్దేశ్యం మాకేమిలేదు. 20, 30 departments ఉన్నాయి. అన్ని department ల లోను Gazetted, Non-Gazetted Officers ఉన్నారు. Police constables, clerks ఎంతమంది ఉన్నారని అడిగితే తాలూకా ఆఫీసు మొదలుకొని అన్ని ఆఫీసులకుపోయి భోగట్టా సంపాదించడం చాలకష్టము. అందువల్ల ప్రత్యేకమైన department గా Gazetted ఎంతమంది ఉన్నారని అడగండి. తప్పకుండా information ఇవ్వడానికి ప్రయత్నము చేస్తాము. జవాబు చెప్పకుండా తప్పించుకు పోదామనే ఉద్దేశ్యమేమీలేదు.

SRI V. KURMAYYA:— అసలు ఈ ప్రశ్నయొక్క ఉద్దేశ్యము హరిజనులు backward classes వారు ఉద్యోగులుగా State లో ఎంతమంది ఉన్నారు. మిగిలినవాళ్లు ఎంతమంది ఉన్నారు. దానినిబట్టి ప్రభుత్వము policy ఏమైన మార్చుకోవడానికి ప్రయత్నము చేస్తుందా? అని, కష్టమన్న విషయము తెలుసు. డబ్బు ఖర్చు అవుతుందనే బాధకూడా ఉన్నది. అయితే ఇప్పుడు కాకపోయినా, ఇంకొకసారి అయినా ఈ విషయాన్ని మంత్రిగారువ్రాసి Table మీద పెడతారా?

THE HON. Dr. B. GOPALA REDDI:— Gazetted అయితే తప్పకుండా ఇస్తాము. కొద్దిమందే ఉంటారుగనుక, Non-Gazetted వాళ్లు కొన్ని లక్షలమంది ఉన్నారు. ముఖ్యంగా రెవెన్యూ డిపార్టుమెంటులోనూ, P. W. D వగైరాలలో చాలఎక్కువ. అందువల్ల ప్రత్యేకంగా ఒక్కొక్క department విషయం అడగండి. సమాచారం ఇవ్వడానికి ప్రయత్నిస్తాము.

SRI V. KURMAYYA:— Gazetted అయితే తేలికగానే ఉంటుంది. అన్ని ఉద్యోగాలు కూడా Service Commission పరిధిలో రావడంలేదు. కొన్ని కొన్ని department లే appoint చేయడంచేత హరిజనులకు, backward classes కు అన్యాయం జరుగుతోందని భావిస్తున్నాము. అక్కడ ఉన్నటువంటి వాళ్లందరు కూడా advanced community కి చెందినవారే. వాళ్లనే recruit చేస్తున్నారు. కాబట్టి Service Commission rules అన్ని వర్తించేటట్లు చేస్తారా?

27th September 1956]

THE HON. Dr. B. GOPALA REDDI:— అన్నీ చేయడానికే మేము ఒక్కొక్కటిగా పరిశీలన చేస్తున్నాము. మద్రాసురాష్ట్రంలో ఉన్నపుడు ఆ Service Commission ఎన్నుకొన్నవారి నందరిని వేసినాము. ఇంకా ఎవరైనాఉంటే technical కారణాలవల్ల చేయకుండా ఉన్నారేగాని Government ఉద్యోగాలు ఈయకూడదనే ఉద్దేశ్య మేమిలేదు.

SRI V. KURMAYYA :—చాల వరకు సర్వీసు కమిషన్ పరిధిలోనే తీసుకు వచ్చాము అన్నారు. ఈ మధ్య Planning శాఖలో graduates. M. A. లు వచ్చినా కూడా వెయ్యకుండా ఉన్నారు. కాబట్టి information కావాలని అడుగు తున్నాము. కనుక సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—Planningశాఖలో ఎవరిని వదలిపెట్ట లేదు. ఇంకా ఈ selection లో హరిజనులకు, Backward classes కు over representation కూడా ఉన్నది.

SRI V. KURMAYYA :— M. A. లు, Graduates వచ్చినా ఒక్క రిని కూడా తీసుకోలేదు. B. A. వాళ్లనే తీసుకున్నారు.

THE HON. SRI K. VENKATA RAO:—ఆ సంగతి నాకు తెలుసు. క్రిందటి మాటు Harijans కు representation లేకపోతే వాళ్ళు వచ్చేటట్లుగా rule amend చేశాము. కాని ఇక్కడ Publicity Assistant కు ఉపన్యాసం చెప్పే శక్తి కావాలి. ఊరికే హరిజనులని Brahmin అని, M. A. అని పెట్టుకొంటే ఏమి లాభం లేదు. ఆ ప్రత్యేకమైన పని చేయడానికి తగిన వాడు వచ్చాడా? లేదా? అనేది చూచుకోవాలి. 11 గురులో హరిజనులు రాకపోతే Backward classes లో ముగ్గురు వచ్చారు. హరిజనులకు Backward classes కు తేడా లేదు. హరిజన్ అయి పుట్ట నందున Brahmin అయి పుట్టి నందున ఆ పని చేతకానటు వంటి వాణ్ణి వేయడానికి ప్రభుత్వము తయారుగా లేదు.

SRI A. KALESWARA RAO :— ఇప్పుడు ప్రభుత్వంవారు ఆంధ్ర స్టేట్‌నుంచిన్నీ, తెలంగాణనుంచిన్నీ ఉద్యోగస్థుల లిస్టులు తయారుచేస్తున్నారు. అందులో ఇక్కడ ఇంతమంది హరిజనులని, అక్కడ ఇంతమంది హరిజనులని. ఇక్కడ ఇంతమంది Christians అని, అక్కడ ఇంతమంది Christians అని, అదే విధంగా Backward classes విషయములోను lists ఏమైనా నమోదు చేశారా? అటువంటిదేమైనా ఉంటే, దాన్నిబట్టి information ఏమైనా ఇస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI:— అదంతాకూడాముఖ్యంగా Secretariat, Heads of Departments ఈవిధంగా top levels లో జరుగు

తున్నది. క్రింద Ministerial level లోను, Superintendants వగైరా విషయములలో జరగడంలేదు. ఆ విషయము వచ్చినపుడు, హరిజనులు, Christians, Caste Hindus వగైరాలనేది లేకుండా జరుగుతుంది. క్రొత్తగా recruit చేయడమేమీ లేదు. అక్కడ ఉన్నవారిని, ఇక్కడ ఉన్నవారిని integrate చేయడం తప్ప క్రొత్తగా చేసేది ఏమీ లేదు. కులాలవారిగా ఏమీ చేసేదిలేదు.

SRI P. VENKATASUBBAYYA :— On a point of order, Sir ఒక ప్రశ్న వేసినపుడు, ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు సాధ్యంకాదని చెప్పుటమనేది జవాబు కాదు. కనుక అధ్యక్షులవారు సరియైనజవాబు వచ్చేట్లు చూడవలెనని కోరుతున్నాను.

SRI PRAGADA KOTAIAH :— ఇప్పుడు ఈ సంఖ్యా వివరాలు ఇవ్వడము కొంత కష్టంగా ఉన్నదని చెప్పడంవల్ల కొంత అనవసరమైనటువంటి ఆందోళన కలిగించడం జరుగుతున్నది. ప్రతి Departmental Head వద్ద కూడా Service Registers ఉంటాయి. మామూలుగా statistics furnish చేయడం అంటే ఒక పెద్ద కష్టమైన విషయంకాదు. వాటిని compile చేసి ఇవ్వవచ్చును. ఆవిధంగా ఎందుకు చేయకూడదని అడుగుతున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI :— నేనుచెప్పినసమాధానము ఎందుకు అంగీకారము కాలేదో అర్థం కావడంలేదు. Departmentwise గా అడగండి. ఇస్తాము. పోయిన సంవత్సరం కోటయ్యగారు అన్ని Departments విషయము అడిగారు. మేము చెప్పడానికి ప్రయత్నం చేశాము. కాబట్టి Departmentwise గా అడగండి అనేసూచన ఎందుకుఅంగీకారము కాలేదో తెలియడంలేదు.

Mr. SPEAKER :—There is the, answer, Mr. Venkatasubbayya, why not we take the suggestion of the Hon. Chief Minister? Let us ask department by department.

*Schemes of Varahalagedda and Gummudugedda*

317.

* 852-J Q: SRI P. GUNNAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government propose to implement the Schemes of Varahalagedda and Gummudugedda in Parvathipuram taluk?

THE HON. SRI N. SANJEEVA REDDI :—Both the Schemes are under the consideration of the Special Chief Engineer (Irrigation). The Government will consider these schemes on merits on receipt of the finalised proposals from him.

SRI P. GUNNAYYA :—అధ్యక్షా, ఈ గుమ్ముడిగడ్డ స్కీమును, వరహాలగడ్డ స్కీమును ఎంతలోగా ప్రభుత్వమువారు చేయగలరని హామీ ఇవ్వగలరా ?

27th September 1956 ]

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఆంధ్ర ప్రదేశ్ వచ్చే లోగా మాత్రం చేయలేమని చెప్పుతున్నాను.

*Mamidipalli Gedda Project*

316.

* 767 Q : SRI A. YERUKU NAIDU :—Will the Hon, the Deputy Chief Minister be pleased to state when will the Mamidipalli Gedda Project in Salur taluk be taken up for execution?

THE HON. SRI N. SANJEEVA REDDI :—Detailed proposal for the Scheme has not yet been received from the Special Chief Engineer (Irrigation). Soon after its receipt, the Government will consider it on its merits.

SRI A. YERUKU NAIDU :— ఈ మామిడిపల్లి గెడ్డ Project కు దిగువ మరొక అయిదు మైళ్లలో మరొక project బంటుమొక్క project అనేది కూడ investigation అయింది. కనుక ఏది చేయడానికి ప్రభుత్వము నిర్ణయించిందో తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇంకా దీన్ని గురించే రిపోర్టు రాలేదంటే, ఇంకొకటేదో చెప్పుతున్నారు. అదికూడ investigation లో ఉండవచ్చు, ఏదైనా ఉండవచ్చు. Chief Engineer గారు పోయిచూచి, అది బాగ లేదు, ఇది బాగలేదు అని చెప్పుతున్నారు. ఆ site బాగలేదని ఇంకొక site చూపించారు. అక్కడ ఉన్నటువంటి Superintending Engineer గారు. వారు investigation చేస్తున్నారు. అవి Second Five Year Plan లో లేవు. Second Five Year Plan లో ఉన్నవాటికే డబ్బు లేదుకదా, అటువంటప్పుడు లేని వాటికి కూడ డబ్బు చేకూర్చుకోవడం కష్టమవుతుంది. కనుక వాటికి నిదానముగా investigation జరుగుతూ ఉంది

SRI B. RATHNASABHAPATHI :—On a point of information, Sir, కొద్దిరోజుల క్రితం Planning Commission వారు Local Development Works కు ఆంధ్రదేశానికి సుమారు 29 లక్షల రూపాయలు కేటాయించినట్లు తెలియజేశారు. అది ఇదివరకు incomplete గా ఉండిన works కే అన్వయిస్తుందా లేక ఇప్పుడు ప్రతి జిల్లానుంచి వచ్చే స్కీములను తీసుకోడానికి ఖర్చుపెట్టబోతున్నారా ? అది జిల్లా వారిగా allotment చేస్తున్నారా ?

THE HON. SRI K. VENKATARAO :— ఇప్పుడు వచ్చినటువంటి 28 లక్షల రూపాయలు గత సంవత్సరం పూర్తికాకుండా మధ్యన నిలచిపోయినటువంటి works కు సంబంధించినటువంటిది. ఈ సంవత్సరం ఇంకా grant ఇవ్వలేదు. వస్తుందని ఆశిస్తున్నాము. వచ్చినతరువాత మామూలుగా population బట్టి,

area ను బట్టి రాయలసీమకు weightage వచ్చేటట్లు distribute చేస్తాము. Last time అదేవిధంగా చేశాము. ఈసారి కూడ అట్లే చేస్తాము. కాని ఈసారి అంతకంటే Backward area ఒకటి వస్తూంది కాబట్టి మొత్తము దీన్నిగురించి మరల ఆలోచించాలి.

[ Note : An asterisk * at the commencement of a speech indicates revision by the Member ]

## II. ADJOURNMENT MOTION RE : COLLECTION OF ARREAR KIST IN PARVATIPUR AND PALAKONDA TALUKS

Mr. SPEAKER :— Yesterday, the hon. Member Sri P. Narasimhappa Rao has given notice of an adjournment motion. I think it will be more appropriate if it is taken as a matter calling attention of the Minister. It is regarding collection of 9 years' Kist arrears all at one time in Palakonda and Parvatipur taluks.

THE HON. SRI K. CHANDRAMOULI :—నిన్న అప్పారావుగారు లేరండి. వీలుగా ఉంటే, మూడు వాయిదాలమీద వాటిని వసూలు చేయడానికి ప్రభుత్వము సమ్మతిస్తుందని చెప్పాను.

SRI R. B. RAMAKRISHNA RAJU :— ఇప్పుడు తొమ్మిది సంవత్సరాలు బాకీ అవుతుంది. రాబోయే సంవత్సరంనుంచి ప్రతి సంవత్సరం కట్టవలసి యుంటుంది. కాబట్టి సంవత్సరం, సంవత్సరం ఇప్పుడు కట్టవలసినదానితో కూడ ఇంకొక సంవత్సరం తీసుకొంటె సులువుగాఉండవచ్చును. ఇప్పుడు మూడు సంవత్సరాలు అంటె 4 సంవత్సరాలకు ఒక సంవత్సరం కట్టవలసి యుంటుంది. అది వారి తప్పు కాదు. High Court చేసిన తీర్మానంవల్ల అది వారి నెత్తిమీద పడింది.

THE HON. SRI K. CHANDRAMOULI :— కొంత వరకైనా వసూలు కాకపోతే, ప్రభుత్వముకూడ ఇవ్వడానికి వీలుండదు. ఏమిఇవ్వము అంటే వీలులేదు. అందువల్ల మధ్యస్తంగా మూడు వాయిదాలలో వసూలు చేయవచ్చు అన్నాము.

SRI P. NARASIMHAPPA RAO :— గత సంవత్సరం రెండేళ్ళదైతే, ఈ సంవత్సరం కూడ కలసి మొత్తం మూడేళ్ళది ఒకసారి కట్టుకోవచ్చు గనుక ఆ ప్రకారంగా ఇవ్వవలసిందని కోరుతున్నాము.

Mr. SPEAKER :— Minister గారు చెప్పారు. మూడు instalments లో కట్టవలెనని.

SRI P. NARASIMHAPPA RAO :— కలెక్టర్సుకు ఇంకా ఆ ఆర్డర్సు రాలేదు.

## III. MESSAGE FROM THE GOVERNOR

Mr. SPEAKER :—I have to announce to the House that the *following message dated 15th August, 1956 has been received from the* Governor of Andhra.

"In pursuance of Article 207, Clause (1), of the Constitution of India, I, C. M. Trivedi, Governor of Andhra, hereby give my recommendation to the introduction in the Andhra Legislative Assembly of the Andhra Land Revenue (Additional Wet Assessment) Bill, 1956".

## IV. POINT OF INFORMATION RE: PAPERS LAID ON THE TABLE OF THE HOUSE AND SCRUTINY BY THE COMMITTEE ON SUBORDINATE LEGISLATION

SRI M. RAJESWARA RAO :—Sir, I rise on a point of Information. Yesterday I requested the Chair to give necessary directions, under Rule 201 of the Assembly Rules, for referring the papers laid on the Table of the House to the Committee on Subordinate Legislation. I would like to know from the Chair ......

Mr. SPEAKER :—I have received your letter and will pass it on to the Chairman of the Committee on Subordinate Legislation asking him to take notice of it. The Chairman will look into it.

SRI M. RAJESWARA RAO :—*I want a direction from the* Chair.

Mr. SPEAKER :—Your request will be forwarded to him.

SRI M. RAJESWARA RAO :—It is because no regular procedure has been laid down in the rules of procedure.

Mr. SPEAKER :—We have got the rules and the Chairman will follow those rules and scrutinize the subsidiary legislation. If there are any suggestions is to make, it is his duty.

## V. THE ANDHRA LAND REVENUE (ADDITIONAL WET ASSESSMENT) BILL, 1956

THE HON. SRI K. CHANDRAMOULI :—Mr. Speaker, Sir, I move :

"T at the Andhra Land Revenue (Additional Wet Assessment) Bill, 1956, be taken into consideration."

In making this motion, I have the honour to state that the water rates in force in this State were generally fixed several years ago. Since then owing to the general rise in prices, Government have been incurring

expenditure on the repairs and maintenance of various irrigation projects on greatly increased scale. As a result, the working expenses and the interest charges in respect of irrigation works in this State have considerably exceeded the total revenues derived from such works. For instance, during 1955-56 the revised estimates disclosed that in respect of works for which capital and revenue accounts are kept, while the working expenses and interest charges together amounted to about Rs. 244·0 lakhs, irrigation revenue totalled only about Rs. 121.0 lakhs. There is thus a deficit of over Rs. 123.0 lakhs. In order to reduce this deficit in the revenue from irrigation works, it has been decided that the existing water rates should be enhanced by 25 per cent. It may be stated here that all lands in this State stand registered in the Revenue accounts either as wet or dry, and that while in the case of dry lands irrigated from a Government source of irrigation water-rate is charged in addition to dry assessment; in the case of wet lands irrigated from a Government source of irrigation, a consolidated wet assessment which includes an element of assessment proper and a water-rate element, only is charged. Enhancement of water-rates in the case of dry lands will therefore involve enhancement of the water-rate element in the wet assessment in the case of wet lands. Government have power to enhance water-rates in the case of dry lands under the Irrigation Cess Act, but they have no such statutory power to enhance wet assessments. Hence it has become necessary to undertake separately legislation for the enhancement of wet assessments. It is generally estimated that in the case of wet lands, 75 per cent of the consolidated wet assessment represents the water-rate element and the remaining 25 per cent the assessment proper. Thus an increase of water-rate by 25% will involve, in the case of wet lands, an increase of the consolidated wet assessment by 18 ¾% or by 3 annas in the rupee.

The present Bill provides accordingly for the levy of an additional assessment of 18¾% of the assessment on wet lands irrigated under Government sources of irrigation with effect from Fasli 1366. No such additional assessment will however be levied on wet lands irrigated under precarious sources of irrigation, viz,, wells, spring channels and tanks other than those fed by rivers. I request the House to pass the Bill..

Mr. SPEAKER: Motion moved:

"That the Andhra Land Revenue (Additional Wet Assessment) Bill, 1956 be taken into consideration."

There are two amendments in the name of Sri Pillalamarri Venkateswarlu to refer the Bill to a Select Committee and to refer the Bill for

eliciting public opinion. I do not think any of these amendments are moved,

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Sir, there is an amendment in my name that the Bill be circulated for eliciting public opinion.

Mr. SPEAKER:—Are you moving it?

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Yes Sir.
Sir, I move.

"That the Bill be circulated for the purpose of eliciting public opinion there on."

The amendment was duly seconded.

Mr. SPEAKER:—Amendment moved:

"That the Bill be circulated for the purpose of eliciting public opinion thereon."

SRI B. SANKARAIAH:— అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశ పెట్టుతూ మంత్రి గారు చెప్పిన దానిని బట్టి యింత వరకు పెట్టిన capital out-lay మీద interest ఎక్కు అయిందని అన్నారు. అలాంటప్పుడు ఒక్కొక్క irrigation project ను తీసుకుని చూస్తే, అంటే పెన్నారుకు గాని, గోదావరికి గాని, కృష్ణాకు గాని ఆనకట్టలు కట్టినప్పుడు వాటికి maintenance charges capital out-lay మీద interest అయినా గిట్టటము లేదని అన్నారు. ఆ విధంగా చెబితే, అసలు వాటి యొక్క వివరాలు ఏమిటి. దేనికి ఎంతెంత అయింది, యిప్పటికివరకు ఖర్చు పెట్టిన capital out lay మీద ఎంత return వచ్చింది, యీ వివరాలన్నీ తెలియ జేయాలని కోరుతున్నాను. ఇంతే కాకుండా 25% dry assessment అని, 75% wet assessment అని చెప్పారు. అయితే యిది పూర్వము విధించిన వాటికా? లేకపోతే యిప్పుడు క్రొత్తగా కట్టిన ప్రాజెక్టుల క్రింద ఒక్కొక్క ఎకరానికి 15 రూపాయల చొప్పున irrigation charges క్రింద వేశారా? వాటికి గూడ యిది వర్తిస్తుందా? ఈ వివరాలన్నీ తెలియ జేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:— ఆంధ్ర స్టేటులో wet lands అని dry lands అని రెండు విధాలుగా భూములు classify అయి ఉన్నవి. Wet lands కు అంటే, వీటిలో water-rate plus land revenue యివి రెండు కలిపి consolidate గానే విధించ బడుతున్నవి. కాని separate గా వేరే వేరే విధించడము లేదు. Dry lands కు మాత్రము water-rate separate గా ఉన్నది.

Sri K. Chandramouli] [27th September 1956

Dry assessment separate గా ఉన్నది. అందువల్ల యిది సుమారుగా లెక్కలు చెప్పడానికి వీలు అవుతుంది 25% dry assessment అవుతుంది. మిగతా 75% water-rate element ఉంటుంది గనుక దానిమీద యీ tax విధించడమవుతున్నది. అంతేకాని dry lands కు, dry areas కు యిది అన్వయించదు. కాబట్టి యీ బిల్లు కేవలము wet lands కు, wet areas కు మాత్రమే అన్వయిస్తుంది.

SRI B. SANKARAIAH :— ఇప్పుడు రాళ్లపాడు ప్రాజెక్టు క్రింద ఎకరానికి 15 రూపాయలు చొప్పున విధిస్తున్నారు. పెన్నారు డెల్టా క్రింద ఎకరానికి ఆరు రూపాయలే వేస్తున్నారు.

THE HON. Dr. B. GOPALA REDDI:— పదిరూపాయల శిస్తు కు మించకుండా ఉన్నదానిమీద వేయడములేదు. అది మరల exit క్రింద వేస్తున్నాము. తుంగభద్ర క్రిందవున్న భూము లన్నింటికీ కూడ వేయాలని ఆలోచిస్తున్నాము. ఏమైనప్పటికనీ, ఈ water rate ఎక్కడైతే పదిరూపాయలు యిప్పటికీ ఉన్నదో, అంటే together with the enhancement పదిరూపాయలకు మించకుండా చూస్తున్నాము. Suppose water-rate పదిరూపాయలు ఉన్నదనుకోండి. అప్పుడు యీ enhancement వల్ల ఒకరూపాయి పెరిగినా, అది పదిరూపాయలకే limit అవుతుంది. ఆరేటు పదిరూపాయలతోనే నిలిచిపోతుంది. అదిమేము rule making power క్రింద fix చేసుకుంటున్నాము. (Interruption by Hon. Members). అలాగుఅంటే, యిక్కడ House లో floor మీద మేము చెప్పినది నమ్మకపోతే ఎట్లా? ఈ విషయము మేము అదివరకే ఆలోచించాము. ఇందులో అనుమానము ఉండవలసిన అవసరములేదు. ఇప్పుడు సభ్యులుచెప్పేది తరువాత చేస్తాము. తుంగభద్ర low level canal తో, High level canal కు అనకట్టకో adjust చేసుకోవాలి. అవిఅన్నీ మేము ఆలోచించుకోవలసి ఉన్నది. ఏమైనప్పటికినీ ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము మాత్రము యీ water-rate together with the enhancement ten rupees కు exceed కాకూడదనే. అంటే the water portion of it should not exceed ten rupees. ఇప్పుడు Hyderabad లో యిక్కడికంటే ఎక్కువగానే ఉన్నది. అదిమాత్రము గుర్తించండి. మావద్దమాత్రము ఒక్కొక్క ప్రాజెక్టుకు యింతఅని వేరే వేరే లెక్కలు ఉన్నవి. ఈ Stateలో అవిఅన్నీ మొత్తముమీద చూచుకుంటే, యీనాడు ఒక్క Irrigation క్రింద మాత్రము ఒకకోటి ఇరవై లక్షల రూపాయలు ప్రతి సంవత్సరము నష్టము వస్తున్నది. అసలు వడ్డీక్రింద, maintenance charges క్రింద అన్నీకూడ కలుపుకుని రెండుకోట్ల నలభై నాలుగు లక్షలు అవుతూఉంటే, అందులో మాకువచ్చేది ఒకకోటి ఇరవై లక్షలే. మిగతా

ఒకకోటి ఇరవై లక్షలున్నా యీ ఇరిగేషను మొత్తము అంతటమీద రావడము లేదు. ఇదిఅంతా నష్టమే. ఈనష్టము ప్రతిసంవత్సరము వస్తూన్నది. ఈనష్టము ఎట్లాగైనా పూడ్చుకోవలసి యున్నది. ఈనష్టము పూడ్చుకోవాలంటే, యిది water-rate ను ఎక్కువ చేసుకుంటేనేగాని వీలులేదు. ఈ విధంగా చేయాలని ప్రభుత్వము అనుకుంటున్నది. (Interruption) ప్రాజెక్టులకన్నింటికీకలిపి capital out-lay ఉన్నది. దానిమీద interest. maintenance charges ఇవి అన్నీ కలిపి లెక్కచూస్తే, ప్రతి సంవత్సరము రెండుకోట్ల నలభై నాలుగు లక్షల రూపాయాలు అవుతున్నది. దీని మీద మనకువచ్చే return అంతా లెక్కచూస్తే, ఒకకోటి ఇరవై లక్షలు పోతే మిగతా ఒకకోటి ఇరవై నాలుగు లక్షలు మనకు రావటములేదు, గనుక అదిఅంతా ప్రతిసంవత్సరమూ నష్టమై వస్తున్నది. ఇది యీ irrigation క్రింద కనబడుతున్న eficpit

SRI PILLALAMARRI VENKATESWARLU :—ప్రభుత్వానికి finished works, అని unfinished works అని కొన్ని కొన్ని ఉంటున్నవి. Capital out-lay అంటే most of the out-lay is on unfinished works. వాటి మీద మనకు interest, maintenance charges ఎక్కువగా అవుతున్నవి. అందు వల్ల unfinished works మీదరావలసిన interest mainteance charges ను finished works పై వేస్తున్నారు. ఈ విషయాన్ని గురించి వివరించమని మంత్రి గారిని కోరుతున్నాను.

Mr. SPEAKER :—Mr. Venkateswarlu, why not you make note of clauses 3 and 4 ?

SRI PILLALAMARRI VENKATESWARLU :—అవి నేను చూచానండి. Unfinished works, finished works అనివున్నవి. నేను ఈలెక్కలను గురించి బడ్జటులోని figures అన్నీ చూచాను. బడ్జటు లెక్కలలో 1946 వ సం॥ లో 8 కోట్లు ఉంటే, యీ సంవత్సరము 26 కోట్లో, 36 కోట్లో ఉన్నది. ఇది అంతా కూడ unfinished works మీద ఉన్నది.

Mr. SPEAKER :—అది అంతా ఎందుకండి. That is all an argument enhancing the water rate.

THE HON. Dr. B. GOPALA REDDI :— మనము Ayacut develop చేసుకున్నప్పుడు దాని మీద లాభము రాకుండా పోతే పోయింది కాని, నష్టమైనా రాకుండా చూచుకోవాలి. అప్పుడు మనకు ఈ irrigation క్రింద ఒక కోటి ఇరవై లక్షల gap ఒకటి ఉన్నది. ఈ gap ను పూడ్చుకోటానికి చూడాలిగదా !

అది either by enhancement of taxes or by development of the Ayacut చేయాలి. యీ రెంటిలో ఏదో ఒక విధము adopt చేస్తే గాని, యీ నష్టము పూడదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా, ప్రభుత్వము ప్రవేశ పెట్టిన యీ రెండు పన్నుల చట్టాలున్నూ (Interruption)

THE HON Dr. B. GOPALA REDDI :— ఒకటేగదా !

SRI PILLALAMARRI VENKATESWARLU :— కాదండి. రెండు ఇంకొకదానికిగూడ నోటీసు యిచ్చారుగదా. అందువల్ల రెండు అని, మాట్లాడుతున్నాను. కాబట్టి ఈ రెండు బిల్లులు అనవసరమైనవని అభిప్రాయపడుతున్నాను. లేకపోతే మనకు యిప్పుడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడపోతున్నది. ఈ land revenue విధానము అంతాచూస్తే యివి ప్రస్తుతము అవసరములేదని నా అభిప్రాయము. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత, అక్కడ పరిస్థితులనుబట్టి, యీ బిల్లులు అవసరమైతే, చూచుకోవచ్చును. ఇప్పటివరకు చూస్తే, యీ మంత్రివర్గము ఏర్పడిన తరువాత ఒక కోటిరూపాయలవరకూ శిస్తులు పెంచారు. ప్రభుత్వము యిచ్చిన లెక్కలప్రకారము చూస్తే, మూడుకోట్ల రూపాయల వరకు అప్పుడే దాటిపోతున్నవి. బడ్జటు Speech లో ముఖ్యమంత్రిగారు చెప్పినదంతా చూస్తే హరిశ్చంద్రునికి రోజులు అన్నీ తీరిపోయినవని చెప్పినట్లుగా ఉన్నది. ఆ విధముగా చెప్పితే యిప్పుడు మేము చేసేది ఏమీ లేదనుకొండి. పన్నులు హెచ్చుచేసి వసూలు చేయటానికి తలపెట్టి బిల్లు తెచ్చి, 'అబ్బే, యిది చాలా చిన్నబిల్లు, యిందులో ఏమీ లేదు, మనకు డబ్బు రావడము లేదు, అందువల్ల బడ్జటులోటు ఏర్పడ్డది, యిప్పుడు అది పూడ్చుకోవాలి' అని చెప్పి బిల్లులు తెచ్చి ప్యాసు చేయించుకోవటము ఎట్లా ఉన్నదంటే, ప్రజలను ఎప్పుడుచూచినా మభ్యపెట్టటమే కనబడుతున్నది. ఇదివరకటి బడ్జట్లకన్నా యీ 1956—57 సంవత్సరపు బడ్జటు figures చాలా ఎక్కువగా ఉన్నవి. Nearly about 70 lakhs ఎక్కువ అయినవి. ఖర్చులుకూడ పెరిగినవి అనుకొండి. ఖర్చులు పెరిగినప్పటికినీ, వసూళ్లుమాత్రము ఎక్కువ అయినవని ఖచ్చితముగా చెప్పగలను. ప్రభుత్వము చెప్పేదిఅంతాచూస్తే పుగాకుమీద రావడము లేదు, మనకు రావలసినవన్నీ సరిగా వసూలు కావడములేదు. అందువల్ల లోటు ఏర్పడ్డది, ఈలోటు పూడ్చుకోటానికి డబ్బు యింకా తెమ్మనిఅంటే, ప్రతిసారీ డబ్బుకోసము ప్రజలమీద పడుతూఉంటే, వాళ్ళుమాత్రము ఎక్కడినుంచి తేగలరో, అదికూడ ఆలోచించాలి. కాంగ్రెసు పార్టీలో ఉన్న సభ్యులందరినీ యీ విషయము ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ బిల్లు ప్రస్తుతము ప్యాసుచేయవలసిన

అవసరము లేదు. అయితే యీ బిల్లువల్ల ఎంతసొమ్ము రాగలదో, అదిగూడ మంత్రిగారు చెప్పనేలేరు. దీనివల్ల ఏ 45 లక్షలో రాబోతుందని వస్తుందనుకుంటున్నారు. ఇదిగాక సెస్సులద్వారా యింకొక పదిలక్షలు అదనముగా వసూలు చేయబోతున్నారు. రూపాయికి పావలా, అయిదుఅణాలు వేసి సుమారు పదిలక్షలు వసూలు చేయబోతారు. ఈ రెండు మొత్తములు చేర్చితే సుమారు 55 లక్షల రూపాయలు వసూలు చేయబోతారు. ఈ బిల్లులు ప్యాసు చేయించుకునే విధానమంతా చూస్తే ఏదో మసిపూసి మారేడుకాయను చేసిన చందముగా కనపడుతున్నది. ఈ బిల్లు ద్వారా correct గా ఎంత వసూలు అయ్యేది మంత్రిగారు చెప్పలేదు. ఆ లెక్కలు ఏమిటో మాముందు పెట్టలేదు. బిల్లులు తీసుకురావడము, ప్యాసుచేయమని కోరడము కనబడుతున్నదిగాని, అసలు విషయము, దానికి detailed గా లెక్కలు చెప్పనేలేదు.

[At this stage Mr. Deputy Speaker occupied the Chair]

ఇప్పుడు పన్నులు వేసే పద్ధతి మసిపూసి మారేడుకాయ చేసి మా ముందు పెడుతున్నారు. గాని వాటి అవసరం ఏమిటో మనముందు Figures ఏవీ తీసుకొని రాలేదు. మనకు ఖర్చులు పెరుగుతూ ఉన్నవి. దానితోపాటు మన ఆదాయము కూడా పెరిగిందా లేదా అంటే ఏమి తెలుస్తుంది. ప్లానింగు కమిషను చెప్పిన దానిని బట్టి చూసినా, మన Budget Estimates చూసినా మన ఆదాయము పెరుగు ఉన్నదని తెలుస్తున్నది. పన్నులు వెయ్యవలసిన అవసరం ఉన్నది ఎవరిమీద. ఎక్కడ, ఎప్పుడు అన్నదే ప్రశ్న. అనేక విషయాలలో చూస్తున్నాము, Electricity తీసుకుంటే common man మీద ఎక్కువ వేస్తున్నారు. ఎక్కువగా current ఉపయోగించే గొప్పవారికి concession rates కు ఇస్తున్నారు.

Land Revenue Surcharge ఒక సంవత్సరం పెట్టేరు. మళ్లీ దానిని extend చేస్తారో లేదో తెలియదు. ఆ బిల్లు ఇప్పుడు రావడములేదు. ప్రపంచ పరిస్థితులు మాత్రమే కాకుండా అన్ని పక్షాల వారి మనోభావములు మారుతూ ఉన్నప్పుడు progressive measure of taxation రావలసినదే అని చెపుతున్నప్పుడు 1862-64 సంవత్సరములో ప్రవేశపెట్టిన Land Revenue విధానము ఈ నాడు వరకు కూడా అతి అసంతృప్తిగా defective గా ఉన్నది. 1950 లో Land Tenures మీద వేసిన Special Officer కూడా ఇది చాలా defective గా ఉన్నది. అది వెంటనే మార్చవలెను. అని చెప్పారు. వారిచే Suggestions కూడా చెయ్యబడినవి. Opposition పార్టీవారు చెప్పినదికాదు ఇది. చాలా మంది ఇదివరకేచెప్పారు. ఆఫీసర్లు అంతకు పూర్వమే చెప్పారు. ఆనాడు బ్రిటిషు వారు డబ్బుకోసము పెట్టుకున్న చట్టము దాని కాలము పూర్తిఅయిన తరువాత

Sri Pillalamarri Venkateswarlu] [25th September 1956

కూడా మన ఆదాయ అభివృద్ధికి ఆటంకములు కలుగుచున్నా ఆ పద్ధతినే అంటి పెట్టుకొని ఉన్నారు. పన్నులువేసి పంటలు పండకపోతే రెమిషను ఇవ్వాలని అన్నారు. గాని ఇవ్వడములేదు. జిల్లా జిల్లాకు పన్నులలో వ్యత్యాసము ఉంది. అయితే ఏ విధముగా మార్చవలెనో చూడవలసి ఉంది. ప్రస్తుతము ఉన్న విధానము elastic గా లేదు. చిన్ని చిన్ని సవరణలవల్ల ఏమీ ప్రయోజనము ఉండదు. పూర్తిగా మార్చవలెనని చెపుతున్నాను. ఇంకో విషయము మీదృష్టికి తీసుకు వస్తున్నాను. ఒకటి అయిదు రూపాయల లోపున శిస్తులు కడుతున్నవారు ఉన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం వాగ్దానం చేసింది కాని నిలుపుకోలేదు. 5/-రూ. లోపు శిస్తులు మినహాయింపు చేస్తే complete మద్రాసు రాష్ట్రంలోనే 11 లక్షలు కంటె ఎక్కువకాదన్నారు. మన ఆంధ్రలో సగానికి తగ్గవచ్చును. ఈవిషయాలన్నీ దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. మేము standardise చేస్తాము అంటూ నీటితీరువా తక్కువగాఉన్నది కాబట్టి పెంచుతాము అనడము సబబుగాలేదు.

ఈ water rate బిల్లును oppose చెయ్యవలసి ఉన్నది. Small holdings ను exempt చెయ్యవలెనని కోరుతున్నాము. 2/-, 5/- కడుతూ, ఎకరమో, కుంటో భూమి ఉన్నవారు ఉన్నారు. మనకు వచ్చే ఆదాయము ఏమిటని అడుగుచున్నాను. Agricultural Income Tax గురించి చెప్పడమేగాని ఏమీ నిర్ణయము చెయ్యలేదు. ఇది దాదాపు 12 రాష్ట్రాలలో ఉన్నది. అస్సాములో 68 లక్షలు, West Bengal లో 64 లక్షలు, ఉత్తర ప్రదేశ్‌లో 36 లక్షలు మన రాష్ట్రములాంటిదే అయిన బీహారులో 22 లక్షలు, తిరువాన్‌కూరు కొచ్చినులో 90 వేలు ఆదాయము వస్తున్నది దానివల్ల. Flat rate ఒకటి fix చేసి మిగిలినదానిమీద ఈ Progressive Agricultural Income Tax వెయ్యవలెను. ఆ విధంగా చేస్తే ఇంకా ఎక్కువ ఆదాయము వస్తుంది. పొలం ఎక్కువగా ఉన్నవారి వద్ద ఎక్కువ ఆదాయము రాబట్టవచ్చును. ఈనాడు ఒక ఎకరం ఉన్నవాడిమీద 2/- రూపాయలు, వేల కొద్ది ఎకరాలు ఉన్నవారిమీదా అదే రేటు విధిస్తున్నారు. Land Revenue Surcharge అని పెట్టేరుకాని అది పనికిరాదు. Permanant basis మీద Agricultural Income Tax వేస్తే బాగా ఉంటుంది. Collection ఇబ్బందులు ఉన్నాయి అనవచ్చును. గాని ఈనాడు పంచాయితీరాజ్యం రాబోతూవున్నది. వారి ద్వారా వసూలు చేసుకోవచ్చును. ఈ మునసబు కరణాల పద్ధతి రద్దుచేసి వారికి ఉన్న పరీక్షలు మిగిలినవారికి పెట్టి వారికి ఆడిట్టులో Income Tax లో training ఇచ్చి పంచాయితీ బోర్డులలో పెడితే పన్నుల వసూలుకు వారు ఉపయోగపడవచ్చును. వారికి ఇంగ్లీషు రాకపోయినాసరే ఇబ్బంది ఉండదు. అంతే గాని పూర్వపు విధానము కొనసాగిస్తామని చెప్పడము ఏమీసబబుగా లేదు.

27th September 1956 ] [ Sri Pillalamarri Venkateswarlu

ఇప్పుడు commercial crops మీద రావలసిన ఆదాయము మనకు రానే లేదు. కొబ్బరి మొదలైనవాటిమీద ఎక్కువ ఆదాయము రావలసిఉంది. వాటిని పొందడానికి ప్రయత్నము చెయ్యవలసిన అవసరం ఉన్నదని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

1930 లో వేసిన ఈ assessment ను ఈనాటి వరకూ ఉంచుతున్నారు. ప్రజా ఆందోళన ఫలితముగాను, కాంగ్రెసువాదుల తీవ్రప్రచారము వల్లనూ ఆ re-settlement ను 1939 లో రద్దుచేశారు. గాని దానికి బదులుగా Agricultural Incometax వేసి, Commercial Crops మీద పన్నులువేసి 75/- లక్షల నష్టము పూడ్చుకొండి. బ్రిటిషు గవర్నమెంటు కూడా ప్రజాభిప్రాయాన్ని మన్నించి ఆ 75/- లక్షల వసూలు ఆపివేశారు. కాని మనప్రభుత్వం వచ్చినప్పటికి తిరిగి దానిని ప్రవేశపెట్టడానికి మన గోపాలరెడ్డిగారి ప్రభుత్వం సిద్ధముగా ఉంది. ఇది ఏ విధము గానూ సబబుగా లేదని తెలియపరుస్తున్నాను.

డబ్బు రావాలంటే వేరేపద్ధతు లున్నాయి. పన్నులు వేయడంలో క్రొత్త మార్గాలను ఆలోచించాలి కాని బ్రిటిషువారు నిరాకరించినవి, తిరస్కరించినవి తిరిగి ప్రవేశపెట్టడం సబబుకాదని మంత్రివర్గం దృష్టికి తీసుకువస్తున్నాను. బిల్లులో కూడా వ్రాసినారు - ఇప్పుడు మనకు working expenses చాలా అవుతున్నాయి; అందువల్ల వేయవలసి వచ్చింది అని. మరొక విషయంకూడా చెప్పినారు. ఉన్న disparities తగ్గించాలని అన్నారు. నీటి తీరువలో కాని land tax లో కాని ఉండే disparities తగ్గించాలనే ఉద్దేశంతో ఈబిల్లు తెచ్చామని అన్నారు. ముందు ఆదాయాలలో ఉండే disparities తగ్గిస్తే తరువాత పన్నులలో ఉండే disparities తగ్గించ డానికి చూడవచ్చును. ముందు చేయవలసింది చేయకుండా-అన్ని పార్టీలవారు చెప్పిన ceiling పెట్టకుండా - land tax లో ఒక రూపాయిగాని రెండు రూపాయలుకాని హెచ్చుఉన్నది కాబట్టి ఆ dirparity తగ్గించాలి; ఆఉద్దేశంతో ఈబిల్లు తెచ్చాము అని చెప్పడం సరిగాలేదు. ఆ basis మీద ఆలోచించనేరాదు. ఇందులో కొంచెం dispariteis ఉన్నంతమాత్రాన మునిగిపోయింది ఏమీలేదు. దేశం అంతలో నష్టపోదు. ఇతరంగా ఆదాయాలలో ఉండే disparities ని తగ్గించగలిగితే ఈ tax లోని disparities ఉన్నా అభ్యంతరం ఉండవలసిన పనిలేదు. ఈ disparities తగ్గించ డానికే పన్నులు పెంచుతాముఅని చెప్పడం ఏవిధంగాను సబబుకాదు, పెంచ డానికి ముఖ్యమైన కారణం మనకు ఆదాయం సరిపోవడంలేదని, Irrigation నుంచి వచ్చే ఆదాయం ఖర్చులకు సరిపోవడంలేదని లెక్కలు చెప్పారు. ఈ సందర్భంలో కొన్ని సంగతులు చెప్పవలసియున్నది. పెట్టుబడులమీద interest pay చేస్తున్నాము.

Sri Pillalamarri Venkateswarlu] [27th September 1956

1946లో చూస్తే వారుఇచ్చిన పుస్తకంలోనే కొన్ని అంకెలు ఇచ్చారు. 1946-47లో Capital Expenditure 8 కోట్ల 81 లక్షలు, దాని మీద interest 38 లక్షలు gross revenue 137 లక్షలు, working expenses 47 లక్షలు, 1955-56లో gross revenue 120 లక్షలకు దిగింది. 17 లక్షల రూపాయిలు ఏవిధంగా తగ్గిందో నాకు తెలియడం లేదు.

THE HON. Dr. B. GOPALA REDDI :—Remissions, floods కారణం కావచ్చు.

SRI PILLALAMARRI VENKATESWARLU:—అటువంటి వాటిని permanent feature గా తీసుకుని Tax వేయడానికి వీలులేదు. ఒక సంవత్సరం floods రావచ్చు; remission ఇవ్వ వచ్చు. Permanent measure తెచ్చేటప్పుడు వాటిని దృష్టిలో పెట్టుకొని చేయడానికి లేదు. కళా వెంకట్రావు గారు ఇచ్చిన ఉపన్యాసములోను Second Plan కు ఇచ్చిన రిపోర్టులోను రెండు లక్షల ఎకరాల వరకు అదనంగా ఆయకట్టు పెరిగింది అని చెప్పారు. దీనిని బట్టి మనకు రావలసిన ఆదాయం కూడా ఎక్కువ కావాలి. అదనంగావచ్చే ఈఆదాయాన్ని దృష్టిలోనికి తీసుకున్నారా? 1946-47 లో 8 కోట్ల రూపాయిల చిల్లర ఉంటే 38 లక్షల రూపాయిలు interest కడుతున్నాము. 1952-53 లో 27 కోట్ల రూపాయిలు capital outlay క్రింద ఖర్చు చేశాము. 109 లక్షల రూపాయిలు interest pay చేయవలసి వస్తోంది. Additional గా క్రొత్త works ప్రారంభించాము. వీటిక్రింద జరగవలసిన వ్యవసాయం ఇంకా జరగడంలేదు; రావలసిన ఫలసాయం రావడంలేదు. ఇంతలోపల తొందరపడవలసిన అవసరం ఏమిటి అని నేను ప్రశ్నిస్తున్నాను. 70 లక్షల రూపాయిలు అదనంగా interest pay చేయవలసివస్తోంది; పాత works మీదనే ఇంకా pay కాలేదు అంటున్నారు. గోదావరి, కృష్ణానదులమీద ఉన్న ప్రాజెక్టులు స్వయంపోషకంగా ఉన్నాయని అందరూ అంగీకరించవలసియున్నది. అంతమాత్రాన unproductive area మీదనే వేయాలని నేను ఎన్నటికి వాదించడంలేదు. క్రొత్తగా కట్టిన ప్రాజెక్టులక్రింద భూమిని సాగులోనికి తెచ్చినతరువాత ఎంత ఆదాయం వస్తుందో తెలియదు. రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తిఅయ్యేసరికి కళా వెంకట్రావుగారి లెక్కలప్రకారం 27 లక్షల ఎకరాలు అదనంగా సాగులోనికి వస్తాయి. వీటివల్ల అదనంగా సుమారు 3 కోట్ల రూపాయిలు ఆదాయం పెరుగుతుంది. ఈ ఎకరాల మీద వచ్చే ఆదాయం ఎంత? వీటినన్నింటిని దృష్టిలోనికి తీసుకోకుండానే interest charges అనే పేరుతో construction లో ఉన్న works పూర్తి కాకుండానే పాత

works మీద interest charges వేయడం ఏమాత్రం సబబుకాదు. కృష్ణా ఆనకట్ట కట్టడానికి 4 కోట్లచిల్లర ఖర్చుపెట్టారు. కట్టి దాదాపు 100 సంవత్సరాలు పైన ఐనది. ఈ అప్పు తీరకుండా ఎల్లప్పుడు continue అవుతూనే ఉంటుందా? లేక అప్పు తీరడమనేది ఉంటుందా? కృష్ణా, గోదావరి ఆనకట్టలమీద 37 కోట్ల రూపాయిలు ఆదాయం వచ్చినట్లు కనిపిస్తోంది. దానిమీద మనకు అయినఖర్చు 7 కోట్ల రూపాయిలకంటె కాలేదు ఇంత ఆదాయం వచ్చినా interest వసూలు చేస్తూనే ఉన్నారంటే అర్థం ఏమిటి? Wear and tear క్రింద industrial concerns క్రింద ఏమైనా చూపిస్తున్నారా అంటే repairs క్రింద వేరే ఖర్చు చేస్తున్నారు. ఆదాయం వస్తున్నా అప్పు అట్లాగేఉంచి అదనంగా interest charges వసూలు చేయడం bad budgeting అని చెబుతున్నాను. ఆనకట్టలు కట్టినాము. 32 కోట్లుపైగా ఆదాయం వచ్చింది. Repairs కు మళ్ళీ charge చేస్తున్నారు. మళ్ళీ అప్పు ఏమిటి? Interest ఏమిటి? ఈ లెక్కలో ఆనకట్టలమీద అప్పు తీరడమంటూ ఉండదు. మనకు వచ్చే ఆదాయం ఎప్పటికీ సరిపోదు. ఎప్పటి deficit చూపిస్తూ ఉండవచ్చు. వచ్చే ఆదాయం గిట్టడంలేదని గోపాలరెడ్డిగారు అంటున్నారు. అంటే అనవసరంగా వడ్డీని ఇందులో కలిపి ఆ విధంగా చూస్తే సరిపోవడంలేదు అంటున్నారేకాని వడ్డీని దూరంగాపెడితే తప్పకుండా దీనివల్ల వచ్చేఆదాయం సరిపోతుంది. ఇప్పటికి కృష్ణా, గోదావరి డెల్టాలలో వచ్చేఆదాయం interest charges meet కావడంలేదు అంటున్నారు. Land Revenue పెరుగుతోంది అని అందరకు తెలుసు. 1950-51 లో land revenue 3 కోట్ల 24 లక్షల రూపాయలు వేస్తే ఈనాడు 5 కోట్ల 54 లక్షల రూపాయలు బడ్జెటులో వేస్తున్నారు. ఇదిఅంతా తప్పకుండా వసూలు అవుతుంది. అంతకన్న ఎక్కువే వసూలు అవుతుందికాని తక్కువ వసూలు కాదు. గూబలు పిండి వసూలుచేస్తారు. అంటే 2 కోట్ల 30 లక్షల రూపాయిలు అదనంగా వసూలు చేస్తున్నాగన్నమాట. ఇంకా చాలదు, చాలదు అంటే ఎంత pay చేయడానికి అవకాశం ఉన్నది. ఉన్న వాళ్ళ మీద వేస్తున్నారా అంటే వేయడంలేదు. ఎకరం, సెంటు ఉండే వాళ్ళమీద పన్నులు వేస్తున్నారు. What is your justification? ఇంత ఆదాయం పెరిగినా అదనంగా పన్నులు వేయడం justifiy చేయవలసింది అని అడుగుతున్నాను. మరొక విషయం కూడా ఆలోచించాలి, ఇందులో navigation ద్వారా మనకువచ్చే ఆదాయం వేశారా? Navigation క్రింద తీసుకుంటే మీరు ఇచ్చిన రిపోర్టులో కొన్ని లెక్కలు ఉన్నాయి. గోదావరి కాలువల క్రింద 21·71 కోట్ల రూపాయల విలువగల cargo తీసుకు వెళ్ళుతున్నారు. 2·4 కోట్ల timber వెడుతోంది. 10 లక్షల మంది passengers

ప్రయాణం చేస్తున్నారు. వీటి అన్నింటిమీద ప్రభుత్వానికి ఏమీ ఆదాయం రాకుండానే ఉన్నదా? వస్తే ఎంత ఆదాయం వస్తోంది? దీనిని irrigation లెక్కలో కలుప నక్కరలేదా? 24 కోట్ల రూపాయల విలువగల cargo వెడుతోందిఅంటే కొన్నిలక్షల రూపాయలైనా ప్రభుత్వ ఆదాయం ఉంటుంది; దానిని లెక్కలోనికి తీసుకోవాలి. ఏ ఆదాయం రావడంలేదుఅంటారా, there is something seriously wrong with the administration అన్నమాట. కృష్ణకాలువల క్రింద తీసుకుంటే 16 కోట్ల విలువగల cargo, 44 లక్షల రూపాయల timber, కొన్నిలక్షల మంది passengers ప్రయాణం జరుగుతోంది. ప్రభుత్వానికి ఏ విధంగాను డబ్బు కట్టుకోకుండానే ఈ కాలువలగుండా వ్యాపారంచేసుకోడానికి వ్యాపారస్థులకు హక్కు ఉన్నదా? అన్నీ చూసుకుంటే కృష్ణా డెల్టా 16.2% return; గోదావరి డెల్టా 18 5% return ఇస్తున్నాయి.

THE HON. Dr. B. GOPALA REDDI :— అవి పాత figures.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇపుడు మాత్రం ఎట్లా తగ్గుతాయి?

ఇవి అన్ని చూచుకొన్నప్పుడు క్రిష్ణా delta నుంచి 16·2% return ఉంది. గోదావరి నుంచి 18·5% return ఉంది. ఇప్పుడు మాత్రం ఎట్లా తగ్గుతుంది? ఆయకట్టు పెరిగిందా లేదా? మీరు working expenses కూడా చూడండి. అది ఎంత పెరిగింది? ఆదాయాన్ని మించి పెరగలేదనే ఇప్పటికికూడా నావాదన. Working expenses ఎంత?

| | | |
|---|---|---|
| 46-47 లో | ... | 47 లక్షల చిల్లర. |
| 55-56 లో | ... | 82 లక్షలు. |
| 54-55 లో | ... | 89 లక్షలు. |
| 53-54 లో | ... | 28 లక్షలు (ఆరు నెలలకు) |
| 52-53 లో | ... | ఒకకోటి 26 లక్షలు. |

ఇది ఎట్లా వేశారో తెలియదు. Department వాండ్లు ఇది తప్పు వేసి ఉండాలి.

ఒక extra-ordinary situation తీసుకొని మీరు tax వేస్తారా అని అడుగుతున్నాను. ఒక సంవత్సరం గోదావరి floods వచ్చాయనో, ఒక town లో ఇండ్లన్నీ తగలబడిపోవడం వల్ల compensation ఇచ్చామనో. దానిని అంతా చూచా మనం taxation measure నిర్ణయించేది? అవి అన్నికూడా కాదు. అందువల్ల average తీసుకోండి. అంటే 47 లక్షల నుంచి 85 లక్షలు. దాదాపు సగము పెరిగింది అనుకొంటాము. దీనితోపాటు ఆదాయం పెరిగిందా లేదా?

కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి తీసుకొని వచ్చాం. దానివల్ల మీకు tax రావటం లేదా? Land Revenue రావటం లేదా? Irrigation, land revenue కు సంబంధం లేదా ఆలోచించడం సబబుగాలేదు అని నా అభిప్రాయం. Land revenue అక్కడ ఉండే ప్రతి భూమికి రావడం లేదు. ఇవుడు క్రిష్ణా గోదావరి డెల్టాలో land revenue ఎందువల్ల ఎక్కువ వస్తుందంటే ఎక్కువభూమి సాగులోకి తీసుకొని రాగలుగుతున్నారు. Cent భూమికూడా ఊరకపోనియ్యకుండా సాగులోకి తీసుకొని వస్తున్నారు. అందువల్ల land revenue, irrigation, ఇవి అన్ని ఎక్కువగ వస్తున్నాయి. ఈ factors అన్నికూడా మీరు దృష్టిలో తీసుకోకుండా, దానివల్ల మాకు నష్టం వస్తుందని చెప్పడం categorical statement అయిపోయింది. మన canals ద్వారా వచ్చే అదాయాన్ని లెక్కలోకి తీసుకోవాలి. ఎన్నోకోట్ల రూపాయల విలువగల cargo పోతుంది. మనకు ఆదాయం ఎంత? క్రిష్ణా గోదావరి canal లో చూచుకొనేటట్లయితే మొత్తం 40 కోట్ల రూపాయల విలువగల cargo పోతుంది, దానిమీద ఎంత ఆదాయం వస్తుంది Considerable revenue రావలెను గదా? రాకపోతే రాబట్టుకోడాని క్రిప్రయత్నం చేయండి. అని సూచిస్తున్నాను. Boatmen Association పెట్టుకుంటే,అది మీకు ఏమి చేస్తుంది? దానిమీద వ్యాపారస్తులు cargo తీసుకొనిపోతున్నందున పన్ను వేస్తున్నాము. మద్రాసునుంచి కాల్వలో ప్రయాణం చేస్తున్నందుకు పన్ను వేస్తున్నాము. అవిఅన్ని చేసి చాలక పోతే దీనికిరండి. ముందు నేరుగా దీనికి ఎందుకువస్తున్నారు? ఇవి enhance చేస్తామంటున్నారు. ముందు దీనిమీదికి రావటం ద్రోహంఅని అభిప్రాయపడుతున్నాను. వాటిని ఆలోచించకుండా మా మొఖంమీద ఒక బిల్లు పారవేసి, మీకు majority ఉందని pass చేసుకొనిపోవడం ఏవిధంగా సబబుగాలేదు. Land revenue క్రింద రెండులక్షల ఎకరాలు పెరిగింది. దానిమీద ఎంత ఆదాయం రావాలి? అధ్యక్షా, మీకుకూడ తెలుసు. Betterment tax వేశారు. వచ్చేసంవత్సరం చివరలో దాని మీద ఆదాయం రాబోతుంది.

THE HON Dr. B. GOPALA REDDI :— Irrigation project లు complete అయినతర్వాత, మూడుపండ్లు అయినతరువాత, notification అయిన తర్వాత ఎప్పుడో వసూలు అవుతుంది. ఇంకా మూడు నాలుగుపండ్లు దానిమీద ఏమి రాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— తర్వాతకొత్తగా compulsory water levy అని వేశారు. ఆ area లో ఉండేవాండ్లు తప్పకుండా water తీసుకొని తీరవలెను. దానికి పన్ను వేశారు. అంటే ఆయకట్టుక్రింద ప్రతి

చోట ప్రతిఎకరంమీద వసూలు చేయబోతున్నాము. ఎంతరాబోతుంది? కొంచెం కూర్చొని ఆలోచించి పన్నులు వేయటం సబబుగా ఉంటుందేగాని, మాకు ఏమి రాదు. ప్రతిది దండగ. క్రిష్ణాప్రాజెక్టు దండగ, గోదావరి project దండగ అంతా దండగే. కట్టడమే దండగ అని ఒక ప్రక్కన కబుర్లు చెప్పుతారు. It is not correct. ఇవి అన్ని ఆలోచించినపుడు ప్రస్తుతం తీసుకొనివచ్చిన బిల్లు ఈనాడు ఉండే పరిస్థితులలో అవసరంలేదని, ఇప్పటికే చాలడబ్బు వసూలు చేసు కొంటున్నాము అని, మన బడ్జెటు మొత్తంమీద చూస్తే ఈ సంవత్సరం పూర్తి అయినతర్వాత మనది కొంత surplus అవుతుంది. Surplus budget ను లోటు budget గాను, లోటు budget ను surplus budget గాను finance department వారు చేయగలరు. ఆ విషయం నాకు తెలుసును. అయినప్పటికికూడ ఉన్నది యధాతథంగా ఆలోచించినట్లయితే ఇపుడు మీరు చూపించిన deficit cover కావడమేకాకుండా కొంత మిగులుటకుకూడ వీలు ఉంది. ఇపుడు మనం వేసిన taxation మనము చూచికొంటే ఎవరైనాసరే గుండె గాబరా అయిపోతారు. మంత్రులు ఆలోచించకుండా—అందువల్లే heart failures వస్తున్నాయి—అసలు చూడండి—ఈ సంవత్సరంలో ఎన్ని వేశారో చూడండి.

Mr. DEPUTY SPEAKER :— మెంబర్లకు heart failure వస్తుందా.

SRI PILLALAMARRI VENKATESWARLU:— మెంబర్లకు వస్తే పరవాలేదండి పాపం. నేను budget speech లో చెప్పాను. assessment on Inam lands వల్ల 46 లక్షలు వస్తుందని.

THE HON. Dr. B. GOPALA REDDI :— ఒక్క దమ్మిడీకూడ రాలేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—రాకుంటే ఎందు వల్ల వసూలు చేయలేదని నేను మిమ్ములను అడుగ వలసి ఉంటుంది.

THE HON. Dr. B. GOPALA REDDI :— మీకు తెలుసు ఎందుకు వసూలు కాలేదని. మీరందరు పోయి గ్రామోద్యోగులను...

SRI PILLALAMARRI VENKATESWARLU :—అందు వల్లనే గ్రామ ఉద్యోగులకు అవి అన్ని చిక్కులుగా ఉన్నాయి. గనుక ఆ పద్ధతి రద్దుచేసి పంచాయితీలకే వాటిని వదలి వేస్తే శుభ్రంగా వసూలు అవుతుంది. Let us make an honest attempt. Why are you afraid ? నెల్లూరు జిల్లాలో education విషయం experiment చేస్తున్నాము. మరొక జిల్లాలో ఈ experi-

ment చేయండి. Failure అయితేమార్చుకోవచ్చును. తలక్రిందులయ్యేది ఏమి లేదు కదా ? ఏదో అది Department కు వదిలి వేస్తే, అట్లాంటి సమాధానాలను చెప్పినపుడు కొంత ఆలోచించ వచ్చును గాని, Department కు సంబంధం లేనటువంటి వాండ్లు చెప్పితే ఆలోచించడం కష్టం.

Additional single point tax వల్ల 50 లక్షలు రాబోతోంది.

60 లక్షలు Purchase tax on tobacco & beedies

45 లక్షలు Surcharge on land revenue

15 లక్షలు Court fees & Suites, Betterment levy, stamp duty. మొత్తం మీద 4 కోట్ల రూపాయలు tax కనబడుతుంది. ఇవి అన్ని చూచుకుంటే 2 కోట్ల 40 లక్షలు కూడిక ఉన్నది. ఇదిగాక cess on sugar, taxation on motor spirits పెంచారు డీసిలు ఆయిలు మీద 16 లక్షలు. ఒ' టి అడుగుతున్నాను. ఇప్పటికి గోపాల రెడ్డి గారు ముఖ్య మంత్రిగారు అయిన తరువాత ఆంధ్ర దేశం వదలి, ఆంధ్ర ప్రదేశ్‌లో చేరే లోపల ఎన్ని tax లు వేసింది ఒక్క సారి చెప్పమని అడుగుతున్నాను. 'ఇన్ని tax లు వేశాము, ఎంత వసూలు అవుతుందో ఓపిక పట్టి చూడలేరా? ఒక్క సంవత్సరమే ఇవి అన్ని చేయవలసిన అవసరం ఉందా? దీనిద్వారా 45 లక్షలు పడుతుంది. 10 లక్షలు cess లు కూడా పడుతుంది' అని మరచిపోకూడదు. 55 లక్షలు అదనంగా మనం వేయబోతున్నాము. రైతు ఈనాడు 2కోట్ల పైచిలుకు tax భరిస్తున్నాడు. దీనితో 2 కోట్ల 55 లక్షలు దాదాపు మూడు కోట్లవరకు ఈ రైతులమీద అదనంగా పన్నులు వేశాము అని ప్రభుత్వం మరచిపోకూడదు. అంతేకాదు, ఈరోజున sales tax పెరుగుతున్నదంటే, రైతు ధాన్యం పండించడంవల్ల పెరుగుతుందా? మరి ఏవిధంగా పెరుగుతున్నది. ఇవి ఏవికూడ ఆలోచించకుండా irrigation వల్ల నష్టంవస్తుంది. అని ఒక వాతావరణము కల్పించి, అయ్యోయ్యో నష్టంవస్తుంది గనుక, tax లు వేయకపోతే ఎట్లాఅని taxలు వేయించి, చివరకు రైతుదగ్గరకు పొయ్యేటప్పటికి - పూర్వం మన మనుస్మృతిలో ఉందికాబోలు ¼ లేక ⅙ వసూలు చేయాలని - మనప్రభుత్వం ఇపుడు వసూలుచేసే మొత్తంకంటే మించిపోతుంది. ఈ ఖర్చులు అన్నిపోను average చూచుకొనేటట్లయితే ప్రస్తుతం అవలంబించుతూ ఉన్న tax ల విధానము సవ్యంగాలేదని మాత్రం అభిప్రాయ పడుతున్నాం. ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాము. తొందరపడి మునిగిపొయ్యేది ఏమిలేదు. అంతా కూర్చొని వసూలుఅయ్యే మొత్తం సరిపోతుందో లేదో చూడండి. 2, 3 సంవత్సరాలలో కృష్ణా barrage పూర్తిఅవుతుంది. దానిమీద tax వేశారు. దానిమీద ఎంత అయ

కట్టు ఎంత ఆదాయం రాబోతుందో చూడకుండా, ఈరోజున కృష్ణాజిల్లా రైతుల మీద అదనపు పన్నులకు నన్ను వోటుచేయమంటే నేను ఓటుచేయలేనని ఖచ్చితంగా చెప్పుతున్నాను. అదేవిధంగా అన్ని జిల్లాలలోను జరుగుతుంది. మా జిల్లాలో మునిఏరు Project ఉంది. 10 వేల ఎకరాలో ఎంతో ఉండవచ్చును. దానిక్రింద నా constituency మీద పడకపోవచ్చును. గోపాలరెడ్డిగారి మీదపడ్డా దిగులు వారికి లేదు. వారికికూడా దిగులు కలిగేఅంత పడాలిఅంటే Agricultural Income Tax లాంటిది ముందువేసి, తనతో ప్రారంభించి ఇతరులమీద tax పెంచడానికి అప్పుడేమైనా ఆలోచించవచ్చు. పెద్దపెద్దవాండ్లమీద వేసేటప్పుడు, చెంగలరాయనాయుడుగారు గాని, అప్పుడు మనం Revenue surcharge వేసినపుడు ఇంత ఎత్తున గంతులు వేశాడు. ఐదువందలు చెల్లించే వాండ్లమీద అర్ధరూపాయ పడుతున్నది. చిన్నచిన్న వాండ్లమీద tax మీద tax వేస్తుంటే దీని విషయం పట్టించుకొనేవాండ్లు లేకపోవడం చాల శోచనీయంగాఉంది, అందువల్ల దానిని ఇంతతొందరగా ఆందోళనపడి అనవసరంగా pass చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణాలో వాండ్లకుకొంత deficit ఉంది. వసూలుఅయ్యేడబ్బు సరిగా తీసుకొని రావడంలేదు. Sales tax అంతాకూడా కట్టుదిట్టంగా వసూలుచేస్తామని అనుకొంటున్నాము. మీకు ఓపికలేకుండా, ఒకపనికూడ సమగ్రంగా చేయకుండా, అది వసూలు కాదు, ఇదివసూలు కాదుఅంటే ఏదికూడవసూలు కాకుండాపోతుంది. పన్నులు ఎక్కువ అయ్యేకొద్దీ, ప్రజలలో చెల్లించే తాహతుపోయి ఏ విధంగా ఎగగొట్టుదామా అనే విషయం ఆలోచిస్తారేగాని సక్రమంగా చెల్లించవలెననే అభిప్రాయం లేకుండా పోతుంది. అందుకు మీరే మార్గ దర్శకులు అవుతున్నారని నేను చెప్పుతున్నాను. ఈ రెండు వెంటనే తీసుకోవద్దు ఈ బిల్లులు postpone చేయండి. తరువాత చూచుకొందాము. వచ్చేబడ్జెటు వరకు కూడా ఎంత tax వస్తుందో వేసి చూడండి. ఈ అయిదారు నెలలలో మునిగిపోయింది ఏమిలేదు. అంతవరకు కూడ వేచి చూడకుండా, ఇపుడే pass చేసి వేస్తాము అంటే, మూడు ఘంటలలో 45 లక్షల రూపాయలు ప్రభుత్వానికి అప్పచెప్పడానికి మాత్రం సిద్ధంగా లేము అని విజ్ఞప్తి చేస్తూ ఈ బిల్లును ప్రతివారు వ్యతిరేకించవలెనని సూచిస్తున్నాను.

SRI M. RAJESWARA RAO:— ఉపాధ్యక్షా ! ఈ నాడు రైతులమీద అదనంగా పన్ను వెయ్యాలని తెచ్చేటటువంటి ప్రతిపాదనను అయిన బలపరచడం చాల సాహసమే అవుతుంది. అయినా ప్రభుత్వపు ఆర్థికదృష్టినికూడా చూస్తే ఇదికూడా బాధాకరమైన విషయంగా వుంది. ఏదిఏమైనా ప్రభుత్వనిర్వహణ జరగాలి గాబట్టి ఈ నిర్వహణ జరిగే విధానము ఏమో మనం చూచుకొని ఏమైనా defects ఉన్నట్లయితే వాటిని సవరించుకోవడం కోసం తర్వాత ప్రయత్నం

చేసుకుంటే ఉత్తమంగా ఉంటుందేమోనని భావిస్తున్నాను. అయితే ఈ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు ఈ Statement of objects and reasons లో ఈ ఇరిగేషన్ వర్క్సు నడపటంలో ఖర్చులు ఎక్కువ అవుతవి కాబట్టి, వీటిని పూడ్చుకోవడం కోసం, ఈ పన్నులను అదనంగా వేస్తున్నామని వారు చెప్పారు. అయితే ఈ ఖర్చులు ఎందుకు పెరుగుతున్నాయో? లెక్కలను Duplicate చేసి ఒక account కు రావలసింది మరో account లో రావడంవల్ల ఏవిధంగా తెలియ నట్టుగా చూపిస్తున్నారు అనే దానిని గురించి పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు గారు చెప్పిన దానితో ఏకీభవించకతప్పదు అయితే ఇక్కడ ఒకటి మనము గ్రహించ వలసి ఉంది. ఈ వేళ మనం Land Revenue Surcharge వేసేటప్పుడు భూములు లేని పేదవారిమీద తక్కువ వేయాలని పెద్దవారిమీద graded taxation ఎక్కువ వేయాలని ఆనాడు మనం అనుకొన్నాము. పెద్ద income వస్తుంది గాబట్టి అయితే water rate ను మట్టుకు అందరికీ సమానంగా supply చేస్తుంది కాబట్టి సమానంగానే వేయాలనే principle ను ఆనాడు మనం accept చేశాం. అందుచేత ఈ వేళ equal గా ఈ water rate యొక్క incidence of taxation ను equal గా అందరికీ పంచడంలో ఎవరికీ ఏమీ అభ్యంతరంలేదు. అయితే ఈ principle ను మనం ఎందుకుఆమోదించాంఅంటే ఇది ఒక commercial concern అనే భావంతోటే ప్రభుత్వం water supply చేయడం అనేది commercial concern రీతిగా అయితే commercial concerns కునూ Social welfare activities నకునూ చాలా difference ఉంది. Social welfare activities లో మనంఖర్చుపెట్టుకొన్న డబ్బు తిరిగి రావాలనే ఉద్దేశం లేదు గాబట్టి డబ్బు ఖర్చు అయిపోయిందనుకొంటు న్నాము. అయితే commercial concern లో ఏదైనా మనకు profit రావాలి. కనీసం profit రాకపోయినా దానిని నడపటానికైనా మనం ప్రయత్నం చేయా లన్న ఉద్దేశంతోటే దీన్ని నడుపుకొంటూ ఉన్నప్పుడు ఈ వేళ రాబడికంటే కోటి ఇరవై లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ప్రధానమంత్రిగారు చెప్పడం చాలా ఆశ్చర్యంగానే కనబడుతూంది. ఇందులో ఏదో లోపం లేకపోలేదు. ఇది వారికి బాధగా ఉన్నా తిరిగి ఈ వేళ దానిని పరిశీలించవలసిన అవసరం ఉందని మట్టుకు వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అయితే ఇందులో ఈ ఖర్చుకు సంబంధించి రెండువిధాలుగా ఉందన్నారు. Finished works, unfinished works ఇప్పుడు గోదావరీ, కృష్ణా డెల్టాలు ఉన్నాయి అంటే ఎప్పుడు ఇవి finished అయిపోయిన works దానిక్రింద మనకు నిర్ణీతమైన ఆదాయం వస్తుంది కాబట్టి వాటిని నిర్వ హించడానికి అయ్యేటటువంటి ఖర్చును లాభాన్నిగనుక చూచుకొనేట్లయితే ఇందేమి ఎక్కువగా నష్టమున్నట్లు గనబడదు. అవి ఇంకా లాభమే ఉంటుందని

Sri M. Rajeswara Rao] [27th September 1956

అనుకొంటాను. అయితే ఎక్కడికి నష్టం కనబడుతుందంటే ఈ వేళ ఏ నాగార్జున సాగర్ ప్రాజెక్టో, ఏ K. C. Canal నో, ఏ తుంగభద్రా ప్రాజెక్టునో కట్టడానికి మనం దీంట్లోవచ్చిన ఆదాయాన్ని కొంతవినియోగించినట్లయితే ఇందులో మనకు లాభంరాదు. కాబట్టి ఖర్చులోమునిగిపోవడం ఇంకా ఎక్కువఖర్చు కూడా కనబడు తుందేమోనన్న అభిప్రాయంకూడాకలుగుతుంది. అందుచేత ప్రభుత్వం దీనిని clarify చేయాలంటే అసలుమీరుaccounts maintain చేసేటప్పుడుకూడాfinished worksకు ఎంతఖర్చు అవుతుందీ, దాన్ని separate గాను, unfinished works కు ఎంతఖర్చు అవుతుందోనని మీరు accounts maintain చేసేటట్లయితే అసలు ప్రత్యేకంగా ఆ works మీద, ఏ works మీద, మనకు నష్టంవస్తుందని మనం ఇప్పుడప్పుడే చెప్పడానికి అవకాశం ఉండదు. కాబట్టి ఆ basis మీద నేను ఈ వేళ పన్ను వేస్తున్నానని చెప్పడం అంత సమంజసంగా ఉండదేమో అని అభిప్రాయ పడుచున్నాను. తరువాత ఈ ఖర్చుల విషయంలో ఒకటి వారికి విజ్ఞప్తి చేస్తు న్నాను. మొదటినుంచీకూడా 1955 వ సంవత్సరంలో వారు మొట్టమొదటగా budget ను ప్రవేశపెట్టినపుడు మరీ ఖర్చులు ఎక్కువయిపోవునని చూపించారు. 52·17% కేవలం services మీదనే మనం ఖర్చుపెట్టుతున్నామని వారు చెప్పారు. అయితే ఆనాడు మనం చేసినటువంటి తీవ్ర విమర్శనలవల్ల అయితేనేమి, ప్రభుత్వా నికి వారంతటవారు పరిశీలన చేసినదానిమీదటనేమి ఈ సంవత్సరం budget లో అది 49% కు తగ్గినట్లు కనబడింది. సర్వీసెస్సుమీద కొంత తగ్గించినట్లు కనబడుతుంది గానీ ఇంకా తగ్గించాల్సిన అవసరం ఉన్నదని వారికి నేను మనవి చేస్తున్నాను. ఈ వేళ postings, staff promotions ఏలా జరుగుతున్నాయంటే మొన్న నేను చూచాను. మనకు land revenue మొన్న ఈ మధ్య ఇనాముమీద assessment వేయాలనుకొన్నప్పుడు ప్రత్యేకంగా ఇదివరకూ Deputy Tahsildars ను ఏ Election కో దేనికో temporary గా promote అయి మళ్లీ revert అయిపోయిన వాళ్లందర్నీ ఇదిఒక అవకాశంగా తీసుకొని మళ్ళీ వేసేశారు. అదేవిధంగా ఈవేళ మీరు మళ్ళీ ఇవన్నీ publications చేయాలంటున్నారు. దీనికి ఒక ఆరునెలలు Publication జరగటానికి staff ఇవన్నీ కావాలి. ఒక work, ఒక కాలువమీద ఒక Supervisor ఉంటే ఈవేళ ఇది ఏ నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి వచ్చిందో ఆ కాలవకే ఇతనిని Assistant Engineer గా చేసేస్తామంటున్నారు, ఆ person నే ఆ work చేసేవాడినే Assistant Engineer గా చేసేస్తామంటున్నారు. పని ఏమీ మారలేదు. అసలు person ఏమీ మారలేదు. అయితే work యొక్క స్వరూపం మారిందికాబట్టి ఈ మనిషిని అసలు Assistant Engineer గా చేయకపోతే ఆయనకు జ్ఞానం రాదన్నమాట. దీని స్వరూపాన్నిబట్టి జ్ఞానంకూడా మారు

తున్నట్లు దానికి కూడా promotions, ఈ విధంగా అసలు ఒక్కొక్క పనికి ఎంత మంది Staff ఉండాలి అనేటటువంటి దాని విషయంలో మనం జాగ్రత్తగా ఆలోచించకుండా ఏదో Department Chief Engineer గారు పంపిస్తున్నారు ఆ proposals ను మనం accept చేస్తున్నాం అని. రోజు రోజుకు ఉద్యోగాలను పెంచేస్తుంటే ఈ ఖర్చు తప్పకుండా పెరిగి పోతుంది. అందుచేత మనం ముఖ్యంగా ఈ విషయాలను ఆమోదించేటప్పుడు, commercial concerns విషయంలో Staff ఎంత అవసరముందీ, ఎంత మనం unnecessary గా ఖర్చు పెట్టుతున్నాం, ఈ Chief Engineers, ఈ Deparment Heads, ఇచ్చిన proposals సక్రమంగా ఉన్నాయా లేవా అనే విషయాలన్నీ మనం బాగా ఆలోచించకపోయినట్లయితే మనకు తెలియని రీతిగానే ఖర్చులు పెరిగి పోతుంటాయి. అప్పుడు ఈ విధంగా taxes వేయాల్సి ఉంటుంది. అప్పుడు మనం ప్రమాదానికికూడా గురిఅవుతామేమో నన్న పరిస్థితులను ప్రభుత్వం పరిశీలించాలని నేను మనవి చేస్తున్నాను. ఇక పోతే ఈ బిల్లులో ఉండే క్లాజుల విషయం ఒకటి రెండు విషయాలను నేను మనవి చేయదలచుకొన్నాను. ఈ clause '3' లో levy of additional assessment on wet lands అన్నారు.

"Wet land in clause 2 (c) (iii) means land registered as wet in the Revenue accounts." అని అన్నారు. అంటే, wet lands మీద Government sources నుండి నీళ్ళు తీసుకొంటున్న sources మీద మాత్రమే పన్ను వేస్తున్నాము. ఇప్పుడు additional assessment అన్నారు. అయితే ఈ wet lands అంటే ఏమోపైన defineచేశారు. Cl. 2 లో wet land means land registered as wet in Revenue accounts అన్నారు. అంటే ఇపుడు ప్రస్తుతం revenue accounts లో wet lands గా register అయిన భూములకు మాత్రమే మీరు పన్ను వేస్తున్నట్లుగా స్పష్టంగా ఈ క్లాజును బట్టి తెలుస్తున్నది. అయితే దీనిక్రిందకువచ్చిన తర్వాత 4 వ క్లాజులో—

"For the purpose of levying the additional assessment under section 3, the District Collector shall publish in the District Gazette, a list of the sources of irrigation (other than those excepted in the Explanation to Section 3), the wet lands under which are liable for the levy of such assessment." అని ఉంది.

అంటే ఈక్లాజు బట్టిచూస్తే ఏమవుతుందంటే revenue accoutns లో wet lands గా register అయిఉన్నప్పటికీకూడా మీరు ఇక్కడ, exceptions

Sri M. Rajeswara Rao] [27th September 1956

లో explanations లో మూడు exceptions నుఇచ్చారు. వీటిమీద పన్ను వేయమని, ఇది కాకుండా register అయిన భూములను కొన్నింటిని exempt చేసే ఉద్దేశం ఏదో కనబడుతూవుంది. అది clear గా ambiguity లేకుండా కనబడుతుంది. Register అయిన wet lands కే పన్నులేస్తామని clause 3 లో చెప్పారు. కొన్ని sources మీద వాటిని వేయమని మీరు explanations లో ఇచ్చారు. అదికాకుండా ఏఏ sources క్రింద సాగు అయ్యే భూములకు పన్ను వేయాలి అనేవిషయం కలెక్టరు publication చేయాలన్నట్లయితే, దీన్నిబట్టి చూస్తే మీరు register అయిన wet lands లో ఇంకా ఏవో కొన్ని petitions పెట్టుకొంటే, representation చేసుకొంటే exempt చేయాలనే ఉద్దేశంకూడా మీకు ఉన్నట్టు కనబడుతుంది. లేనిచో దీనికి ఏమి అవసరం లేదు.

"Once a land is registered in the revenue accounts as Wet land, there is absolutely no necessity to reclassify the same" అనివుంది.

If so, all the lands that are registered are leaviable under this section. అందుచేత ఇది మళ్ళీ ఒక్కసారి మంత్రిగారు పరిశీలన చేయాలని చెప్పుతున్నాను.

కొన్నిభూములు wet lands క్రింద register అయినప్పటికీ కూడా ప్రభుత్వం వారికి వాటి ) exempt చేయాలనే ఉద్దేశ్య మున్నట్లయితే ఆ భూములను మట్టుకు publish చేస్తే సరిపోతుంది. ఈ 3 categories కాకుండా ఏఏ భూములను exempt చేయదలచు కున్నారో వాటిని rules making power లో reserve చేసుకొని exemption యిస్తా రనుకున్న వాటిని మాత్రమే pulbish చేసినట్లయితే కలెక్టరులకు కొంత శ్రమకూడా తగ్గుతుంది. Register అయిన భూముల నన్నింటినీ మళ్లీ Gazette notification చేయనక్కరలేదు. ఏభూమి registered ayacut క్రింద వున్నదో ప్రతివానికీ తెలుసును. అందుచేత ఈ విషయాన్ని ప్రభుత్వంవారు ఆలోచించాలని కోరుతున్నాను. ఇట్టి పరిస్థితులలో exempted lands ను మట్టుకే Gazette notification చేయాలని మనవిచేస్తున్నాను. Exemptions కాకుండా ఇంకా ఇతర sources ఏమైన ఇంకా కలుగ జేయదలచు కుంటే వాటికి publications వల్ల defects వుంటే వాటికి ఈ 4వ క్లాజులో remedy కనిపించడం లేదు. అందుచేతనే నేను ఒక amendment పంపినాను. దానిని గూర్చి ఆలోచించి సరిగా చేసినట్లయితే నాకు amendment అవసరం లేదు. ఈ Publications వల్ల aggrieved persons వున్నట్లయితే వారు 1 నెల లోపల కలెక్టరుకు written complaint చేసినట్లయితే దానిని summary disposal చేయడానికి కలెక్టరుకు

అవకాశం కల్పించాలని యిందులో చేరిస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. దానిని ప్రభుత్వం పరిశీలించాలి.

"You can make orders of the Collector final subject to rules" అని Board of Revenue యొక్క orders లో ఉంది. అందుచేత ప్రభుత్వం వారు పరిశీలించాలని మనవి చేస్తున్నాను. అంతే కాక "The additional assessment payable under this Act in respect of any land shall be deemed to be public revenue due upon the said land; and the land, its products and the buildings ( owned or occupied by the owner ) standing upon the land shall be regarded as the security of such assessment, and the provisions of the Madras Revenue Recovery Act, 1864 ( Madras Act II of 1864 ) shall apply to the payment and recovery of the said assessment as they apply to the payment and recovery of the revenue due on the land." అని కూడా ఉంది.

ఇది collect చేసే విధానం ఏమిటి? ఇది redundant గా కనబడుతోంది.

"When you consider this as land revenue and when you have specifically defined what land revenue is the provisions relating to the recovery of land or the collection of land revenue will have to......" ఇవన్నీ first charge అవుతాయి. ఇవన్నీ అందులో liable అవుతాయని నేను భావిస్తున్నాను. ఇది అనవసరమని కూడా నా అభిప్రాయం

అందువల్ల యీ amendment లో "The additional assessment payable under this Act in respect of any land shall be deemed to be a land revenue due upon the said land" అని పెట్టుకోవచ్చు. "And the provisions of the Madras Recovery Act shall apply to the payment and recovery of the land అంటే సరిపోతుంది. ఇప్పుడు land revenue వసూలుచేయడానికి అనేక provisions వున్నాయి. దానిని define చేసేటప్పుడు land revenue అని define చేయాలి. Automatic గా sections అన్నీ apply అవుతాయి. redundant తొలగిపోతుంది. ఈ విషయమై తగిన amendments ను incorporate చేస్తే చాలా సంతోషిస్తాము. అందుకోసం ప్రభుత్వంవారు ప్రయత్నించాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI RANGANATHA MUDALIAR ;—Mr. Deputy Speaker Sir, it has always been a prerogative of the party in power to accept a measure in the party meeting and criticise it downright here. But such prerogative being denied to us, I confine myself to criticising the Bill, if a criticism is necessary, with a view to finding out whether the measure is intended for the benefit of the State or not. Confining myself to that question ......

Mr. SPEAKER :—Are you reading the speech?

SRI S. RANGANATHA MUDALIAR :—No Sir.

I shall be content with seeking certain clarifications in the wording of the Bill. Explanation to Section 3 states what sources are excluded from the expression 'Government source of Irrigation'. For the purpose of this Section, the expression 'Government source of irrigation' does not include a well, a spring channel or a tank deriving supply from a Government source of irrigation other than a river. But the word 'river' is not defined specifically. The question now is, whether 'river' includes rivulet, whether it includes hill-streams, vankas and streams of that kind. It is not made clear Most of the tanks receive supply from such stream or a vanka and the question will be whether such tanks will come within the meaning of clause (iii) of Section 3. That has to be cleared. I should like to know the intention of the framers of the Bill in this regard.

Section 4 deals with publication of a list of sources. We should like to know whether it is the sole responsibility of the Collector or if he has to prepare these lists in consultation with the Engineering Department. Again, it is not known whether a list once prepared is always prepared or is liable to revision. My concern and every-body's concern should be to see that revenue officers should not be allowed to put any interpretation that they like on clause 3. We require safe-guard in that regard.

As regards section 5, my submission will be that it can be simplified. Instead of the words put under section 5, it can be simplified by saying that the additional assessment payable under this Act shall be recovered as if arrears of land revenue under the provisions of Madras Revenue Recovery Act. That will simplify the language of the section. I have nothing more to add. Thank you sir.

SRI A. KALESWARA RAO :— ఉపాధ్యక్షా ! Opposition Leader గారు ఇప్పుడు చాలా సంగతులు చెప్పినారు. వారికి అట్లా మాట్లాడడం అలవాటు, సహజమైన హక్కు. ప్రభుత్వంవారు పన్నులు వేస్తామంటే వద్దనడం Opposition వారికి అలవాటు, పొరపాటు, ధర్మం, హక్కుకూడాను. పన్నులు వేస్తామంటే వద్దుఅంటారు, ఆపని చేయలేదు; ఈ పని చేయలేదు అని విమర్శిస్తారు.

SRI PILLALAMARRI VENKATESWARLU:— నేను చెప్పిన మాటలే చెప్పమని ఇదివరకు విన్నివించుకున్నాను. గోపాలరెడ్డిగారి మీద పన్నులు వేయండి; సంజీవయ్యగారి మీద వేయకూడదని చెప్పాను.

27th September 1956 ]

SRI A KALESWARA RAO :— Opposition Party వారు ఇంత వరకు ఒక్క చట్టాన్ని కూడా బుద్ధి పూర్వకంగా ఒప్పుకోలేదు. ప్రతిదానికీ ఏదో ఒక అడ్డంకు చెబుతూనే వుంటారు. ఇది ఇట్లా చేయకూడదు; అది అట్లా చేయ కూడదు; ఈ రేటు పనికిరాదు. ఇది పేదవారికి కష్ట నష్టాలను కల్గిస్తుంది. అని ప్రభుత్వంతో తగువేకాని బాధ్యత తీసుకొని ప్రభుత్వానికి సహకరించే పద్ధతి లేదు. ప్రభుత్వం ఏంపనులు చేస్తోంది; ఏ ఇబ్బందులను అనుభవిస్తోంది? ఆంధ్ర రాష్ట్రాన్ని ఎట్లా నిలుపుకోగల్గుతాము; విశాలాంధ్రకూడా రాబోతున్నది, అటువంటప్పుడు మనం డబ్బుగలవారముగా వుండాలా? లేక బీదవారం గా వుండాలా అనే సంగతులన్నా నిర్మాణదృష్టితో ఆలోచించకుండా నిర్యాణ దృష్టితోనే ఎప్పుడూ ఆలోచిస్తున్నారు. (నవ్వులు) ఖర్చు ఎక్కువకావాలి. హాస్పట లులు, రోడ్డులు ఎక్కువ కావాలి. ఫలానాతాలూకాలు అది బాగాలేదు; ఇది బాగాలేదు; అని యిట్టివన్నీ అడగడానికి వీరు సిద్ధమే. ఖర్చుల విషయంలో వెను దీయరు. ఆదాయం తక్కువగా వుంది కనుక కొంచెము ఖర్చు తగ్గించుకుందాము. కొన్ని స్కూళ్లను తగ్గించుకుందాము. కొన్ని హాస్పటల్సును తగ్గించుకుంధాము. ఉన్నవాటితోనే తృప్తిచెందుదామనే ఉద్దేశ్యం లేదు. కావలిస్తే జీతాలు తగ్గించండి అంటారు. Non - Gazetted Officers Association కూ, ఉపాధ్యాయుల సంఘా లకూ, గ్రామోద్యోగుల సంఘాలకూ వారే పూనుకొని ప్రోత్సాహం కల్గిస్తారు. "పని చేయవద్దు; జీతాలు ఎక్కువ ఇవ్వాలని అడగండి" అంటారు. ఇది కేవలం opposition sake కు తప్ప బాధ్యతతో పరిపాలనాభారాన్ని పంచుకుందామనే దృష్టి లేదు. ప్రభుత్వాన్ని తలక్రిందులు చేద్దామని చూస్తారు.

SRI D. KONDAIAH CHOWDARY :— ఇందాక వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ, ఈ ఖర్చులు తగ్గించుకోడానికి నూతన మార్గాలేవైనా experiment చేయకూడదా అని అడిగారు. ఈ విషయంలో నేను ముఖ్యంగా కమ్యూనిస్టు వారికి సమాధానము చెప్పేది ఏమిటంటే, గ్రామోద్యోగస్తుల విషయంలోగాని, మరే విషయంలోగాని ఏదైనా experiment చేసే సమయం కాదిది. మనము ఇప్పుడు నిర్మాణము చేస్తున్నాము. నిర్మాణం చేసేటప్పుడు ఉన్నది చక్కదిద్దుకొని ఖర్చులు అనవసరంగా పెట్టుకోకుండా చూడవలసి యుంటుందేగాని, కొత్తకొత్త పరిశోధనలుచేసే సమయం కాదిది. పరిస్థితులు చక్కబడిన తరువాత, ఒక ప్రశాంత మైన దశకు వచ్చిన, తరువాత పరిశోధనచేస్తే బాగుంటుందేగాని, అప్పుడు కొత్త కొత్త మార్పులు చేసుకొంటే బాగుంటుందేగాని, ఇప్పుడు మనము develop చేసు కొనేటటువంటి సమయంలో, ఈ గ్రామోద్యోగస్థుల విషయంలోగాని, జిల్లాబోర్డుల విషయములోగాని పరిశోధనలు చేస్తూవుంటే, ఆ పరిశోధనలకే ఉన్న డబ్బు అంతా

ఖర్చవుతుందని మనవిచేస్తున్నాను. ఈ బిల్లును గనుక ఇంకోరకంగా ప్రతిపాదించి ఉంటే చాలా బాగుండేదని నా ఉద్దేశము. ఏ పరిస్థితులలోను ఏ season లోను ఎండిపోకుండా ఉండేటటువంటి perennial water sources, అటువంటి rivers క్రింద ఉండేటటువంటి wet lands కు మాత్రమే ప్రస్తుతము దీనిని పరిమితము చేస్తే బాగుంటుంది. ఇప్పుడు అనేకమైనటువంటి rivers ఉన్నాయి. ఉదాహరణకు నెల్లూరు జిల్లాలో కనిగిరి తాలూకాలో మోపాడు reservoir ఉన్నది. అది మన్నేరు అనే river చేత supply చేయబడుతుంది. కాని నాలుగు సంవత్సరాలనుంచి ఆ చెరువులో ఆరు అడుగులపైన నీళ్లు రాలేదు, పంటలు పండలేదు. దాని క్రింద 10 వేల ఎకరాల సాగుబడి అవుతుంది. ఇప్పుడు ఈ చట్టప్రకారం చూస్తే, అది 4 సంవత్సరముల నుంచికూడ పండకపోవడం నరికదా...(Interruption) అక్కడ remission కూడ ఇవ్వడానికి వీలులేదు. 25 percent కు లోపుగా పంట పండితే తప్ప remission ఇవ్వడానికి అవకాశము లేదు. 26 percent పండినా, remission ఇవ్వడానికి వీలులేదు. కనుక ఇటువంటి rivers క్రింద ఉండేటటువంటి lands కు వర్తించకుండా perennial rivers క్రింద ఉండేటటువంటి వాటికి మాత్రము పరిమితముచేసిఉంటే చాలా న్యాయంగా ఉండేది. ఇందాక రంగనాథ ముదలియార్‌గారు river అంటే ఏమిటి అని point out చేశారు. వారడిగింది నిజమే, river అంటే ఏదో చెప్పడం కష్టము. పాలేరును river అంటారు, గోదావరిని river అంటారు, మన్నేరును river అంటారు, ఇవన్నీ rivers అనే definition క్రింద వస్తే కష్టంగా ఉంటుంది. నెల్లూరులో ఉండే పెన్నార్ కూడ fail అయ్యేట్లు కన్పిస్తుంది, అటువంటి పెన్నార్ river కూడ perennial river క్రింద ఉండేట్లు కన్పించడానికి వీలు లేనప్పుడు, ఇక తక్కిన చిన్న చిన్నవాటి విషయం చెప్ప నవసరం లేదు.

THE HON. Dr. B. GOPALA REDDI :— మోపాడు క్రింద ఉన్నదంతా registered wet అని ఉన్నదా ?

Mr. DEPUTY SPEAKER :— ఉన్నది.

SRI D.KONDIAH CHOWDRY :— కనుక, పెన్నార్ విషయమే ఆ విధంగా ఉన్నప్పుడు, ఇక అంతకంటె చిన్న చిన్న వాటి క్రింద ఉండే భూముల విషయములో చాలా కష్టంగా ఉంటుంది. అందువల్ల river అనే definition ను perennial rivers కు పరిమితం చేసే విధంగా మార్పు చేస్తే, చాలా వరకు బాధ తగ్గి పోతుందని. జీవనదులు, అంటె తుంగభద్ర, కృష్ణా, గోదావరి, పెన్నా, ఈ

rivers కు మాత్రం ప్రస్తుతం పరిమితం చేస్తే న్యాయంగా ఉంటుంది; లేనిపోని అలజడికి కూడ అవకాశముండదు. చిన్న చిన్న నదుల క్రింద పండక పోవడము, వారికి శిస్తులు తగ్గించక పోవడము, వారికి ఇబ్బందులు కలుగుతూ ఉంటె వారికి సరియైన సదుపాయాలు కలుగ చేయక పోవడము. ఇవన్నీ కాకుండా మళ్లీ ఇప్పుడు నూటికి 18 రూపాయలు పన్ను అధికంగా వేయడము అంటె ఏమాత్రము న్యాయంగా ఉండదని మాత్రము నేను మనవి చేస్తున్నాను. అందువల్ల ప్రభుత్వం వారు దీనిని బాగా గమనించి, నేను చెప్పినటువంటి జీవ నదులకు మాత్రము ఈ river definition ను పరిమితము చేసి, ఆ విధంగా మార్పు చేయాలని మనవి చేస్తూ, దీనిమీద మంత్రిగారు సరియైన సమాధానము చెబుతారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

SRI R. B. RAMAKRISHNA RAJU:—అధ్యక్షా, ఈ బిల్లులో కొన్ని సందేహాలు ఉన్నాయి. ఇది ఏవిధంగా పరిణమించునో దాన్నిగురించి కొంత చెప్పదలచుకొన్నాను. ఈ బిల్లుయొక్క objects and resons లో కారణాలు చెప్పుతూ, the working expenses and the interest charges in respect of irrigation works, ఇది జాస్తి అయిందని, రెండు కోట్లు పైచిల్లర అవుతుందని మంత్రిగారు చెప్పారు. ఈ working expenses and interst charges అనే దానిలో capital expenses రావు అనుకొంటాను. Repair charges అన్నప్పుడు, చిన్న చిన్న చెరువులు, వాగులు, వంకలు ఉంటె, వాటికి అప్పుడప్పుడు repairs చేస్తే, ఆ repairs లో కొన్ని capital works క్రింద వస్తాయి. కాబట్టి ఈ రెండు కోట్లలో ఈ repairs కు సంబంధించిన capital works కూడ చేరి ఉంటుందా అనేటటువంటి సందేహము ఉన్నది. కాబట్టి ఈ repairs, working expenses అనేదానికి definition ఏమో తెలియజేయవలసియుంటుంది. ఆ ఖర్చులంతా capital works క్రిందనేగనుక వస్తే వాటిని ఈ పన్ను వేయడానికి లెక్కలోకి తీసుకోవడం సమంజసంగా కన్పడడంలేదు. కాబట్టి ఈ రెండు కోట్లలో, నిజముగా capital works క్రింద రావలసినది ఏమైన ఉంటుందా లేదా అనేది మంత్రిగారు విశదీకరించవలెనని కోరుతున్నాను. ఈ విషయము ముఖ్యమైనది కాబట్టి మంత్రిగారు దీనిని గమనించవలెనని ప్రార్థిస్తున్నాను. సాధారణముగా మా ప్రాంతాలలో, కొన్ని చిన్న చిన్న tanks ఉంటాయి. వాటికి కట్టలు మొదలైనవి మామూలుగా repair చేస్తూ ఉంటారు. అటువంటివి చిన్న చిన్న repairs క్రింద వస్తాయా? లేకపోతే, ఈ కట్టలు తెగిపోయినపుడు వాటిని బాగుచేయడం మొదలైనటువంటి పనులు capital works క్రింద వస్తుందా అనేదాన్ని విశదీకరించవలసి యుంటుంది. ఆ

Sri R. B. Ramakrishna Raju] [27th September 1956

working expenses లో ఇటువంటి capital works క్రింద చేరడానికి అర్హమైనటు వంటి పనులు చేరకుండా ఉంటుంది అనే విషయాన్ని ప్రభుత్వము తెలియజేయ వలసి యుంటుంది. రెండవది Budget చూస్తే revenue receipts క్రింద, ordinary land revenue రు. 5,54,22,600 అని ఉన్నది. దీనికి details కూడ ఇస్తూ peshkush, strotriem jodi ఇవన్నీ పోను, Ryotwari and miscellaneous క్రింద 4 crores, 85 lakhs అని వ్రాసిఉన్నారు. ఇప్పుడు మీరు ఈ four crores లో portion of land revenue due to irrigation తీసివేసి మిగతా మొత్తము ఈ land revenue క్రింద వస్తుందని చెప్పుతున్నారు. ఈ four crores కూడ Ryotwari and miscellaneous క్రిందనే వస్తుంది. దీనికి ఇప్పుడు గవర్నమెంటువారు తీసుకొనే estate revenue కూడ చేర్చవలసి యుంటుంది. Receipts from Madras Estates అనేది 1 crore, 47 thousands చేర్చవలసియుంటుంది. కాబట్టి ఎటు చూచినప్పటికీ, ఈ land revenue క్రింద 5 crores కంటె ఎక్కువగానే income కన్పడుతూ ఉంది. Peshkush, Strotriem jodi cases ఇవన్నీ తీసివేసి ఫక్తు land revenue గురించే నేను మాట్లాడుతున్నాను. ఎటు చూచినా land revenue irrigation sources క్రింద వచ్చేదే కాబట్టి అది 5 crores వరకు income ఉన్నట్లు బడ్జెట్ వల్ల కన్పడుతున్నది. అటువంటప్పుడు కూడ వచ్చే income కంటె రెండింతల ఖర్చు అవుతుంది. Two crores and odd irrigation క్రింద ఖర్చుఅవుతుంది అని చెప్పడం నాకేమీ అర్థంకావడంలేదు. ఆ figure మీకు ఎట్లా వచ్చిందో, దాన్ని గురించి విశదీకరించవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవది, శ్రీ ముదలియార్ గారుచెప్పినట్లు కొన్ని exemptions ఉన్నాయి. ఇప్పుడు 10 రూపాయలు exemptions గురించి, ఇది మేమే చేస్తాము, మమ్మలను నమ్మండి అని గవర్నమెంటువారు చెప్పారు. నమ్మడానికి మాకేమి ఆక్షేపణలేదు. బహుశ పదిరూపాయల వరకు exempt చేస్తారనుకొంటాను. ఆ ప్రకారంగాచేస్తే చాలావరకు బాధ తప్పిపోవచ్చు. అయితే, ఈ explanation లో "tank deriving supplies from a source other than a river" అన్నారు. అంటె river కూడ ఒక source అవుతుంది. "Other than a river" అన్నప్పుడు, river అనేదానికి difinition లేదు. మనకు ఉండే బాధ ఏమిటంటే, చిన్న చిన్న కాలువలు చెరువులకు వస్తూ ఉంటాయి. అవన్నీకూడ rivers క్రింద లెక్కకట్టినట్లయితే, అన్ని tanks కు కూడ జాస్తి చేయవలసి యుంటుంది. ఈ విషయములో గవర్నమెంటుయొక్క ఉద్దేశం తెలియచేయవలసి యుంటుంది. గవర్నమెంటు source అన్నప్పుడు, ఏదైనా ఒక river ఉంటే, ఆ river కు గవర్నమెంటువారు కట్ట కట్టో లేక మరోవిధమైన ఏర్పాటో చేసి తద్వారా నీరు తీసుకువచ్చి చెరువును

27th September 1956 ] [Sri R. B. Ramakrishna Raju

నింపినప్పుడు మాత్రమే ఇదిఅన్వయిస్తుందా లేక ఒకవాగు నేరుగావచ్చి చెరువులో పడినప్పుడుకూడ ఇది అన్వయిస్తుందా, ఇందులో మీ అభిప్రాయములు తెలియ జేయవలసియుంటుంది. River అనేది ప్రత్యేకంగా ఉంది. దానికి ఆనకట్టో లేక మరేదో కట్టి అందుకు గవర్నమెంటువారో లేక జమీందారువారో ఖర్చుచేసిఉంటె అక్కడనుంచి ఒక కాలవ తీసి చెరువుకు పెట్టినదానికే ఇది అన్వయిస్తుందని నా అభిప్రాయము, లేకపోతే నేరుగా ఏదో కొండనుంచి ఒకవాగు చెరువుకువచ్చిపడితే, అటువంటిదానికి దీనికికూడ దీనిని అన్వయించవలెనని మీ అభిప్రాయమా. దీన్ని విశదీకరించవలసియుంటుంది. ఏదో ఒక river ఉంది. అది జీవనది అయినాసరే, కాకున్నాసరే దానికి గవర్నమెంటువారు ఒక కట్టకట్టి, దానికి ఖర్చుచేసి, ఆ ఖర్చువల్ల ఒక కాలవ ఏర్పడి, దానివల్ల చెరువుకు నీరు వచ్చిందంటె, అటువంటి వాటికి వర్తింపజేసినట్లైతే, మాకు ఏమి బాధలేదు. కనుక దీనిని విశదీకరించ వలెనని ప్రార్థిస్తున్నాను.

మరొక విషయము ఉన్నది. Interest Charges విషయము చెబుతూ capital works మీద, interest క్రింద చాలా ఖర్చు అవుతున్నదని అన్నారు. Capital works మీద ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు చేస్తున్నారో, వాటితో మీకేమి సంబంధము లేదు. మా జిల్లాకు సంబంధించినంత వరకే నేను చెబుతున్నాను. బహుశ విశాఖ పట్టణము గాని కర్నూలు గాని, Ceded districts కాని ఇలాంటి capital works వల్ల లాభము పొందినట్లయితే పొందవచ్చు. కాని మా జిల్లాకు ఏమి లేదు, ఆ జిల్లాలకు లాభించినవి గాని, మా జిల్లాకు ఏమి లాభించ లేదు. ఎప్పుడో, ఏనాడో వేయించిన చెరువులు మాత్రము మా జిల్లాలో చాలా ఉన్నవి. ఇప్పుడిప్పుడే వాటికి ప్రభుత్వం కొంత ఖర్చు చేస్తున్నది. అందు వల్లనే కొంత వరకు సాగు అవుతున్నది గాని, గోదావరి మీద గాని, కృష్ణా నది మీద గాని, లేకపోతే తుంగభద్ర మీద గాని ఆనకట్టలు కట్టించినంతమాత్రాన, మా జిల్లాకు ఆ water పారేది యేమి లేదు. ఈ ఆనకట్టల వల్ల మా జిల్లాకు ఏ మాత్రము లాభించడము లేదు. మా జిల్లాలో కూడ యీ capital works చేయించినట్లయితే, అప్పుడు మా జిల్లా మీద కూడ ఆ ఖర్చు పడవచ్చును. అందుకు అభ్యంతరము ఏమీఉండదు. ఏవో కొన్ని జిల్లాలలో capital ఖర్చు చేసినట్లయితే, ఆ ఖర్చుకు అయిన interest వగైరా ఖర్చులు అన్నీ అన్ని జిల్లాలమీద వేయడము న్యాయమేనా అని అడుగుతున్నాను. ఇప్పుడు యీ interest charges ఎందువల్ల అవుతుంది? ఈ capital ఖర్చుకుగాను అవుతుంది. Capital ఖర్చులు దేనికి చేస్తున్నారు? పెద్దపెద్ద ప్రాజెక్టులకు చేస్తున్నారు. అలాంటప్పుడు ఆ పెద్దపెద్ద ప్రాజెక్టులకు అయ్యేఖర్చుకు interest వగైరా ఖర్చులు ఆ ప్రాజెక్టులు భరించాలా, లేకపోతే State మొత్తము

మీద అన్ని జిల్లాలమీద వేసి, అన్ని జిల్లాలు భరించవలసిందేనని అంటే, అదేమి న్యాయము? ఏఏ ప్రాజక్టులు ఎక్కడెక్కడైతే కట్టుతారో, ఆ జిల్లాలు భరించితే న్యాయముగా ఉంటుందిగాని, అన్ని జిల్లాలమీద వేయడము న్యాయము కాదు. ఈ సంగతి ఆ జిల్లాలవారికిచెప్పి అక్కడనుంచే ఆ ఖర్చులన్నీ వసూలు చేయండి. అది ఆ జిల్లాలకు ఒక perinnial water source గా ఏర్పడుతున్నదిగనుక ఆ ఖర్చులన్నీ వారే భరించాలి.

THE HON. Dr. B. GOPALA REDDI :— అలాగైతే రామకృష్ణ రాజులుంగారు చెప్పేది ఆప్రాజెక్టులు గోదావరిమీదగాని, కృష్ణమీదగాని కట్టినారు కాబట్టి ఆ జిల్లాలుతప్ప యితర జిల్లాలమీద వేయవద్దనేనా? ఇలాంటి ఖర్చులు State మొత్తను మీద అన్ని జిల్లాలమీద వేసి వసూలు చేయాలిగాని, ఆ రెండు మూడు జిల్లాలమీదనే వేయమని అనడము సబబు కాదు. State ఖర్చులు అన్నప్పుడు అన్నిజిల్లాలు భరించాలి.

SRI R. B. RAMAKRISHNA RAJU :— అదిసరేనండి. ముఖ్యమంత్రి గారు నేనుఅడిగే ప్రశ్నలకు ఎదురుప్రశ్నలు వేస్తే, వాటికి నేను జవాబు చెప్పలేను. నేను, అడిగినదానికి జవాబు చెప్పాలి. ముఖ్యమంత్రిగారు reply చెప్పేటప్పుడు యీ ప్రశ్నలకన్నింటికినీ, ఒకసారి చివరకు చెప్పవచ్చును. నేను అడిగేటప్పుడు అవి అన్నీ విని చివరకు సమాధానము చెబితేచాలు. మధ్యమధ్య అడ్డగించవద్దండి. ఎదురుప్రశ్నలు వేయకుండా నేను అడిగేదానికి సమాధానము చెప్పండి. ఈ Capital works వల్ల ఎవరైతే లాభము పొందుతున్నారో వారి అందరిమీద యింకను జాస్తిగావేసి వసూలు చేయడము న్యాయముగాని, మేము ఎక్కడో గోదావరిమీద ఆనకట్టలు కట్టాము, తుంగభద్రమీద కట్టాము, అక్కడఎక్కువగా ఖర్చు అయింది అనిఅంటే, ఆ ఖర్చులు ఆ జిల్లాలే భరించాలిగాని, లాభము పొందని జిల్లాలు భరించాలని చెప్పడము న్యాయముకాదు. నిజానికి యీ ప్రాజెక్టుల వల్ల మా చిత్తూరు జిల్లా ఎలాంటి లాభము పొందడములేదు. ఆ విధంగా చెప్పడము ఏమాత్రము సమంజసముగా లేదు. ఏ జిల్లాలవారైతే, ఏ ప్రాంతాల వారైతే ఆలాభము పొందుతారో, అంతవరకే వేసి వసూలు చేయండి. మా జిల్లాలో జమీందారీ ఏరియాలో ఉన్నవారు యిది వరకు ఎకరము ఒకటింటికి Land Cess క్రింద మూడు అణాలు, మూడుఅణాలన్నర కట్టుతున్నారు. ప్రభుత్వము స్వాధీనము చేసుకున్న ఏరియాలో Land Cess క్రింద రూపాయకు యింతవరకు ఐదు అణాల వరకూ వేసి వసూలుచేస్తున్నారు. దానిమీద యిప్పుడు యింకా మూడు అణాలు అదనముగావేస్తే, అది అర్ధరూపాయ వరకు పెరిగిందన్నమాట. మా

జిల్లాలో సాధారణముగా ఎక్కడ చూచినా చెరువులకు యీ ప్రాజెక్టుల నీరు రాదు. అందువల్ల యీ చెరువులనుంచి వచ్చే Water source చాలా precarious గా ఉంటుంది. ఈ water source కూడా ఏ నాలుగేండ్లకు ఒకసారో, అయిదేండ్ల కొకసారో పైర్లు వేసుకుని పండించడము జరుగుచున్నది. ఈ చెరువులకు నీరు ఏజీవనదుల నుంచికూడరాదు. అవి వర్షాధారపు చెరువులుకాబట్టి వాటినుంచి వచ్చే water supply చాలా precarious గా ఉంటుంది. ఇలాంటి చోట్లలో ఉన్నవారి మీద కొత్తగా ఎక్కడో surplus జిల్లాలలో కట్టిన ప్రాజెక్టుల ఖర్చుఅంతా వేసి వసూలు చేయాలని అంటే, అది ఎంతవరకు న్యాయము ? అందుచేత ఎక్కడెక్కడ అయితే ఎవరెవరి మీద ఎంతెంత పడుతుందో లెక్కచూచి, దాన్నిబట్టి వారిమీద వేసి వసూలు చేయండి. అంతేగాని ఈ ప్రాజెక్టులవల్ల ఏమాత్రముకూడ benefit పొందనివారిని యివ్వమనిఅంటే, అది సబబుకాదు. ఇది ప్రభుత్వము గుర్తించ వలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా water source ను గురించి ముఖ్యమంత్రి గారు వివరముగా సమాధానము యివ్వవలెనని కోరుతున్నాను.

SRI B. APPA RAO :— ఉపాధ్యక్షా, ఈ నీటి తీరువల బిల్లు విషయములో ముఖ్య మంత్రి గారు మాట్లాడినప్పుడు, వారు మా నాయకుడు అయినప్పటికినీ, వారికి కొంచెము కష్టముగా ఉన్నప్పటికినీ, అసలు యీ సమస్యను పార్టీని గురించి ఆమోదించవలసిందే గాని, దీనిని ఆమోదించడము కష్టముగా చేయవలసి వస్తుదన్నదని యిక్కడ వ్యక్తము చేయవసివచ్చింది. నీటి తీరువను విధించేటప్పుడు ప్రభుత్వము ఒక్క ప్రధానమైన విషయము గమనించ వలసి యున్నది. నీటి వనరులు కల్పించడము ద్వారా రైతులకు సేవ చేయవలసిన ప్రభుత్వము సేవ చేస్తూ, దానికి ప్రతిఫలముగ కొంత డబ్బు రైతుల నుంచి ప్రభుత్వము తీసుకోవడము, దానికి అయ్యే ఖర్చును తీసుకోవడము అనేది ప్రధాన లక్ష్యము. ప్రభుత్వము చేసినసేవకు ప్రతిఫలముగా డబ్బు తీసుకోవడములో న్యాయము ఉన్నది కాని, రైతులకు ఏ విధంగాను సేవచేయకుండా డబ్బు తీసుకోవడము అని చెప్పక తప్పదు. అది ప్రధానముగా గుర్తించాలి. ఇదే ప్రభుత్వము ప్రధాన లక్ష్యముగా పెట్టుకోవాలి. ఈ నీటి తీరువ వేసే పన్నుల విషయములో ప్రభుత్వము ఆ దృష్టితో ఆలోచిస్తే taken over Estates లో నేటి వరకు ప్రభుత్వము అనురిస్తున్న విధానాన్ని ఒకసారి పునః పరిశీలన చేయమని అంటే, ఆ అన్యాయమేమిటో ప్రభుత్వానికే గుర్తుకు వస్తుంది. మన రాష్ట్రములో ప్రధానంగా ఆర్థిక మంత్రిగారు పన్నులు విధించడానికి నిర్ణయించడము, అందుకు రెవిన్యూమంత్రిగారు బిల్లును ప్రవేశపెట్టడము, ఆ బిల్లును యిక్కడ పార్టీ ప్యాసు చేయడము జరుగుతున్నది. మనకు లోటుబడ్జటు ఉంటున్నప్పుడు పన్నులు వేయ

Sri B. Appa Rao ] [27th September 1956

డము తప్ప వేరే గత్యంతరము లేదు, అని చెప్పడములో, కేవలము యీ పన్నులు వేసే విధానములోకూడ కొంతవరకు ప్రభుత్వము ఆలోచించుకోవలసి ఉంటుంది. పన్నులు వేయక వేరే గత్యంతరము లేదు అనుకునేటప్పుడు, పన్నులు తీసుకోవడములో, ఒకవర్గము దగ్గరనుంచి తీసుకుంటే అప్పుడు exhausted position వచ్చిననూ, ఆ వర్గము భరించగలదా, లేదా అని విచక్షణలేకుండా, పన్నులు తీసుకోవడము సబబుకాదు. అది మంచిదికాదు - అని పదేపదే అవే విషయాలు చెప్పవలసి వస్తున్నది. మనకు లోటు బడ్జటు ఉన్నదని చెప్పి ఏదో విధానాన్ని ప్రభుత్వము అనుసరించుకుంటూ పోవడము భావి ప్రజానీకానికి కలుగ జేసే సౌకర్యాల విషయములో యీ విధానాన్నే అనుసరించవలసి వస్తున్నదని ప్రభుత్వము సంజాయిషీ చెప్పడము సరియైన విషయముకాదు.

మన పార్టీ అని, మన prestige ని గురించి ఆలోచించకపోతే, యీ రోజున దేశములో అమలు పరచిన prohibition వల్లనే యీ ఆర్థిక యిబ్బందులు, వచ్చినవేమోనని, యీ అనర్థకము వచ్చిందేమోనని పునఃపరిశీలన చేస్తే అప్పటికైనా యీ ఆర్థికలోపము తీరవచ్చు. అంతకంటే నేను వేరే చెప్పేదేమీ లేదు. ఈవిషయము మంత్రిగారితో లోగడ బడ్జటుసందర్భములో చెప్పాను. మా జిల్లా పూర్తిగా జమీందారీ ఏరియాలో ఉన్నది. ఆప్రాంతానికి minor irrigation క్రింద ఏదో కొంతడబ్బు కేటాయించమని ప్రభుత్వము చెప్పింది. ఆ డబ్బు పూర్తిగా ఖర్చు చేయకముందే ఒక Special Officer ను వేశారు. ఈ నీటి తీరువల విషయములో వారు penalties వేస్తున్నారు. అక్కడ స్థానికంగా ఉన్న అధికార్లతో రగడ పెట్టుకోవలసివచ్చి చివరకు కలెక్టరువరకూ యీ విషయము తీసుకుని వెళ్ళడమైంది. ఎకరానికి 5 రూపాయలు, 10 రూపాయలు, 15 రూపాయలు యీ విధముగా penalties విధిస్తున్నారు. ఈ taken over Estates లో ప్రభుత్వముయొక్క సేవ ప్రజలకు జరిగిందంటే, లోగడ జమీందార్లు ఏ నీటివనర్లు కల్పించియున్నారో అక్కడఉన్న ఆనకట్టలవద్ద నీటికళాశీలను ప్రభుత్వము appoint చేసి, సకాలములో వారు నీటితలుపులు ఎత్తటానికి, దించటానికి కావలసిన సౌకర్యాలు యింతవరకు ఏమీ ఏర్పాటు చేయకపోయినను నీటి తీరువలు, penalties మాత్రము విధిస్తున్నారు. ఏటి కాలవలక్రింద ఉన్న భూములలో, వర్షాధారమువల్ల సాగుచేయబడే భూములలో, వర్షముల నీటితో పారుదలఅయ్యే గడ్డలక్రింద భూములలో Special Officer penalties వేయడము న్యాయమేనా అని ప్రశ్నిస్తున్నాను.

ఇక పోతే, Estate areas లో minor irrigation విషయము ప్రభుత్వము ఏదో కొంత సంజాయిషీ చెబుతున్నది. ఈ minor irrigation పనులు అమలుజరిపే

విషయములో నేను ఒక్క విషయము మాత్రము చెప్పక తప్పదు. ఇవి పూర్తిగా ప్రాంతీయ దురభిమానముతో చేయబడుతున్నవి. అవి అమలుజరిపే డిపార్టుమెంటు వారు ఆ విధంగా చేయడంవల్ల నేను ఆరోపించవలసివస్తున్నది. నేను యీ ఆరోపణ చేస్తున్నప్పుడు, ప్రభుత్వము దీనికి సంజాయిషీ చెప్పాలి. ఈ విషయము నేను ఆనాటి బడ్జెటుస్పీచ్‌లో కూడ చెప్పింది యేమిటంటే, పార్లమెంటులో సభ్యుడు దీనినిగురించి ప్రశ్న వేస్తే, అక్కడికి Estimates లేకుండా వరద నివారణ పథకాలు వెళ్ళినట్లు తెలిసింది. వాటికి యింతవరకు ప్రభుత్వము ఎలాంటిసమాధానముచెప్పలేదు సరిగదా, నేను యిక్కడ ప్రభుత్వానికి పంపిన ప్రశ్నలకుగూడ యింతవరకు సమాధానము రాలేదు. Estimates లేకుండా పథకాలు ప్రభుత్వముపంపిస్తే, కేంద్ర ప్రభుత్వము మాత్రము ఏమిసహాయము చేయగలదు ? పోనీ, ప్రభుత్వమైనా వాటిమీద వచ్చే ఆదాయమునుబట్టి అయినా అనుసరిస్తున్నదా అనిగాని, లేదా మరొకటి ఏదైనా పద్ధతి ఆలోచిస్తున్నదాంటే, అదేమీ కనబడదు. ఈ విషయము ప్రభుత్వము ముఖ్యంగా గుర్తించాలి. రామకృష్ణరాజులుంగారు ప్రతిపక్షములో వున్నప్పటికినీ వారుచెప్పిన విషయాలతో నేను పూర్తిగా ఏకీభవించకతప్పదు. ప్రభుత్వము రైతులకు సేవచేసే విషయములో, దీని ప్రతిఫలముగా నీటితీరువలు తీసుకోవటము తప్పలేదు. అది నిజమే, ధర్మమే గాని, ఎవరికైతే ఆ సేవ అందలేదో, ఎవరికైతే దాని ప్రతిఫలము అందలేదో, వారివద్దనుంచి యీ నీటితీరువలు, పెనాల్టీలు వసూలు చేయడము అన్యాయమని చేయవలసివచ్చిందిగనుక నేను వ్యక్తము చేస్తున్నాను. అందుచేత వేరే ఏదీ గత్యంతరము లేకపోవడమువల్ల, యీ బిల్లు ఆమోదము ఒక పార్టీకి సంబంధించినది కాబట్టి దీనికి ఓటు చేయడమేతప్ప, దీనికి నిర్బంధామోదము యివ్వడమేతప్ప మా యిష్టపూర్వకముగా ఓటు చేయడానికి నాకు మనస్సు రావడములేదు.

SRI B. SANKARAIAH:— అధ్యక్షా ! ఈ నూతన అసెంబ్లీ వచ్చిన తరువాత ఎన్నివిధములైన పన్నులు రైతులమీద వేసినది తెలియచేస్తాను. 1955 తరువాత ఈ 1½ సంవత్సరములలో ఎన్ని వేసినది? 1952-55 మధ్య ఎన్నిపన్నులు వేసినది చూస్తే ప్రతిపక్షం బలంగావున్న 1952-55 మధ్యరైతులమీద పన్నులు వేస్తామని ధైర్యముగా చెప్పుకొన లేకపోయింది. ప్రజలు ఈ పన్నులను హర్షిస్తున్నారో లేదో తెలుసుకున్నారా? మా నెల్లూరుజిల్లాలో రైతాంగము ఈచట్టము వస్తుందని 14 గ్రామాలవారు 1500 సంతకములుచేసి పన్నులు విధించరాదని తెలిపారు. రేపో ఎల్లుండో కొన్ని వేల సంతకాలతో వస్తున్నారు. కాశేశ్వరరావుగారు opposition ఎప్పుడూ పన్నులను వ్యతిరేకిస్తుందని అనడం నిజముకాదు. ఇనాం భూముల మీద assessment వెయ్యవలెనని 1952 నుంచి అసెంబ్లీలో సూచిస్తున్నాము

Sri B. Sankariah] [27th September 1956

ప్రభుత్వ ఆదాయమునకు కావలసిన వనరులను తీసుకోవాలని అంటున్నాము. వేసిన పన్నులను సక్రమముగా వసూలు చేయవలెనని మేము అంటున్నాము. ప్రభుత్వ పార్టీవారైన కొండయ్యగారు ఏమిచెప్పారు. Assured water supply కి ఒకవిధముగాను, Assured water supply లేని వాటికి ఇంకొక విధముగా చెయ్యడము న్యాయము కాదన్నారు. పెన్న డెల్టాక్రింద ఆత్మకూరు తాలూకాలో రైతులు స్వంతంగా 50 - ఖర్చుచేసి కాలువలు త్రవ్వుకొని వ్యవసాయము చేస్తే ఒక సంవత్సరంపంట రావచ్చును. ఇంకో సంవత్సరము రాకపోవచ్చును. ఒక సంవత్సరము ధాన్యం పండవచ్చును. మరోసంవత్సరం జొన్నలు పండించుకోవలసి వస్తున్నది. దానికి పన్నులువేస్తే ఎంత న్యాయముగా ఉంటుంది. అలాగనే మోపాడు ప్రాజెక్టుక్రింద రెండు మూడు సంవత్సరాలనుంచి పంటలులేక రైతులు దివాళా తీస్తున్నారు. పండని వాటిమీదకూడా పన్నులు వేస్తున్నారు. అసెంబ్లీలో చేసిన వాగ్దానములు ఎందుకు చెల్లించుకోలేవంటే; మేము ఏమి సత్య హరిశ్చంద్రులము అంటారు ఆక్టుక్రింద ఏభూములు వస్తవో చెప్పలేదు Rulesలో చెపుతాము అంటున్నారుగాని ఇందులో న్యాయం జరగడానికి అవకాశంలేదు. ఎక్కువ ఆదాయమువచ్చే భూములమీద వేస్తే భరించగలరు.

ఇదివరలో Surcharge Bill లో graded tax మేము introduce చేస్తున్నాము అని అన్నారుగాని మీ కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీలో ఈ Surcharge Bill Continue చెయ్యగూడదనే విషయం వచ్చిందటున్నారు పత్రికలలో.

THE HON. Dr. B. GOPALA REDDI :—పోయిన సంవత్సరం Surcharge ఇంతవరకూ వసూలు కాలేదు. అది ఈ సంవత్సరం వసూలు చేస్తాము తరువాత ఆలోచించు కొనవచ్చును. అది, ఇది ఒక సంవత్సరమే వసూలు చేస్తే కష్టము కాదు.

SRI B. SANKARAIAH :—పోయిన సంవత్సరం బకాయిలు ఎందుకు ఇంత వరకు వసూలు కాలేదు. ఒక్కొక్క జిల్లాలో 2 నుండి 4 లక్షల వరకూ బాకీలు ఉన్నాయి. పెద్దవారి మీద ఎక్కువగా పడవలసినదే గాని సమానంగా వెయ్యడం అనే సిద్ధాంతం అమలు జరగడం లేదు, ఇపుడు 0—8—0 వేసేదానికి బదులు ఇదివరకు నిర్ణయించిన దానినే రెండు సంవత్సరాలు ఎందుకు వసూలు చేయకూడదు. ప్యాసు అయిన బిల్లు ప్రకారం వసూలు చెయ్యకుండా దానిని వాయిదా వేసి ఇంకొక చట్టము తీసుకొని రావడము న్యాయం కాదు. ఇప్పుడు మళ్లీ బీద రైతుల మీద పడకుండా చెయ్యవలెను. Expenses కిట్టడము లేదంటే మీ పార్టీవారే నమ్మడములేదు. కొన్ని Delta ప్రాంతములలో ఖర్చులకన్న ఎక్కువ...

వసూలు చేస్తున్నారు. Interest కిట్టడం లేదంటే ఎట్లాగ. బడ్జటు లోటువచ్చిందంటే ఎట్లాగ. రెండు సంవత్సరములది ఒక్కసారి వసూలు చేస్తామంటున్నారు. సాధ్యమైనంత వరకు పెద్దవారి మీద పన్నులు వెయ్యకుండా పేద రైతాంగము మీద వేస్తున్నారు. ఇంకో బిల్లు కూడా తేబోతున్నారు. కరువు ప్రాంతాలలో రూపాయికి 0—3—0, 0—2—0 వసూలు చెయ్యబోతున్నారు అంతే గాని ఎక్కడ మనకు ఎక్కువ ఆదాయము వస్తుందో తెలుసు కొనడము లేదు. మాకు సంఖ్యాబలము లేనందువల్ల opposition చెప్పినదాని కల్లా ఒప్పుకొన వలసి వచ్చిందని మొన్న elections లో చెప్పుకున్నారు. గాని ఈ 1½ సంవత్సరాలలో ఏమి చేసినారు. Majority వచ్చిన తరువాత ఈ గోపాల రెడ్డిగారి మంత్రివర్గము ఈ 1½ సంవత్సరములలో సుమారు 20 బిల్లులు తీసుకువచ్చి రాష్ట్రం అంతటా పన్నులు వేస్తున్నది. 52—55 లోను 55—57 లోను ఏమి జరుగుచున్నదో ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రజాభిప్రాయము ఏ విధముగా ఉన్నదో తెలిసికొని ప్రస్తుతము ఈ బిల్లు వాయిదా వేసి వేసిన పన్నులు సక్రమముగా వసూలు చేసేటట్లు చెయ్యవలెనని కోరుచున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—ఉపాధ్యక్షా, ఈ బిల్లు మీద జరిగిన చర్చ చూస్తే చాలా ఆశ్చర్యం వేస్తోంది. ఈ బిల్లువల్ల ఏ జిల్లాలవారి కయితే బాధ ఉన్నదో వారెవరూ ఇంతవరకు మాట్లాడి నట్లు కనిపించదు. మాట్లాడ వలసిన అవసరం లేదుకూడా. ఆ జిల్లాలవారికి ఒక సంగతి తెలుసును. ఏదో కొంత పెట్టుబడి పెట్టడంవల్ల ఉత్పత్తిలో అభివృద్ధి కలిగి ఆ ప్రాంతాలు బాగు పడుతున్నాయనే సంగతి ఋజువు అయిపోయింది. దేశంలో ఉత్పత్తి హెచ్చుచేసి దానివల్ల కలిగే లాభాలను ప్రజలకు అందచేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. Static గా ఉండాలన్నా, 1952 లో ఏ విధంగా తూర్పువైపు తిరిగి నమస్కారం చేశామో ఆ విధంగా 1956 లో నమస్కారం చేద్దాము అంటే ఏ పన్ను వేయనక్కరలేదు. ఆ ఫీనులో కూర్చుని, శంకరయ్యగారు సిఫార్సు చేసి నట్లు ఈ ఊరివాడికి రు. 3 లు, ఆ ఊరివాడికి రు. 2 లు అని ఇష్టంవచ్చినట్లు పంచి పెడుతూ ఉండవచ్చు కాని మనం కోరేది అదికాదు. మనం కోరేది దేశంలో సర్వతోముఖమైన అభివృద్ధి. ఒక ప్రక్కన అభివృద్ధికోరుతూ మరొక ప్రక్క కాలులాగితే లాభంలేదు. పరుగెత్తమని కాలులాగితే ఎట్లా ? Dynamic life లో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలి, ఉన్న పరిస్థితి నుంచి కొండంతలుగా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలి అనుకొంటూ, ఇట్లా చెప్పడంన్యాయం కాదు. అనుపత్రి ఎందుకు పెట్టలేదు; రోడ్డుమీద ఎందుకు రాయి వేయ

Sri K. Venkata Rao] [27th September 1956

లేదు ; Local Board గురించి ఎందుకు మాట్లాడలేదు ; ఈ రకంగా నిన్నటివరకు ఉపన్యాసాలు చెప్పారు. అవన్నీ చేయడం కోసమే పన్నులు వేస్తున్నాము అంటే పేదవాడిమీద పన్నులంటూ ప్రారంభించారు. నిజానికి ఈ పన్ను గురించి protest చేయవలసింది తూర్పుగోదావరి జిల్లా ప్రజలు. మొదటనుంచి విధించిన పన్నులను లక్షలాది రూపాయిలను ఆ జిల్లావారు ఇచ్చారు. అక్కడ కాలు అడ్డుపెట్టే ప్రాజెక్టు పని అయినా ఇంతవరకు ప్రారంభించలేదు. 1852 లో 9 లక్షల 32 వేలు ఖర్చుపెట్టి ప్రాజెక్టు కట్టారు. ఈనాడు 9 కోట్ల 52 లక్షల రూపాయిలు ఈ వేళ ఇస్తాము ; మమ్మల్ని వదలి మరొక పని చేసుకోనివ్వండి. జిల్లాల basis మీద చెబుతున్న వాళ్లకు నేను చెబుతున్నాను జవాబు. జిల్లా basis మీద, గ్రామం basis మీద, ఊరిలో బోదెమీద చిన్న కాల్వమీద లెక్కపెట్టి రాజ్యాన్ని పరిపాలించడం ఏమి న్యాయం ? ఈ పన్నులంటికీ మేము ఎందుకు ఒప్పుకుంటున్నాము? ఒక్క protest అయినా మా దగ్గరనుంచి ఎందుకు రాలేదు ? దేశంలో మరొక ప్రక్క బాగు పడాలని బాగుపడితే రు. 4 లు అదనంగా వస్తే మాకుకూడా ఏమైనా బాగు జరుగుతుందనే ఆశతోనే ఒప్పుకుంటున్నాము. అన్ని పన్నులను భరిస్తున్నాము. మీరు అరిచినదానికంటే గట్టిగా మేమూ అరవగలము. రత్నసభాపతిగారి నియోజకవర్గంలో చదరపు మైలుకు 232 మంది ఉంటే నా నియోజకవర్గంలో చదరపు మైలుకు 1500 మంది ఉన్నారు. అరవడం మొదలుపెడితే ఏమీ వినిపించకుండా అరవించగలను. ఆ రకమైన పద్ధతులతో బాగుపడతాము అనుకోడం పొరపాటు. Those who can pay must pay. లేకపోతే దేశం ముందుకుపోదు. ఈ రోజున వేసే పన్నులు భరించటానికి వీలున్న వాళ్ళమీదనే వేస్తున్నాము. మీ పార్టీలోనే దెబ్బలాడుకుంటున్నారు అంటున్నారు. ఆయనకు మామీద ఇంతదయ ఎందుకు వచ్చిందో? మా పార్టీలో దెబ్బలాడుకుంటాము; ఏమైనా చేసుకుంటాము. వారి వ్యవహారం వచ్చేసరికి 140 మంది ఒకసై వారిని ముంచడానికి సిద్ధంగా ఉన్నాము. ఆ భయం మాకు లేదు. ప్రజల దగ్గరకు వెళ్ళి మేము చేసిన పనులను చెప్పి మా position నిలబెట్టుకోగల మనే ధైర్యం మాకు ఉన్నది. దీనిని issue గా తీసుకోవాలనిఉంటే రేపు జరుగబోయే పార్లమెంటుఎన్నికలలో చెప్పుకోండి—'వీళ్ళు దేశాన్ని తగలబెట్టారు; గోపాలరెడ్డిగారు, చంద్రమౌళిగారు, ఓబులరెడ్డిగారు పన్నులు వేసేశారు;' అని మీ ఇష్టం వచ్చిన విధంగా ఉపన్యాసాలు చెప్పుకోవచ్చును. ప్రజలముందు justify చేసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. ఎందుచేనంటే వచ్చిన డబ్బును వారికోసమే ఖర్చు చేస్తున్నాము. Establishment మీద 6 కోట్లు ఉంటే 8 కోట్లు చేసారు అంటే ఇందులో non-developmental expenditure ఎంతజరుగుతోంది; developmental

expenditure ఎంత జరుగుతోంది; ఇవన్నీ లెక్కలువేసి చూసుకోండి. Plan అంటే budget మాత్రమే కాదు. 22 కోట్లు రూపాయలు ఆదాయంవస్తోంది; 26 కోట్లు ఖర్చు అవుతోంది; ఆదాయంసరిపోవడంలేదు— ఈ మాత్రం చేయడానికి మంత్రులు ఎందుకు; శాసనసభ ఎందుకు? ఎన్నికలు ఎందుకు? గుమాస్తాలతోనే అంతా చేయించవచ్చును. Plan అంటే budget మాత్రమే కాదు. Budget plus something— ఇదే Plan ఆ something ఏమిటంటే ప్రజలలోనుంచివచ్చే enthusiasm, sacrifice అదే extra budgitary Provision. Plan వేసేటప్పుడు ఏ దేశమయినా ఇదే New deal అనండి; old deal అనండి; రష్యాకాని చైనా కాని ఇండియాకాని మరే దేశమయినా ఆదాయాన్నిబట్టే plan వేస్తారా? ఆదాయాన్ని దాటాలి. అందుకే సంపత్తిదానం, శ్రమదానం, భూదానం అంటూ పెడుతున్నాము. గవర్నమెంటు సమీకరణ చేయవలసింది అంతాచేసి ఎక్కువ ఖర్చు ప్రజలలో dynamism produce చేసి standard of living పెంచడానికి చేసే యత్నం ఇది. ఇంతా చేసి ఎంత? ఇచ్చుకోడం కష్టమే, నాకు తెలుసు. నాకుకూడా 20 ఎకరాల భూమి ఉన్నది. వేసిన ప్రతిపన్ను నా నెత్తిమీద పడుతోంది. పూర్వులు సంపాదించిన ఈనాములు ఉంటే 2 అణాలు ఉండేచోట రు 6 లు చేశారు: దానిపై water tax, water cess increase , ఇవన్నీ కలిపితే ఎంత అవుతుందో అర్థంకావడంలేదు. తూర్పుగోదావరి జిల్లాలో దీనిక్రింద 17 లక్షల రూపాయలు వస్తుంది. ఇంత ఎక్కువ ఏ జిల్లానుంచి రాదు. తరువాత గుంటూరుజిల్లా; గుంటూరునుంచి 5 లక్షలుమాత్రమే వస్తుంది. 12 లక్షలు తేడా రెండింటికి. పొగాకుఅంటారా అది ఎవరికీరాదు; ప్రతిపన్ను మనఇంటికి రావాలంటే ఎట్లా? రాజ్యాంగం చదువుకొనివస్తే మంచిది. పొగాకుమీద ఎవరికి ఇస్తున్నారు?

SRI N. VENKAIAH :— కేంద్ర ప్రభుత్వంకూడా మనకు సంబంధించినదే.

THE HON. SRI K. VENKATA RAO :—ఆఁ మనకు సంబంధించినదే! అత్తగారికి కోడలికి ఉన్న సంబంధమే కేంద్ర ప్రభుత్వానికి మనకు ఉన్నది. కేంద్ర ప్రభుత్వంవారికి వారి బాధలు వారికి ఉన్నాయి. అక్కడ 850 కోట్లు dificit వచ్చి ఎట్లా సర్దుకోవాలా అని ఆలోచిస్తున్నారు. రెండు కోట్లు తెచ్చుకున్నామే అనుకుందాము. అక్కడ dificit 852 కోట్లు అవుతుంది. అన్నగారికి లోపం అయితేనేమి; తమ్ముడికి లోపం అయితేనేమి. దేశం మొత్తం ఒకటిగా చూస్తున్నాము. ఈ పంచవర్ష ప్రణాళికా కాలంలో 850 కోట్లు రూపాయలు అదనపు పన్నులు వేయవలసి యున్నది. కేంద్రం

అయినా, ఆంధ్ర అయినా, తమిళనాడైనా, ఎక్కడయినా వేయవలసి యున్నది. ఇదికాక 1200 కోట్ల రూపాయలు అప్పుతీసుకుని రావలసియున్నది ఇవన్నీ వేసినతరువాత కూడా 400 కోట్ల రూపాయిలకు పన్నులు ఎలా వెయాలో అర్థంకావడంలేదు.

Mr. DEPUTY SPEAKER:—పన్నులు వేయడానికి కారణాలు చెబుతున్నారు.

THE HON. SRI K. VENKATA RAO:—Surcharge వదలివేయడానికి వీలులేదు. అవసరమయితే ఇంకొక 2 కోట్ల రూపాయలకు కూడా పన్నులు వేసి ఆంధ్రరాష్ట్రాన్ని ఇపుడున్న దుస్థితిలోనుంచి ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. ప్రజలకు ఈ కార్యక్రమంమీద పంచవర్ష ప్రణాళికవల్ల వచ్చే అభ్యుదయంమీద నమ్మకం లేకపోతే ఈ ప్రభుత్వాన్ని ఆఫీసులోనుంచి పంపించాలి కాని ముల్లు పుచ్చుకొని మాటిమాటికి పొడుస్తూ 2 అణాలు వేశావు, 4 అణాలు వేశావు అనడం న్యాయం కాదు. ఈ spirit తో మీరు కలవండి. కలిసి ముందుకు త్రోయండి 2 అణాలు, 4 అణాలతో జరగదు. 4 కోట్ల deficit లో 2½ కోట్లు మాత్రమే పూర్తి అయినది. 1½ కోట్లకు ఇంకా పన్ను వేయవలసి యున్నది. ఎక్కడ వేయాలో ఇంకా తెలియదు. ఆ ముక్క అంటే ఒక తగువు. వారు అందరూ మాత్రం ఒక అభిప్రాయంలో ఉన్నారా?

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఉన్నాము.

THE HON. SRI K. VENKATA RAO:—లేరు-కనీసం మీరు చెప్పిన ముక్కలలోనైనా లేరు. మనస్సులలో ఏకాభిప్రాయం ఉన్నదేమో. నేను మనవి చేసేది ఏమిటంటే ఇవన్నీ చిన్న వ్యవహారాలు—ఎంత ఆలోచన లేకుండా ఎంత బాధ పడకుండా ఈ పన్నులు వేశాము? పన్ను ఇచ్చే 25, 15 ఎకరాలు భూమి ఉన్నవాడు ఒక్కడూ మంత్రి వర్గంలో లేడు. కనీసం రెండు వందల ఎకరాలున్న వాడయినా లేడు, గోపాల రెడ్డిగారికి ఎంత ఉన్నదని మీ అభిప్రాయం, ఆయన వాటాకు 170 ఎకరాలు వస్తుంది. అంతా గోదావరి జిల్లా భూమి వంటిది కాదు, కనిగిరి రిజర్వాయరు క్రింద ఉండే భూమి కూడా ఉంటుంది, మేము సరదాకోసం వేయడం లేదు; అవసరంకోసం వేస్తున్నాము; ఎంతో విచారంతో వేస్తున్నాము. పన్ను ఎక్కువగా వేస్తున్నాము అంటున్నారు—సరే, రు 15 లు అమ్మే ధాన్యం బస్తాను నేను రు 25 లుకు అమ్ముకుంటున్నాను. ఎక్కువగా వచ్చిన 10 రూ.లలో 0—8—0 ఇవ్వాలంటే తగువా? పెద్ద arguments చెబుతున్నారు. భేదాభిప్రాయాలు ఉంటే ఎలక్షన్లలో కొట్టుకోవచ్చు. ఇటువంటి వ్యవహారాలు చేయడం

లో ప్రతి పక్షం తోడ్పడాలి. ప్లానుకు సహాయం చేస్తాము; మీరు సహాయం తీసుకోవడం లేదు, అంటున్నారే - ఇదేనా మీరు చేసే సహాయం, ఇచ్చే సహకారం ? ఇటువంటి కార్యక్రమములకు చేయూత ఇచ్చి బలం ఇవ్వాలి, కష్టమే. కష్టాన్ని భరించి కార్యక్రమ నిర్వహణకు తోడ్పడాలని మీకు నచ్చ చెప్పదలచు కొన్నాను. ఈ మహత్తర కార్యక్రమంలో మీ తోడ్పాటును ఇచ్చి ముందుకు నడిపించాలని సభాధ్యక్షుల ద్వారా కోరుతున్నాను.

(At this stage Mr. Speaker resumed the chair)

SRI VAVILALA GOPALA KRISHNAYYA :— అధ్యక్షా, Planning మంత్రిగారు planning అవసరాన్ని చెప్పారు. ప్రతివారికికూడ ఉత్సాహం ఉంది. ఉత్సాహంతో వచ్చేజనంమీద భారం పడేటట్లు పన్ను వేద్దామా? లేకపోయే టట్లయితే దూరంగా కూర్చొని వచ్చిన ఉత్సాహాన్ని అంతా స్వార్థానికి ఉపయో గించు కొనటానికి ప్రయత్నం చేసే వర్గానికి పన్ను వేద్దామా అనేది ఒకటే దీంట్లో ఉండే సమస్య. వారు చెప్పినట్లు ప్లానింగు అనే దాంట్లో ఉండే డబ్బు వాటి అన్నిటికన్నా కూడా, ప్రజలు వేలకు వేలు వచ్చి కార్యాచరణలోకి దిగి, నిర్వహించి ఎప్పుడైతే పాల్గొంటారో అదే ప్లానింగు, తద్వారా వచ్చే psychological effect ను కోరుతున్నటువంటి కోరిక. ఈ వేళచేస్తున్న పనుల యొక్క ఫలితం, ఉత్సాహం వచ్చేటట్లుఉందా ? లేకపోతే ప్రయోజనం మనకు రాదు. ఇచ్చేదిమాత్ర మనం. అనుభవించేది మరొకరు అనే అనుమానంతో జనం ఉన్నారనే విషయం ఆలోచించవలసి ఉంటుంది. ఇప్పుడు ఈ పన్నును గురించి నేను ఇచ్చిన proposition public opinion కు పంపించమని అడుగుతున్నాను. బహుశ public opinion కు కాంగ్రెసు ఎన్నడు భయపడదు. అందువల్ల కాంగ్రెసు ఎందుకు దీనిని ప్రజల opinion కు పంపించకూడదు? వాండ్లంతా ఒప్పుకొంటే వారు వేయవచ్చును. అభ్యంతరం ఉండదు. అందువల్ల ప్రజాభిప్రాయానికి పపించమన్నపుడు మీరు ఎవరూ మొహమాట పడరు భయ పడరు. ప్రజలు మీ వెంట ఉన్నారని మీకు నమ్మకం ఉన్నది. అందరికి నమ్మకం ఉండేటట్లు వాండ్లు చెప్పేటప్పుడు తెలిసిపోతుంది. మీ వెంట ఉన్నారా, మీ taxation కు కూడా వెంట ఉన్నారా అనేది అనుమానం. అది ఆలోచించు కొండి. బహుశ వోటింగు నాటికి మీకు అనుకూలంగా ఉండవచ్చును. గాని మీ taxation కు మాత్రం మీ వెంట లేరు అని గట్టిగా జ్ఞాపకం ఉంచుకోండి. అది ఎగగొట్టడానికి అందరు first అంటున్నారు. ఓటుకు వేరు, taxation భారం మోయుటవేరు. ఆ రెండుకూడా అంగీకరించవలసిందే. ఈ పన్నులను గురించి చెప్పేటప్పుడు $18\frac{3}{4}$ వేస్తున్నారు. ఇదివరకంతా అప్పు వచ్చేసింది. పన్నులు వేయవద్దు, Resettlement

పనికిరాదు అని పెద్ద ఆందోళన జరిగింది. స్వాతంత్ర్యోద్యమ చరిత్ర జ్ఞాపకం పెట్టుకొంటే మనం అందరం వ్యతిరేకించాము దానిని. పన్నులు వేసే పద్ధతి ముఖ్యంగా resettlement పనికిరాదని ఆపివేస్తూ West Godavari, East Godavari, కృష్ణా ఈ మూడింటికి కలిపి రిపోర్టు వచ్చేటప్పటికి దాంట్లో వాండ్లుచెప్పింది resettlement ఆపితే బాగాఉంటుంది Basicగ వెళ్ళవద్దు. ఉన్నటువంటి దానిమీద రూపాయకు ఇంతఅని వేద్దాము. రూపాయకు మూడుఅణాల చొప్పున పన్ను వేస్తే బాగా ఉంటుందని చెప్పాము. ఆరోజున బహుశ రంగాగారు ఆ కారణాన్నే జెయిలుకు వెళ్లారని నా అభిప్రాయం. రాజకీయ ఉద్యమం కారణంకాదు. Taxation సరియైనదికాదు. ఇది అమలు జరుపవద్దని చెప్పినదానికే వారు జెయిలుకు వెళ్లారు. ఈవేళ వారి గ్రూపుకూడా మంత్రివర్గంలో ఉంది. వారుకూడా దానికి అంగీకరిస్తున్నారు. బహుశ వారి economic report అంతాకూడా out-dated అని చెప్పి వదలిపెట్ట వేశారో, లేక పోయినట్లయితే ఈవేళకు కూడా apply అవుతుందని అనుకొంటున్నారో నాకు తెలియదు. తరువాత మార్క్సు బాంక్సు కమిటీ వేశారు. ఆకమిటీ finalగ నిర్ణయించింది ఏమంటే, ఓ చొప్పున ఆపివేస్తే బాగా ఉంటుందేమో, అయినా ఆలోచించుదామన్నారు. చివరకు అప్పుడు interim government 1936వ సంవత్సరంలో ఇది వేయనక్కరలేదని చెప్పి ఆపారు.

Mr. SPEAKER:— We are now in 1956

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అవునండి. దీని origin అప్పటినుంచి ఉందండి. ఆరోజన ఉన్నపద్ధతి కాదు. కాంగ్రెసు గవర్నమెంటు అధికారంలోకి రాగానే మేము ఎన్నడుకూడ వేయమని రద్దుచేసివేశారు. బహుశ Kala Venkatarao గారికి కూడ జ్ఞాపకంఉంది. అందుకనే వారు చెప్పుతున్నారు. తర్వాత resettlement చేయం, enhancement అక్కరలేదు. అంటే దానిఅర్థం మళ్లా వేయము అని. అంతకంటె ఏమీలేదు. నాలుగుఏండ్లు suspend చేశారు. ఇక తరువాత వేయవద్దని త్రోసివేశారు. అటు తర్వాత ఇప్పుడు ఎందుకు ఈ Taxation వేస్తున్నారు. Taxation కు వ్యతిరేకమా అంటే వ్యతిరేకమైతే ఏ State కూడా నడువదు. అది ప్రతివాడు ఒప్పుకొనవలసిందే. అది చాలా elementary principle. కాని ఈవేళ tax ఎవరిమీద వేస్తున్నారు? Surcharge వేశారు. అది వేసినపుడు అది పై వర్గాలకు వేయండి. అంటే వాండ్లకు తక్కువ తగిలేటట్లు ఆలోచించి వేస్తున్నారు. క్రింది వర్గాలమీద ఎక్కువ వేస్తున్నారు. పనిచేయటానికి వచ్చేటప్పుడు ఈ క్రింది వర్గం రావాలి. ఆహారం

వాటిని గురించి మాట్లాడినపుడు, భూసంస్కరణలు జరపనిదే taxation విషయం గాని, ఈ planning గాని ఇవి అన్నికూడ జయప్రదం కావని ప్లానింగు కమిషన్ చెప్పుతున్నది. తరువాత మినిస్టర్సు conference లో discussions జరిగినాయి. పత్రికలలో వచ్చేవి అన్నీ correct కాదంటే నేను ఏమీచెప్పలేను గాని, పత్రికలే ఆధారం కనుక వాటిమీద ఆధారపడి నేను చెప్పుతున్నాను. ఈ పద్ధతిలో ఉన్నప్పుడు ఇంతవరకు మనం భూసంస్కరణల విషయం ఏమన్నా ఆలోచించామా ? లేదు. పేద రైతాంగం ఉంది. వాండ్లయొక్క పంట ఎంతఉన్నదో ఆ పంటమీద మేము ఇంత tax వేసి తీసుకొంటాము అని చెప్పారా ? అక్కడ చెప్పలేదు. లేకపోతే ఇదివరకు ఆదాయం వచ్చింది. ఆ basis మీద ఆలోచిస్తామంటే ముందు రావలసిన డబ్బుకు కావలసినటువంటి accounts తప్పితే, రెండోది లేదంటున్నారు. నేను దానికి ఒప్పుకొంటాను. Planning కు డబ్బు కావలెననేది నేను ఒప్పుకొంటాను, Deficit financing లో మనము అమలు జరుపవలసినది ఒకటి ఉన్నది. Deficit financing లో ఎవరు లాభం పొందుతూ ఉన్నారు ? ఈవేళ వ్యక్తులు పొందుతున్నారు. అందువల్ల దానియొక్క ప్రయోజనం క్షేమం అంతా ప్రజలు చూస్తున్నారు. చాకిరి అంతా ప్రజలు చేస్తున్నారు. ఆదాయం అంతా సమకూడుతున్నది. కాని accumulate చేసుకొనేటప్పటికి, ఈవేళ basical గ ఉండే పద్ధతుల వల్ల వ్యక్తులు ఏమో ఆకట్టుకొంటున్నారు. ఈ ఆకట్టుకొన్నందువల్ల deficit financing ఇవతల పెరుగుతున్నది. అవతల వాండ్ల స్వంత లాభాలు పెరుగుతున్నవి. స్వంత లాభాలు ఎప్పుడైతే పెరిగిపోతున్నాయో ఇవతల ధాన్యం ధరలు పెరిగి జనమంతా అవస్థపడటం జరిగింది. Middle Class అంతా అవస్థపడుతున్నది. క్రింది Class ఏమన్నా relief లేకుండా పోతున్నది. మళ్లీ taxation అంటున్నారు. అందువల్ల deficit financing ఎదుర్కొనడానికి మరొక మార్గం ఉందా లేదా ? ఉన్నది. నా అభిప్రాయం ఏమంటే గవర్నమెంటు వేస్తున్నటువంటి taxes బాగా ఉన్నవాండ్లమీద వేయండి. ఎంత వేస్తామంటారో చెప్పండి. మేము ఏదైనా amendment పెట్టితే......

THE HON. SRI K. VENKATA RAO :— 100 కి 86 గురు 10 రూపాయలకు తక్కువపన్ను చెల్లించేవాండ్లు ఉన్నారు. ఇంకా 13·1% మంది 100 రూపాయలు పన్ను చెల్లించేవాండ్లు పై చేతిలో ఉన్నారు. 13·1% మీద 100 రూపాయలు చెల్లించేవాడిమీద ఎంతపన్ను వేస్తారు. వేసినదానివల్ల మీ deficit finance 12 వందల కోట్ల రూపాయలు ఎక్కడనుంచి వస్తుంది ?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— Deficit finance 12 వందల కోట్ల రూపాయలు వాండ్లదగ్గరనుంచి వస్తుందా ? అందువల్ల మనకు

ఉండేది backward economy. ఆ backward economy మీద ఇంకా కూడ మనం enhance చేయడం మొదలుపెట్టితే, ఇక మొయ్యలేనివాడి నడుము విరిగిపోవడం తప్పితే లాభంలేదనేటటువంటి స్థితికి వస్తున్నదనేది అగపడుతున్నది. ఉన్నదంతా కూడా తక్కువవాండ్లే చెల్లిస్తున్నారు. అని మీరు చెప్పుతున్నారు. తక్కువ పన్ను చెల్లించేవాండ్లమీదనా ఇంకా వేస్తామని మీరు అంటున్నారు? వేస్తే న్యాయమా అని అడుగుతున్నాను. దానికి ఏమన్నా జవాబు రావలసినటువంటి అవసరం ఉంది. Deficit financing వచ్చినపుడు ఊరికే పన్నులు వేసేస్తే చాలదు. పన్నులు వేసినపుడు దానికి కావలసినటువంటి మార్పులు ఏమి తీసుకొనివస్తారో చెప్పండి. ఈ వేళ జరిగే పనులకు డబ్బు లేదంటున్నారే? ఈనాడు మొయ్యలేని జనంమీద వేయకపోతే మొయ్యగలిగినవాండ్లు చాల few ఉన్నారు. వాండ్లవల్ల వచ్చే return చాల తక్కువ. మనం ఏమిచేస్తామంటారు. Basic గ వెళ్ళుదాము. Taxation మీద పూర్తి రాష్ట్రీ వ్యవస్థమీద సంబంధించి, taxation అంతా కూడా ఏ విధంగా మారిస్తే బాగా ఉంటుందో ఆలోచిద్దాం. అందువల్ల నేనుచెప్పేది ఏమంటే ఇది ఈ వేళ settle చేయమంటున్నాను. ఎప్పటికప్పుడు వచ్చినప్పుడు ఏమన్నా ఇది పూర్తిగా settle చేసివేయండి. ఇది accept చేయండి, తరువాత basical గ ఆలోచిస్తాం అంటారు. అన్ని అయిపోయిన తర్వాత ఇక basical గ ఆలోచించేది ఏమి ఉంది? మూడుకోట్ల రూపాయలు పూర్తిచేసి, మిగతా కోటి రూపాయలు పూర్తి చేసివేసి, నాలుగుకోట్లు పూర్తిఅయిన తర్వాత ఇక దానిసంగతి మనం ఆలోచించవలసిన అవసరంలేదు. సంవత్సరానికి 12 కోట్ల రూపాయలు చాలునని నేను మనవి చేస్తున్నాను. మీరు ఇందాక చెప్పింది ఏమంటే revenue బడ్జెటులో 4 కోట్ల రూపాయలు deficit ఉంది. Revenue account లో ఉన్నదానిని సరిచేసుకోడానికి ఇది మేము పూర్తిచేస్తున్నాము అంటున్నారు. Revenue deficit పూర్తిఅయ్యేటప్పటికల్లా, capital accounts సంగతి తర్వాత చూస్తాం. Centre దగ్గర నుంచో మరి ఎక్కడ నుంచో చూదాం అని మళ్లీ మీరే అంటారు.

SRI V. KURMAYYA :— అధ్యక్షా, మంత్రిగారు తెచ్చిన బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. అదివరకు Communist లు అంతా ఏదో development చేయలేదు. అదిలేదు. ఇదిలేదు. భాగ్యవంతులమీద పన్నులు వేయటంలేదు అని ఏవేవో వెంకటేశ్వరరావుగారు చెప్పారు. పన్నులు వేస్తుంటే ఇక్కడ వద్దంటున్నారు. వాండ్లు కేవలం పార్టీ propaganda కొరకే చెప్పుతున్నారేగాని నిజంగా హృదయపూర్వకంగా దేశ పరిపాలన చక్కగా జరగాలి, డబ్బు లేకుంటే జరుగదు అనే భావంతో వారు చెప్పడంలేదు. ఇందాక కళా వెంకట్రావుగారు సమాధానం చెప్పుతూ, మీరు వెళ్ళి election కోసం

Sri V. Kurmayya] [27th September 1956

గోపాలరెడ్డిగారు పన్ను వేశారని propaganda చేయండి అంటున్నారు. నిజమే. పేదవాండ్లను రక్షించాలి. దేశంలో ఉండేవాండ్లందరికి తిండి కలుగజేయాలి అనే ఉద్దేశం నిజం అయినట్లయితే ఇక్కడ landlords మీద శిస్తు పడుతుంది. భూమి లేనివాడిమీద పడదు. ఏదో deficit వస్తుందని కోటిన్నర రూపాయలకు పైగా ప్రభుత్వానికి ఇరిగేషన్ resources బాగుచేయడానికి ఎక్కువగా water supply చేసి రైతులు సేద్యం చేయడానికి వీలుగా ఉండేటట్లు చేయడానికి ఏవో చిన్న పన్నులు వేస్తుంటే, వాండ్లు వద్దని చెప్పుతున్నారు. ఈ పన్ను నిజంగా ఇంకా ఎక్కువగా వేయవలెనని నాయొక్క భావం. ఏ ప్రభుత్వానికికూడ పన్నులు లేకుండా పరిపాలన జరుగదు. గోపాలరెడ్డిగారు ఇంకా moderate గ ఉండడంవల్ల ఆయన ఏదో ఇంకా ప్రజలలో అసంతృప్తి లేకుండా నిమ్మళంగా క్రమేణ ఈ 4 కోట్ల రూపాయల deficit బడ్జెటును పూర్తి చేసుకొనే భావంతో జాగ్రత్తగ పట్టుకొని వస్తున్నారు. ఆయన finance minister గ ఉండి చాల కట్టుదిట్టంతోటి చేస్తున్నారు అని మనస్ఫూర్తితో చెప్పుతున్నాను. ఈ తెచ్చిన water tax, 100 కి 25% dry land మీదకూడ వేయడం చాల మంచిది ఏ రైతుకూడబాధ పడడు. నేనుకూడ రైతునే. నేను కూలివాడినని చెప్పుకోవడంలేదు. నాకుకూడ 5 ఎకరములు భూమి ఉన్నది. నేనుకూడ దీనిలో భాగం ఇస్తున్నాను. అందువల్ల రైతుకు నేను చెప్పేది ఏమంటే ఈ 25% increase వల్ల ఎవరుకూడ బాధపడరు. బస్తా 4 రూపాయలు ఖరీదు ఉన్నప్పుడు వేసిన పన్ను ఇది. ఇప్పుడు బస్తా 25 రూపాయలకు అమ్ముకొంటున్నాము. అందువల్ల ఏ రైతుకూడ దీనిని బాధగ ఎంచడు అని రైతుల తరఫున హామీ ఇస్తున్నాను. ఓట్లకొరకు అంటూరా? ఓట్ల కొరకు ఈమాటలు శాసనసభలో చెప్పితే, ఎవరు మోసపోరు. ప్రతివాడు పత్రికలు చదువుతున్నాడు. రైతు శిస్తు ఇవ్వనిదే పరిపాలన సక్రమంగా జరుగదు. నీటి వనరులు కావలెనని కోరుతున్నారు.

గోపాలకృష్ణయ్యగారు కూడా ఏదో progressive గా వెయ్యకుండా Income-Tax గా వెయ్యకుండా దీనిమీద వెయ్యటం చాలా సబబు గాదంటున్నారు. నిజంగా ఆ Party వారు ఏ ఉద్దేశంతో అంటే ఓట్ల కొరకు అనే దృష్టితో చెబుతున్నారు. నిజముగ ఈ cheap propaganda వల్ల ఓట్లు వచ్చేదేమీ లేదు. నిజంగా రైతుకుటుంబాలకు చేరినవారే మంత్రులు కూడా. చంద్రమౌళిగారు తీసుకొచ్చారంటున్నారు ఒక వర్గం. ఈ రైతు వర్గం బాధలు తెలుసు గాని ఒక వర్గం అంటే చిన్న వర్గం. ఈ భూములు ఉన్నట్టివారు కూడా నూటికి పదిహేడు కన్న ఎక్కువ మంది లేనట్లు మన లెక్కలను బట్టి తెలుస్తున్నది. ఇంకొక వర్గంవారు అక్కడ ఒక Tax వెయ్యడం దీనిని తీసుకొని వచ్చి Development పనులకి Com-

Sri V. Kurmayya ] [ 27th September 196

munity Project లకీ National Extention Schemes కీ హరిజనోద్ధరణకీ Backward classes కు Scholarship లకీ ఇవన్నిటికీ కూడా ఈ రోజు మనం సహాయం చేస్తామంటే డబ్బులేదు అక్కడ Deficit ఎప్పుడైతే పూర్తిచేసుకుంటామో వీళ్ళ కంతా బాగా విరివిగా డబ్బు ఇచ్చి ఈ Backward classes ను, హరిజనులను ఇంకా బీదవాళ్ళను విరివిగా తీసుకోవడానికి సావకాశంగా ఉంది కాబట్టి నేను ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తూ ఇంకా మిగిలిన Deficit ను కూడా పూర్తి చేసుకోవటానికి తగిన ఆలోచనలు చేసి ఆ విధంగా చట్టాలు తీసుకొస్తే మేము అంతా బలపరుస్తాం. దీంట్లో ఎవడూ కూడా బలపరచనివాడు లేడు. నేను మంత్రివర్గాన్ని ఈ చట్టం తెచ్చినందులకు congratulate చేస్తు బలపరుస్తున్నాను.

SRI P. SREERAMULU :—అధ్యక్షా! ఏదో మాట్లాడుదామని అనుకొంటూవుంటే గౌరవనీయులు కళా వెంకటరావుగారు చేసినటువంటి Dynamic Speech వల్ల ముందు పోయేటటువంటివాళ్ళను వారు చెప్పినట్లుగానే కాళ్ళు వెనక్కు లాగినట్లున్నది. ఇక్కడ ఈ బిల్లును తప్పకుండా సమర్థించవలసిందే. కారణం ఏమిటంటే ఎప్పుడో ఏనాడో సర్పాటు అయినటువంటి ఈ నీటితీరువలు ఈనాడు ఎన్నోవిధాల అభివృద్ధికరంగా వచ్చినట్టి పథకాలు అమలులోకి వచ్చినటువంటి ఈ సమయంలో అదే పాత రేటులను అనుసరించి పాతపన్నులనే చెల్లిస్తూ ఎక్కువ సౌకర్యాలను పొందటం కూడా నిజంగా అక్రమమే. అందువల్ల ఈనాడు ఉన్నటువంటి పరిస్థితుల దృష్ట్యా రూపాయికు మూడు అణాలు చొప్పున విధించినటువంటి అదనపు పన్నులను తప్పకుండా రైతులు చెల్లింపవలసిన బాధ్యత రైతులోకం మీద ఉన్నది. చెల్లించాలని ప్రోత్సాహం పరచుట ప్రజా ప్రతినిధులపై కూడా ఉన్నది. అయితే ఈ విషయంలో మాత్రము కొన్నిచోట్ల ఒక రకంగా ఉన్నది. మఱికొన్నిచోట్ల ఇంకా ఎక్కువగా ఉన్నది. వాటి అన్నిటినీకూడా సమానమైన స్థాయిలోకి తీసుకొని రావటానికి ప్రభుత్వం ఈ నీటితీరువల్ని ఇప్పుడు ఒక రకంగా పెంచే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకొచ్చారు. ఈ విషయంలో Socialistic Pattern వ్యవస్థను అమలులోకి తీసుకొచ్చినందులకు ప్రభుత్వాన్ని అభినందించుచున్నాను. అయితే మరొక్క విషయాన్ని కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావలసియున్నది. ముఖ్యంగా ఈ నీటితీరువ, ఈ నీటిని Government supply చేసేటటువంటి విషయాల సందర్భములో దానిని వాడుకునే రైతులు ఈ వాడకంవల్ల ఏ ఏ పంటలను పండిస్తున్నారో ఆ పంటలమీద వచ్చే ఆదాయాన్ని ఆ పంటలకు ఉన్నటువంటి ధరలను అన్నిటినీ కూడా అన్ని సమయాల్లో కూడా స్థిరీకరణ చేసేటటువంటి విధానాన్ని ఏర్పాటులను ప్రభుత్వము తప్పకుండా గుర్తించాలి. నిజంగా

ధరలు పడిపోయాయి అని ఆందోళన చేసినప్పుడు ఈనాడు ఉన్నటువంటి ఈ నీటి supply తో పండుతున్నటువంటి ధాన్యానికిమాత్రం ఇప్పుడు రైతుకు ఉత్పత్తిచేసే వ్యవసాయ ధరలకు గిట్టుబాటు అయ్యేధర ఉన్నమాట వాస్తవమే. అయితే ఈ నీటి వనరుతో కేవలం ధాన్యం ఒకటి మాత్రమే పండటం లేదని ప్రభుత్వదృష్టికి తీసుకొనిరావలసి యున్నది. దీనితోబాటు వాణిజ్య పంటలున్నాయి. పసుపు ఉన్నది, చెఱకున్నది, ఉల్లి ఉన్నది, అల్లం ఉన్నది. ఇటువంటి అనేక విధములైన పంటలు ఈ నీటి supply తో పండవలసిన అవసరం ఉన్నది. ఈ నీటి supply తో పండే పంటలకు ఈనాటికి కూడా ఏప ప్రాంతంలో ఎప్పుడెప్పుడు పైరులు వేసినప్పటికి వాటన్నిటికి రైతులకు ధరలు స్థిరీకరణ చేయవలసిన బాధ్యతను, అటువంటి సలహాలను, అటువంటి ప్రయత్నాలను అటువంటి ఆందోళనను కేంద్రప్రభుత్వ దృష్టికికూడా తీసుకొనివెళ్ళి అన్ని విషయాలలో, అన్ని సందర్భాలలో, అన్నిప్రాంతాలలో కూడా పండే ఈ పంటలకు ఒక విధమైనటువంటి ధరల స్థిరీకరణ ఏర్పాటు చేయవలసిన బాధ్యత, అవసరము ప్రభుత్వముపైన కూడా ఉన్నది. ఉదాహరణకు ఒక్కవిషయము చెబుతాను. మా తెనాలి తాలూకాలో వాణిజ్యపంట, చెఱకు, పసుపు ఉన్నవి. నాలుగు వందల రూపాయలు పుట్టిఅమ్మిన పసుపు ఈనాడు దాదాపుగా సంవత్సరంన్నర నుంచీ కూడా నూటముఫ్పై రూపాయలలోకి దిగింది. ఈ 130 లోకి దిగినప్పుడు 400 రూపాయల ధర ఉండినప్పుడు ఏవిధమైనటువంటి పెట్టుబడిని రైతులు పెట్టుతున్నారో ఆవిధమైన ఖర్చులు, ఎరువులకుగాని, పరికరాలకుగాని ఏవిధంగా ఖర్చులు పెట్టుతున్నాడో ఆదేఖర్చు ఈనాడు కూడా ఈ వ్యవసాయదారుడు భరించవలసి వస్తుంది. ఇలా భరించవలసివచ్చినపుడు కేవలం నీటితీరువలను పెంచినంత మాత్రాన రైతులు ఎంత high level లో వెంకటరావుగారు చేసిన ఉపన్యాసాన్ని అనుసరించి చెప్పినప్పటికి బాధ్యత మనమీద ఉన్నప్పటికీ కూడా దానితో పాటు ఈ ధరల స్థిరీకరణకుగాని లేక రైతులకు సానుభూతి చూపించవలసిన అవసరంకూడా ప్రభుత్వంమీద ఉన్నదిఅని నేను వారిదృష్టికి తీసుకొని వచ్చినందులకు క్షమించ కోరుతున్నాను. అదికాకుండా ఇంకొక విషయం. రామకృష్ణరాజుగారు చెప్పారు ఎక్కడో Capital works మీద ఎన్నోలక్షలు, కోట్లు ఖర్చుపెడుతున్నారని వాటికిఅయ్యే ఖర్చు వడ్డీ గిట్టటంలేదనో లేకపోతే వాటికిపెట్టిన పెట్టుబడికి కావలసినటువంటి ఈ ధనవ్యయానికి అన్నిజిల్లాలకు దానివల్ల ఉపయోగాలు పొందని జిల్లాలతోకూడా మేము భరించడం అన్యాయమని అలాఅయితే ఏ ప్రాజెక్టుపైనా ఏ మండలంలో ఎక్కడ ఏప్రాంతంలో ఎంతడబ్బు ఖర్చుపెడుతున్నారో ఆ వచ్చేటటువంటి ఆదాయాన్ని అక్కడఉండే అవసరాలకోసమే ఖర్చుపెట్టడం అనేది సమంజసంగా ఉండదని నేను వారికి మనవి చేస్తున్నాను.

SRI B. RATHNASABHAPATHI:—అధ్యక్షా, ఈబిల్లుపైజరిగినచర్చలో మాట్లాడుతూ "మన దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచడానికి ఎక్కువ ప్రాజెక్టులను కట్టి, ఆ ఖర్చులనన్నింటినీ భరించడానికి ఈ బిల్లు ఉద్దేశ పడినట్లుగానూ, ఈ ఆశయాన్ని సాధించుటకు మనం కృషి చేయాలి" అని గౌ॥ కళా వెంకట్రావు గారు చెప్పారు. మన దేశమునకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దీనిని గురించి చెబుతునేవున్నారు. 1947 వ సం॥ లో పండిట్ జవాహర్లాల్ నెహ్రూగారు ప్రధాన మంత్రి అయినతరువాత "2, 3 సంవత్సరాలలో ఆహార సమస్యను తీర్చబోతున్నాము; మనకవసరమైన ఉత్పత్తిని సాధిస్తాము, ఇక విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరం ఉండదు" అని చెప్పారు. తరువాత Planning Commission ఏర్పడిన తరువాత 1956 సం॥ కి ఎంత ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసినట్లయితే కొరత తీరిపోతుంది అని ఆలోచించి లెఖ్ఖలు తయారు చేశారు, 75 మిలియను టన్నుల ఆహారధాన్యాన్ని ఉత్పత్తిచేయగలిగినట్లయితే ఈసమస్యను పూర్తిగా పరిష్కరించ గల్గుతామని లెఖ్ఖలు తయారు చేశారు. అయితే ఈనాడు మన ఉత్పత్తి ఎంత పెరిగింది? ఎంత ఖర్చు అయింది? ప్రథమ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయంకొరకు ఎక్కువ ఖర్చు పెట్టారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోకంటే మొదటి పంచవర్ష ప్రణాళికలోనే ఎక్కువ ఖర్చుపెట్టి ప్రాజెక్టులను కట్టడానికి ప్రయత్నం చేశారు. ఇంతకూ ఉత్పత్తి 64 మిలియనుల టన్నుల మాత్రమే పెరిగింది. ఇప్పటికింకా సుమారు 11 మిలియనుల టన్నుల కొరత వుంది. ఇందువల్ల యింకా దిగుమతి చేసుకోవలసివస్తోంది. ఇందుకుగల కారణమేమి ? ఇదే పరిస్థితిలో వున్న యితర దేశాలు వాటి సమస్యలను ఏవిధంగా పరిష్కారం చేసుకోగల్గాయి. ఎంతడబ్బు ఖర్చుపెట్టారు ? ఏవిధంగా ఆహారసమస్యను పరిష్కరించుటకూ, ఎక్కువ లాభాన్ని పొందుటకూ ప్రయత్నంచేశారు ? అన్న విషయాలు తెలుసుకొని మనం అట్లా చేశామా ? లేదా అని ప్రశ్నించుకోవాలి.

చైనాకు మనకంటే ఆలస్యంగా స్వాతంత్రం వచ్చింది. అక్కడ కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చినది. వారు ఏ పద్ధతి నవలంబించి అభివృద్ధిని సాధించారో మనం గమనించాలి. అక్కడ వ్యవసాయం విషయంలో ఏవిధంగా అభివృద్ధిని సాధించారో తెసుసుకునేందుకు పార్లమెంటునుంచి ఈ మధ్యనే ఒక delegation వెళ్లింది. పూర్తిగా విచారణచేసి వారు లెక్కలు యిచ్చారు. వారు ఎట్టి ప్రాజెక్టులకు priority యిచ్చారో, ఏవిధంగా వారు అభివృద్ధిని సాధించారో, వాటిలో మన ప్రభుత్వంచేసిన కృషి పోల్చి చూసుకున్నట్లయితే చాలా తేడా వుంది. మన ప్రభుత్వం యింత కాలంనుండీ చేసిన కృషి సక్రమంగా వుందా లేక లోపభూయిష్టంగావుందా అని ఆలోచించినట్లయితే సక్రమ పద్ధతుల నవలంబించలేదని

తెలుస్తోంది. ఉత్పత్తిని పెంచడానికి తగువిధంగా చేయలేదు. చైనాలో 2,000 కోట్ల రూ॥లు వ్యవసాయంపై ఖర్చుపెట్టినట్లు వారు యిచ్చిన report ప్రకారం తెలుస్తున్నది. 2,000 కోట్ల రూ॥లలో నూటికి 80 రూ॥లు మైనర్ యిరిగేషన్ పైన వెంటనే 5, 6 మాసాలలో benefit వచ్చే ప్రాజెక్టులకు ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. అందువల్ల వాళ్లు వేసుకున్న అంచనాకంటే 120% ఎక్కువ ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయగలిగారు. మన దేశంలో అటువంటి పథకాలు తయారు చేయకుండా unplanned గా, కేవలం రాజకీయాలకు ప్రాధాన్యం యిస్తూ కార్యక్రమాన్ని సాగిస్తున్నారు. పెద్ద ప్రాజెక్టులు గాని, మధ్యతరగతి ప్రాజెక్టులను గాని కట్టడానికి unplanned గా తయారుచేస్తున్నారు.

అందువల్లనే ఆహారధాన్యాలను అనుకొన్నంతగా ఉత్పత్తిచేయలేకపోయాం. ఇప్పటికింకా 11 మిలియనులటన్నుల ఆహారపదార్థాల కొరత ఏర్పడినది. అభివృద్ధి కొరకు పన్నులు వేస్తున్నారు. కాని మనం చేస్తున్న కృషిని బట్టి ఆహార కొరతను తీర్చలేకపోతామని ఋజువు అగుచున్నది. ఇప్పుడు ఈ బిల్లు తీసుకురావడం అనవసరం. దీనివల్ల రైతులకు చాలా బాధ కల్గుతోంది. ఇదివరకు చాలా బిల్లులు వచ్చాయి. చాలామంది మిత్రులు వాటిని విమర్శించారు. ఈ బిల్లు registered ayacut కు సంబంధించినది. ఈ registered ayacut అంతా కూడా minor irrigation sources క్రిందనే వున్నాయి. కాని పెద్ద ప్రాజెక్టుల క్రింద లేవు. పెద్దపెద్ద ప్రాజెక్టులన్నింటినీ యిప్పుడే కట్టడానికి పూనుకుంటున్నారు. ఇవన్నీ registered ayacut కావడంలేదు. ఇకముందు registered ayacut గా మారుతాయేమో. అంతవరకు ఈ బిల్లు అన్వయించదు. ఈ బిల్లు minor project ల క్రింద వున్న భూములకు మాత్రమే వర్తిస్తుంది.

Mr. SPEAKER :— I think you are not correct.

SRI B. RATHNASABHAPATHI :— ఇదివరకటినుంచీ ఈఅసెంబ్లీలో అనేకమంది కాంగ్రెసు సభ్యులు కొన్ని బిల్లులు కావాలని కోరినారు. ఇప్పుడు ఆ బిల్లులను వేటినీ తీసుకురాకుండా ప్రత్యేకించి పన్నులను ఎక్కువ చేయడానికి బిల్లును తీసుకురావడం అన్యాయమని మనవి చేస్తున్నాను. అందువల్లనే దీనిని postpone చేయాలని కోరుతున్నాను.

కాంగ్రెసుసభ్యులైన బసివిరెడ్డిగారు "spring channels క్రిందవున్న భూములకు water rate exempt చేయుటకు ఒక బిల్లును తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. Opposition Party వారు చెప్పినట్లు చేయకపోయినా కనీసం కాంగ్రెసు సభ్యులు కోరినవైనా చేయుటలేదు. కాంగ్రెసువారు అట్లు కోరుటకు ప్రత్యేకమైన

కారణం వుంది. కాల్వలు చెడిపోతే వాటిని మరమ్మతు చేయించవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదు. అది కుడిమరమ్మతుక్రింద వస్తుంది కనుక ప్రజలే చేసుకోవాలి. ప్రజలు ఎన్ని కష్టాలు పడినప్పటికీ వారే చేసుకోవాలి. ప్రజోపకరమైన బిల్లులను తీసుకువస్తే అర్థంవుంది.

ప్రతి పనికీకూడా ప్రజా సహకారం కావాలంటారు. తగిన పరిస్థితులు కల్పించినతరువాత ప్రజా సహకారం కావాలని కోరితే లభిస్తుంది. ఊరికే ఉపన్యాసాలవల్ల ప్రజా సహకారం లభించదు. ప్రాజెక్టులను నిర్మించుటకు డబ్బు అవసరం కనుక ఎక్కువ పన్నులు వేస్తున్నారు. ఈవిషయం చాలామంది సభ్యులు చెప్పారు. ఎక్కువ పన్నులను చెల్లిస్తున్న రైతులకు direct గా ఏమైనా లాభం కల్గుతుందా? రైతులకు ఈ ప్రాజెక్టులు కట్టినందువల్ల లాభం వుంటుందా అనే విషయంకూడా ఆలోచించాలి. నాకు తెలిసినంతవరకు ఎక్కువపన్నులు చెల్లిస్తున్న రైతులకూ, ఈ కట్టబోయే ప్రాజెక్టులకూ ఎట్లాంటిసంబంధమూ లేదు. ప్రాజెక్టుల క్రింద భూమి registered ayacut కాకపోతే వాటిపైన పన్ను పడదు. కొద్దిగా ఖర్చు పెట్టినందువల్ల లాభం లేకపోగా పన్నులను ఎక్కువగా కట్టవలసి వస్తోంది. ఈవిషయాలన్నింటినీ ప్రభుత్వంవారు ఆలోచించాలి. కొంతకాలం నందికొండవంటి ప్రాజెక్టులను నిర్మించడం అత్యంత ముఖ్యం. Immediate benefit యిచ్చేవి మైనర్ యిర్రిగేషన్ ప్రాజెక్టులేకాబట్టి వాటినిగురించి ఆలోచించడం అవసరమని మనవి చేస్తూ ఈ బిల్లును post pone చేయవలసినదిగా కోరుతూ నేను విరమిస్తున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI.—అధ్యక్షా మహాశయా! ఈ బిల్లుపైనే సభ్యులు చాలామంది మాట్లాడారు. చాలా తర్జన భర్జనలు చేశారు. ఈ subject కు సంబంధంలేని విషయాలను చాలామంది మాట్లాడారు, దానికి సంబంధం ఉన్న విషయాలను చాలా తక్కువమందిమాత్రమే మాట్లాడారు. Wet lands పైన dry land పై విధించే రేటుకంటె (20%) అంటే 100 కి 0-3-0 పన్ను ఎక్కువ చేయాలని ఈ బిల్లులోని విషయం. అసలు పన్నులు ఎందుకు వేయాలి? అనే ప్రశ్న కాదు. పన్నులు వేయాలి. కాని యింకొకరకంగా విధించాలి అని కొందరన్నారు. సభ్యులు confused గా మాట్లాడినప్పటికిన్నీ ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం కావాలనేదానికి అందరూ ఒప్పుకుంటారను కొంటాను. ఆదాయాన్ని రాబట్టడానికి అనేక మార్గాలుండవచ్చు. ఇప్పుడు dry land ప్రాంతాలలోనివారే దీనిని oppose చేస్తూ మాట్లాడారు. ఇందాక కళా వెంకట్రావుగారు చెప్పినట్లుగా పన్నులు wet land పై మాత్రమే అనేది

జ్ఞాపకం పెట్టుకోవాలి. కృష్ణా, గోదావరి జిల్లాలలో ఎక్కువగా డబ్బు వస్తుందని వెంకటేశ్వర్లుగారు చెప్పారు. "అక్కడే మళ్లీ పన్నులు వేస్తున్నారు. నా area కు అసలు రానేరాదు" అని వాదనలు చేస్తే ప్రయోజనం లేదు. ఈ వాదనలన్నీ సభ్యులే చేసి ప్రభుత్వంపని తగ్గిస్తున్నారు. "పెద్దపెద్ద ప్రాజెక్టులను నిర్మించడం మానెయ్యాలి మైనర్ వ్యవహారాలుమాత్రమే చేయా" అని రత్నసభాపతిగారు అన్నారు.

రత్నసభాపతిగారు ఒకమాట చెప్పారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు మానివేయండి, చిన్న చిన్న minor irrigation పనులు చూడండి అని. Minor irrigation పనులుచూడవద్దని నేను అనను. నేను కూడా వారికిమల్లే minor irrigation పనుల మీదఅభిమానం కలవాణ్ణియితే Major irrigation పనులు బొత్తిగా చూడవద్దని వారిఉద్దేశ్యంకాదు. అయితే ఇప్పుడు మన Andhra State లో ఇదివరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ప్రారంభించినటువంటి తుంగభద్ర ప్రాజెక్టు క్రొత్తగా తెచ్చుకొన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టును మొదలుపెట్టాలని అనుకొన్నాము. ఇంతకన్న పెద్దగా ఏమి మొదలు పెట్టడంలేదు. అయితే ప్రభుత్వం ఇంతవరకు Well subsidies కు అని, పాడుబడినటువంటి incomplete చెరువుల మరమ్మతుల కని చాల డబ్బు ఖర్చు పెట్టిందన్న సంగతి రత్నసభాపతిగారు మర్చిపోకూడదు. Minor irrigation పనులు neglect చేస్తున్నారన్నారు. అంటే వారు అనుకొన్నంత speed తో జరగడంలేదని, వారనుకొన్నంత ఎక్కువడబ్బు ఖర్చు పెట్టలేదని నేను ఒప్పుకొంటాను. ఒక్కనాటితో జరిగిపోవాలంటే సాధ్యమయ్యేది కాదు. విప్లవం మీద వారికెంత అభిమానం ఉన్నా ఆ విప్లవానికికూడా కొన్ని హద్దులు ఉన్నాయని నేను వారికి మనవిచేస్తున్నాను. గౌరవనీయ సభ్యులకు ఉజ్జాయింపుగా కొన్ని అంకెలు చెపుతాను. ఇది కరెక్టు అని అనుకోవద్దు. ఈ పన్నులవల్ల శ్రీకాకుళం జిల్లావారిమీద ఏమి పడదు. విశాఖ పట్టణంవారి మీద ఏమి పడదు. తూర్పు గోదావరి రు. 2,92,000 పైచిలుకు చేస్తుంది.

| | |
|---|---|
| పశ్చిమ గోదావరి | రు 3,23,974 |
| కృష్ణా | 28,000 |
| గుంటూరు | 2,23,125 |
| నెల్లూరు | 33,637 |
| కడప | nil |
| కర్నూలు | 3,224 |
| అనంతపూర్ | nil |
| చిత్తూరు | nil |

Sri K. Chandramouli ] [ 25th September 1956

అందువల్ల ఈ బిల్లును oppose చేయకుండా ఆమోదించవలసిన బాధ్యత అందరిమీద ఉన్నది. Clause వారీగా వచ్చినపుడు రంగనాథ మొదలియార్ గారు river అంటే ఏమిటి? అని, ఇంకా ఎవో కొన్ని సందేహాలు తీసుకువచ్చారు. అవి clause వారీగా తెలియచేయాలి, ఇప్పుడు ఇవ్వడానికి వీలులేదు. Wording లోనో, definitions లోనో కొంచెము తేడాఉంటే advocates పెద్దవారుగనుక ఆలోచించి సవరణ చేయాల్సిఉంటే నేను వాటికేమి అభ్యంతరం చెప్పను.

ఇప్పుడు రూపాయికి 3 అణాల పన్ను వేస్తున్నాము. Deficit budget ఉన్నదని అందరు ఒప్పుకొంటున్నారు. పంచవర్ష ప్రణాళికలో ప్రతిచోట ఏదో ఒక పని జరగాలి అని అందరు ఒప్పుకొంటున్నారు. ఈ రెంటికి ఏదో ఒక రూపాన డబ్బు కావాలి. అంతాకలిపి ఇప్పుడు వచ్చేది 12 లక్షలు. వారనుకొన్నట్లు 48 లక్షలు, 96 లక్షలు కాదు. Confused గా లేనిపోని అంకెలు వేసుకొని అపోహపడినా, ఆ కమిటీవారు ఇట్లా చెప్పారు. ఈ కమిటీవారు ఇన్ని estimates వేశారు అనుకొన్నా, వావిలాల గోపాలకృష్ణయ్యగారు పాతపురాణాలు త్రవ్వినా ప్రయోజనం లేదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో deficit పూర్తిచేయడానికి, ఇంకొక అడుగైన ముందుకువేసే అవకాశం కలుగజేయడానికి ఈ డబ్బు కావాలనుకొన్నాను. ఈ బిల్లుమీద ఇంకా తర్జనభర్జనలు చేయకుండా తొందరగా ఒప్పుకోవలసిందని కోరుతున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Sir, I beg leave of the House to withdraw my amendment.

The amendment was, by leave of the House, withdrawn.

Mr. SPEAKER :—The question is :

"That the Andhra Land Revenue (Additional Wet Assessment) Bill 1956, be taken into consideration."

The motion was carried.

*Clause 3*

Mr. SPEAKER :—The motion is :

"That clause 3 do stand part of the Bill."

SRI S. VEMAYYA :—Mr. Speaker, Sir, I move :

"After the word 'assessment' in line 7 of clause 3 insert the following :

'To an extent of Rs. 50/- and above'."

27th September 1956]

Mr. SPEAKER :—This can be by way of a proviso, 'provided that persons who pay less than Rs. 50/- assessment shall be exempt' or in some such form

SRI M. NAGI REDDI :—Mr. Speaker, Sir, I move:

"In line 8 of clause 3, for the words 'eighteen and three-fourths per cent' substitute the words 'nine and three eighths per cent'."

Mr. SPEAKER :—I am putting the amendment of Sri M. Nagi Reddi to the vote of the House.

The Question is:

"In line 8 of clause 3, for the words 'eighteen and three-fourths per cent', substitute the words 'nine and three-eighths per cent'."

The amendment was lost.

SRI B. RATHNASABHAPATHI :—Sir, I move:

"For the words 'at the rate of eighteen and three-fourths' in clause 3, substitute the words 'at the rate of twelve and a half'."

Mr. SPEAKER :—The question is:

"For the words 'at the rate of eighteen and three-fourths' in clause 3, substitute the words 'at the rate of twelve and a half'."

The amendment was lost.

Clause 3 was put and carried.

Mr. SPEAKER :—Now, we will come to exemptions by way of a proviso to clause 3.

SRI M. NAGI REDDI :—Sir, I move:

"Add the following as item (iv) in Explanation to cl. 3 :—

'(iv) Non-perennial rivers'-"

ఈ "explanation" లో తీసి వేయవలసినటువంటివి (1) a well (2) a spring channel, (3) a tank deriving supplies from a source other than a river; ఇప్పుడు మా తాలూకాలో కొన్ని నదులున్నాయి. అవి వర్షా కాలము మాత్రమే పారుదల అవుతూ ఉంటాయి. వాటి క్రింద 10 ఎకరాలు, 20 ఎకరాలు, 30 ఎకరాలు పల్లము క్రింద వస్తూ ఉంటుంది. అవి వర్షము వచ్చిన సంవత్సరం పండుతాయి, వర్షము రాకపోతె పండవు. కనుక అటువంటి నదులన్నీ ఇందులో చెప్పబడిన rivers అనేదాని క్రింద లెక్క కడితే కష్టంగా ఉంటుంది. జీవనదుల కింద ఉండేవి అయితే సక్రమంగా పండుతాయి గాని వర్షానికి మాత్రము

పారేటటువంటి నదుల క్రింద ఉండేవి సక్రమంగా పండవు. కనుక ఇటువంటి non-perennial rivers ను "Explanation" లోని "sources of irrigation" క్రింద రాకుండా తీసివేయవలెనని, ఆ విధంగా దీన్ని సవరించవలెనని కోరుతున్నాను; ఈ సవరణను మంత్రిగారు అంగీకస్తారను కొంటాను. నా అనుభవములో ఉన్నది చెప్పుతున్నాను. నాగలేరు అనేది జీవనది, అటువంటి దానిని గురించి నేను చెప్పడం లేదు. మీ ఊరు ప్రక్కనే నల్లవాగు అనే నది ఉన్నది. దాని క్రింద పల్లముక్రింద 20 ఎకరాలు, 30 ఎకరాలు ఉన్నది, అదేవిధంగా మండాది, మాచెర్ల ఇవన్నీ జీవనదులు కాదు. వాటి క్రింద ఉండేవి కూడ registered wet క్రింద చేరిఉన్నాయి. కాని అవి రెండు సంవత్సరాల కొకతూరి, మూడు సంవత్సరాల కొక తూరి పండుతూ ఉంటాయి. ( Interruption ) Tanks క్రింద అయితే, remission ఇస్తున్నారుగాని వీటిక్రింద ఉండేవాటికి ఇవ్వడంలేదు. ఇవి guarantee గల crops కావు, కావాలంటె విచారించండి. ఉదాహరణలు ఇస్తాను. వీటిని మినహాయించడం వల్ల గవర్నమెంటుకు వచ్చేనష్టం ఏమీలేదు. ఒక అణాప్రకారం చేయమంటె చేయలేదు. బేడ చేయుమంటె చేయలేదు, మూడుఅణాలు ఎలాగూచేశారు. అది భరిస్తూనే ఉన్నాము. కనుక కనీసం ఈమాత్రమైనా చేయమని కోరుతున్నాను.

THE HON. SRI K. VENKATA RAO:— నా ఆశీర్వచన మేమిటంటె నాగిరెడ్డిగారు చెప్పిన నదులన్నీ పారాలని, వీటి క్రిందఉండే భూములన్నీ పండాలనీ, వాటిపన్ను గవర్నమెంటుకు ఇవ్వాలని.

SRI M. NAGI REDDI:— ఆశీర్వచనములకు నీళ్లు వచ్చేటట్లయితే మాకేమి అభ్యంతరంలేదు. కాని మంత్రాలకు మామిడికాయలు రాలవుకదా?

THE HON. SRI K. CHANDRAMOULI:— వెంకటరావుగారు ఆశీర్వదించేవారు కాబట్టి వారు ఆవిధంగా చెప్పారు. నేను ఆవిధంగా చెప్పను. నాగిరెడ్డిగారు చిన్నచిన్న వాగులు, వంకలు ఉన్నాయి, వాటిక్రింద సాగుఅయ్యే వాటిని తీసివేస్తే బాగుంటుందని చెప్పారు. కాని, ఒక్కొక్కప్పుడు చిన్నచిన్న వాటికి water source ఉండవచ్చు. ఒక్కొక్కప్పుడు పెద్దపెద్ద వాగులకు water source లేకపోవచ్చు. కనుక discretion use చేసి ఏదైనా మంచి source of water ఉన్నప్పుడు మాత్రమే వాటికి charge చేస్తున్నారు. కనుక ఇవన్నీ కొంత discretion use చేయవలసి నటువంటి విషయాలు.

Mr. SPEAKER:— That is what I want to point out to Mr. Nagi Reddi.

25th September 1956]

THE HON. SRI K. CHANDRAMOULI:— ఎక్కడెక్కడైతే అటువంటి difficulties ఉన్నవో వాటినిగురించి మనము ఆలోచించుకోవచ్చు. దీనిలో ఉన్నటువంటి spirit అది. అందుచేత ఈ విషయాన్ని press చేయవద్దు అంటున్నారు.

SRI M. NAGI REDDI:— మీరు ఆలోచించ వచ్చునని అంటున్నారు. అవి non-perennial rivers అని, వర్షము వస్తేనే అవి పారుదల అగునని, అప్పుడే పంట అగునని స్పష్టంగా అగుపడుచున్నది. ఆటువంటప్పుడు మరల ఆలోచించడమంటె, అది అయ్యేపనికాదు. వాటికొరకు మళ్ళీ మేము petition పెట్టుకోవడం, వాటికి remission ఇవ్వడం, ఇదంతా తొందరగా అయ్యేదికాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU:— మంత్రిగారు principle concede చేస్తున్నారు గని మరల ఆలోచిస్తామని అంటున్నారు.

THE HON. SRI K. CHANDRAMOULI:— Principle concede చేయడంకాదు. Collectors ఇవన్నీ list వేస్తూఉంటారు. ఆ list లో ఏదైనా తప్పుగాని, పొరబాటుగాని ఉంటే నాగిరెడ్డిగారు చెప్పింది ఏదైనాఉంటే remove చేస్తాము.

Mr. SPEAKER:— Clause 4 covers the difficulty raised by Sri M. Nagi Reddi:

SRI M. NAGI REDDI:— Sir, I beg leave of the House to withdraw my amendment.

The amendment was, by leave of the House, withdrawn.

SRI M. NAGI REDDI:— Sir, I move:

"Add the following as sub-clause (2) of clause 3:—

'(2) Land-holders possessing lands liable to an amount of revenue assessment of rupees ten and below are eligible for full remission from the levy of additional assessment under this section'."

SRI M. NAGI REDDI:— ఇంకొక amendment కూడా ఉన్నది. ఈ water rate enhance చేసేటటువంటిదాంట్లో ఇప్పుడు ప్రభుత్వము పెట్టినటువంటి మూడుఅణాలు అనేది pass కావడం జరిగింది. ఈ సందర్భంలో ప్రభుత్వానికి మీ ద్వారా మరొక విజ్ఞప్తి మేము చేయదలచుకొన్నాము. సరే, ఇప్పుడు ఏలాగూ మూడు అణాలకు water rate పెంచుతున్నారు. వెనుక ప్రకారం, సంజీవరెడ్డిగారి ప్రభుత్వంలో, పదిరూపాయల శిస్తు రద్దుచేస్తామనేటటువంటిది

Sri M. Nagi Reddi ] [25th September 1956

జరిగింది. కాని అది జరుగుటకు బదులు, పదిరూపాయలలోపల శిస్తు చెల్లించేవాళ్లకు రూపాయకు 0-0-6, 0-1-0 surcharge విధించిన కేసులు ఉన్నాయి. ఆ surcharge విధించిన తరువాత, ఇప్పుడు మళ్లీ enhancement of water rate వచ్చినప్పుడైనా కనీసం ఆ తరగతి రైతాంగాన్ని వదలిపెట్టడానికి ఆలోచించిందా అంటే అదికూడ ఆలోచించినట్లు కన్పడడంలేదు. పదిరూపాయల శిస్తు మినహాయింపు చేయకపోయినా, దానిని అంగీకరించారు. తరువాత surcharge పెంచడం కూడ ఈ సభ ఆమోదించింది. ప్రతిపక్షమువారు, ప్రభుత్వ పక్షంవారు కూడా, ఇది వెనుకతీర్మానించినదానికివిరుద్ధమని, చాలాఅన్యాయమనిమాట్లాడుతున్నప్పటికి, వాళ్ల పార్టీ రీత్యా వాళ్లకు వచ్చినటువంటి ఆదేశానుసారము, వాళ్లకు చేతులు ఎత్తక తప్పడంలేదు. కాని దీని విషయంలోనైనా కనీసం ఆలోచించమని వారికి మరీమరీ మనవి చేస్తున్నాను. Water rate ఎలాగా పెంచుతూ ఉన్నారు. కనీసం ఆ పదిరూపాయల లోపుగా శిస్తు కట్టేటటువంటి వాళ్లకైనా water rate ను పెంచకుండా దాని నుంచి వారిని మినహాయించి నట్లయితే, సంతోషపడతారు.

Mr. SPEAKER :—I quite understand your point. I will put it as a *proviso* to clause 3

The question is :

" Add the following as sub- clause (2) of clause 3—

'(2) Landholders possessing lands liable to an amount of revenue assessment of rupees ten and below are eligible for full remission from the levy of additional assessment under this section'."

The amendment was lost.

*Clause 4*

Mr. SPEAKER :—The motion is :

" That clause 4 do stand part of the Bill."

SRI M. NAGI REDDI :—Sir, I move :

" Add the following as new clause 5 :

'5. An appeal shall lie to the Board of Revenue within two months of the publication under Section 4 in respect of lands that come under Section 3 Explanation'.

And renumber the subsequent clauses accordingly."

ఈ explanation విషయములో ఇందాక మాట్లాడినపుడు non-perennial river ను తీసివేయకుంటె అది అంగీకరించలేదు, అనుకొండి, దురదృష్టవశాత్తు.

పోనీ, కలెక్టరు తో అది final కాకుండా, ఒక వేళ కలెక్టరు పట్టుపట్టి చేసినట్లయితే, ఆ విషయములో Revenue Board కైనా appeal చేసేటటువంటి అధికారము ఇస్తే; రైతాంగానికి న్యాయము కలుగజేసినవారవుతారని, ఇటువంటి అధికారం ఉండాలని సవరణ తెచ్చాను.

SRI M. RAJESWARA RAO :—The Government are coming forth with an amendment and if that amendment covers the amendment I have given notice of ......

Mr. SPEAKER :—There is no Government amendment.

SRI M. RAJESWARA RAO :—My only point is this. We are going to leavy additional assessment on all wet lands. And wet land has been defined in clause 2 (iii) that 'wet land' means land registered as wet in the Revenue Accounts. So, when we are going to leavy additional assessment on wet lands which are registered as wet lands, with exemptions under clause 3, there is absolutely no necessity to publish those lands which are going to be levied.

Mr. SPEAKER :—The Government are publishing those sources under which land shall be amenable to this Bill, and not the other lands.

SRI M. RAJESWARA RAO:—My submission is this. If we are not going to make a distinction between one source and another when levying this additional assessment, where is the necessity for publishing again when the land is already registered as wet?

Mr. SPEAKER :—I am sorrry to say, there is some confusion. Lands are there. But only those wet lands which come under these sources, which shall be published, shall be levied with additional assesment.

SRI M. RAJESWARA RAO :—That is not in the definition.

Mr. SPEAKER :—We have to understand like that. Clause 4 says that the District Collector shall publish in the District Gazette, a list of the sources of irrigation, the wet lands under which are liable for the levy of such assessment.

THE HON. Dr. B. GOPALA REDDI :—It is only a notification. He is not passing an order. అది notification అయినప్పుడు అందులో ఏదైనా తప్పు ఉంటే, మనము సవరించుకోవచ్చు. కాబట్టి ఫలానా దాని క్రింద మేము విధించబోతున్నామని ఒక notification యిస్తారు. కావాలంటే, ఆయనే మార్పుచేసుకుంటాడు. దానికి అప్పీలు ఏమి ఉన్నది? ఆయన క్రొత్తగా చేసేది యేమీ లేదుగదా?

SRI M. NAGI REDDI :—అధ్యక్షా, కలెక్టరు నోటిఫై చేయడమంటే concerned Revenue Inspector ను గాని, Village Officers ను గాని, Tahsildar ను గాని అడిగి వారికి ఉన్న information తోటి ఏదో కొంత fine వేస్తారు. మరల దాని వెనకకుపోయి తానుచేసిన notification రద్దు చేసుకుని, మరొకటి చేయడమనేది అసాధారణమైనట్టి విషయము. అది సరిగా జరిగేది కాదు.

Mr. SPEAKER :—On what point shall the appellate court determine whether the source comes under this category or not? Therefore, let us leave it to the District Collector.

SRI M. NAGI REDDI :—అందుకనే యీ మూడు categories న్నా యిచ్చారండి. బావి, spring channel చెరువు అని, యీ మూడు categories యిచ్చారు. ఈ notification కలెక్టరు యివ్వడములో ఒక్కొక్క సారి అది తప్పుగా రావచ్చు. అది యిచ్చినప్పుడు కనీసము appeal అయినా చేసుకోటానికి వీలులేకపోతే, అప్పుడు affected party చేసేది యేమీ లేదు. Revenue Board అయినా అదే చేస్తుందిగదా !

SRI G. YELLAMANDA REDDI :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ యిది కేవలము నోటిఫికేషనేనని అన్నారు. Notification అంటే అది ఒకసారి నిర్ణయించిన decision అన్నమాట. ఇప్పుడు మోపాడు ప్రాజెక్టు ఉన్నదనిఅంటే అది ఆ source క్రిందకు వస్తుందా రాదా అని కలెక్టరు నోటిఫై చేయడము అంటే, అది అంగీకరించామని అన్నమాటే.

Mr. SPEAKER :— "Shall be published in the District Gazette" అన్నమాట. అంతే.

SRI G. YELLAMANDA REDDI :— publish అవుతుంది సరే. దానిక్రింద వసూలు చేస్తారా, చేయరా ?

Mr. SPEAKER :— What all clause 4 says is, the Collector shall publish only for the information of the public and the royts and the assessing authorities.

SRI G. YELLAMANDA REDDI :— అధ్యక్షా, publish చేస్తారు సరే. Deciding authority ఎవరు యిక్కడ ?

THE HON SRI K. VENKATA RAO :— In such circumstances, Government have the power to intervene and do anything later. Their over-riding power is not taken away.

27th September 1956]

SRI M. NAGI REDDI :—Sir, I am not pressing my amendment.

The amendment of Sri M. Nagi Reddi was, by leave of the House, withdrawn.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— దానికి కారణము అసలు జిల్లాగజెట్‌లో పబ్లిషు కావడము లేదండి. ఇప్పటికి ఆరుమాసాలుగా గుంటూరుజిల్లా గజెటే పబ్లిషుకావడములేదు.

Mr SPEAKER :— Then what is the use of getting it published?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ప్రజలకు తెలియ జేయాలనే ఉద్దేశ్యముతోనే ఇది పబ్లిషు చేసేది. అందువల్ల యిది జిల్లాగజెట్‌లో ఎప్పుడైతే పబ్లిషు కాలేదో, యిక అది ఉపయోగపడదు. దానివల్ల లాభములేదు. పైగా ఎప్పుడైనా వేస్తే, అది ఆరునెలలకుగాని బైటికిరాదు. "పదిహేనురోజుల లోగా" అని ఒకతేది పెట్టుతారనుకోండి. అది చూచుకోటానికి యీ గజెట్ వచ్చేటప్పటికి ఏ ఆరుమాసాలో అంటే, ఆరు మాసాలే కాదు, ఆరు సంవత్సరాలు కూడా గడిచి పోయి ఉంటుంది. అప్పటికి ఆ తేది కాస్తా దాటిపోయి ఉంటుంది. అప్పుడు చాలా చిక్కు వస్తుంది. కాబట్టి దీనిని ఆంధ్ర గజెట్‌లో వేస్తే—

Mr. SPEAKER :—అవునండీ. మారుమూలలో ఉన్న గ్రామాలకు ఆంధ్ర గజెటు వెళ్ళదుగదండి?

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— Villages కు వెళ్ళ దంటే, ఆంధ్ర గజెటే కాదు, జిల్లా గజెటు కూడా వెళ్ళదు. జిల్లా గజెటు కాపీలు limited గా వెళ్ళుతాయి.

Mr. SPEAKER :—I am afraid you are not doing any service to the people.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఇది వరకు జిల్లా గజెటు, ఆంధ్ర గజెటు అని రెండూ ఉండేవి. దానిలోనుంచి extracts తీసి జిల్లా గజెటుకు supplements వేస్తూ ఉండేవారు. అప్పుడు రెండింటికీ సరిపోతూ ఉండేది. అంతే కాని ఒక్క జిల్లా గజెట్‌లో మాత్రము వేసేవి Estimates కు సంబంధించినవి వేస్తున్నారు. కాబట్టి దానికాపీలు ఎవ్వరికీ దొరకడము లేదు. ఇప్పుడు అది జిల్లాగజెట్ల సూపరింటెండెంటు వద్దకు ప్రింటింగుకు పోయినది. పంపించి యిప్పటికి అయిదు నెలలు అయినది. ఇంత వరకు అది print కాలేదు. నేను కూడ త్వరలో print చేసి కాపీలు పంపమని ఒక వుత్తరము వ్రాశాను. దానికి జవాబు, కాపీలు ఇప్పుడు available గా లేవు. అందువల్ల యివ్వలేక పోతున్నామని అన్నారు. Availabilty చూచి యిస్తామని అంటున్నారు.

Mr. SPEAKER :—Very well. I will ask the Minister whether he opposes the motion or supports it.

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇప్పుడు గోపాలకృష్ణయ్య గారు చెప్పినది యేమిటో నాకు బాగా తెలిలేదు. గాని నేను చెప్పేది ఏమిటంటే, ఒక్కొక్క జిల్లాలో ఉన్న విషయాలను ఆ యా జిల్లా గజెట్లలోనే పబ్లిషు చేస్తారు. అట్లా చేస్తున్నప్పుడు మరల యివి ఆంధ్ర గజెటులో ఎందుకు publish చేయాలో నాకు తెలియడము లేదు. ఒక్క జిల్లాకు సంబంధించినవి మరొక జిల్లా గజెటులో వేయరు.

THE HON. Dr. B. GOPALA REDDI :—They are being published now. లేక పోతే, పబ్లిషు చేయటానికి తప్పకుండా చూస్తాము.

Mr. SPEAKER :—The Government will take care of it.

SRI PILLALAMARRI VENKATESWARLU :—గోపాలరెడ్డిగారు పది రూపాయలకు మించకుండా portion of water rate ను limit చేస్తామని, ఆ రేటు అంతకంటె హెచ్చు చేయము అని హామీ యిచ్చారు. అది అలా హామీ అనేబదులు యీ బిల్లులోనే దానిని provide చేయటానికి ఒక amendment తెమ్మని గోపాలరెడ్డిగారిని కోరుతున్నాను. లేకపోతే, యిది ఏ విధముగా implement చేయగలుగుతారు ?

Mr. SPEAKER :—I have no such amendment before me now. I am therefore putting clause 4 to the vote of the House. The question is :

"Clause 4 do stand part of the Bill."

The motion was carried.

Clause 5 was put and carried.

*Clause 6*

Mr. SPEAKER :—The motion is :

"That clause 6 do stand part of the Bill."

SRI M. NAGI REDDI :—Sir, I move :

"In line 2 of sub-clause (2) of clause 6, after the words 'Andhra Gazette', insert the words 'and District Gazettes'."

Power to make rules అనేదాని విషయంలో యిదివరకు కొన్ని Bills ను మనము పాసు చేసేటప్పుడు, ప్రభుత్వమువారు అంగీకరిస్తున్న దేమిటంటే,

యిది ఆంధ్ర గజెట్‌లో వేయడముతోబాటు దీనికి సంబంధించిన రూల్సు అమలులోనికి రావటానికి, జిల్లా గజెట్‌లో కూడా వేస్తే బాగా ఉంటుంది. అది అంగీకరిస్తారా అని అడుగుతున్నాను. దీనికి amendment కూడా పెట్టాను. దీనిని accept చేయమని కోరుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:— Sir, I accept the amendment of Sri M. Nagi Reddi.

Mr. SPEAKER:— The qncstion is :

"In line 2 of Sub-clause (2) of clause 6, after the the words 'Andhra Gazette', insert the words 'and District Gazettes'."

The amendment was carried.

Clause 6, as amended, was put and carried.

Clause 7 was put and carried.

Clause 2 was put and carried.

Clause 1 and the Preamble were put and carried.

THE HON. SRI K. CHANDRAMOULI:— Sir, I move:

"That the Bill be passed into law."

Mr. SPEAKER:— Motion moved :

"That the Bill be passed into law."

SRI G. YELLAMANDA REDDI:— అధ్యక్షా, ఈ బిల్లును గురించి మనము చర్చించేముందు ముఖ్యమంత్రిగారు మధ్యలో ఒకమాట చెప్పారు. అదేమిటంటే, ఇప్పుడు క్రొత్తగాకట్టిన ప్రాజెక్టుల విషయములో ప్రభుత్వము అనుసరించే Betterment levy పద్ధతి ప్రకారముచూస్తే వివిధ రకాలలో wet కు సంబంధించిన రేట్లను ప్రభుత్వము ప్రకటించింది. కాని మా నెల్లూరుజిల్లాలో కొన్ని ప్రాజెక్టులు అంటే, పందులగండి, నక్కలగండి, రాళ్లపాడుగండి అనేవి ప్రకటించారు. వాటికి సంబంధించినంతమటుకు యిప్పటికే ఎకరము ఒకటింటికి అది ఏ రూపములోగాని, పది, పన్నెండు, పదిహేను రూపాయలవరకు, యీ విధమైన రేట్లను ప్రకటించారు. అయితే యీ సంవత్సరము కాకపోతే వచ్చే ఫసలీనుంచి అయినా యీ రేట్ల ప్రకారము రైతులు చెల్లించవలసిన అవసరము ఏర్పడింది. అలాంటప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా పదిరూపాయలకు మించనివ్వము అంటే, నీటితీరువ భూమిశిస్తు యీ రెండూకూడ కలిపి పదిరూపాయలకు మించినవాటికి యీ clause వల్ల enhancement చేయడము ఉండకూడదు. దీనికి నేను amendment ఇచ్చాను. అది Table మీదకు

Sri G. Yellamanda Reddi] [27th September 1956

రావటానికి ఆలస్యము కావడమువల్ల రాలేదు. రూల్సులో సవరిస్తాములెండి, అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని బిల్లులో provide చేయకుండా రూల్సులో provide చేస్తే అది ఎంతవరకు సాధ్యమో, ఎంతవరకు substantial provision అవుతుందో అర్థము కావడము లేదు. Substantial అని ముఖ్యమంత్రిగారు వివరించాల్సి ఉన్నది.

18¾ % వసూలు చేయాలి అని అన్నప్పుడు, దానికి కొన్ని చోట్లలో మినహాయింపు అని చెప్పడము ఏమాత్రము గూడ సాధ్యమయ్యే విషయము కాదు. అందువల్ల ప్రభుత్వమువారు యీ విషయములో సవరణ చేయకపోతే, యిప్పుడు కొన్ని కొన్ని వెనుకబడిన ప్రాంతాలు ఉన్నచోట కొత్తగా కట్టించిన ప్రాజెక్టుల క్రింద (Interruption)

సరే, amendment withdraw చేసుకుంటాననుకోండి. కొత్తగా కట్టిన ప్రాజెక్టుల క్రింద ఎకరం 1కి 14 రూపాయలదాకా ఉన్నది. కళా వెంకట్రావు గారు కూడా "అసలు తగ్గించమని అడగవలసింది మేము, మీరు కాదు అడిగేది" అని అన్నారు. ఎందువల్లనంటె, వారు ఎకరము ఒకటింటికి 8 రూపాయలు యిప్పుడు కట్టుతున్నారు. ఆ రకంగా చూస్తే, వారికి యీ water rate పెంచినప్పుడు పదిరూపాయలతో ఆగిపోతుంది. అలాంటిది మా జిల్లాలో ఉన్న మెట్ట ప్రాంతాలలో యిప్పటికే 12, 13, 15 రూపాయలదాకా భూమిశిస్తు దాని మీద యీ water tax surcharge పన్ను, పడుతున్నది. ఈ రెండున్ను భూమి శిస్తుతో కలిపిచూస్తే దాదాపు 20 రూపాయలదాకా అవుతున్నది. అందువల్ల వారికే లాభముగా ఉండబోతున్నది.

THE HON. SRI K. VENKATA RAO:—ఎప్పుడో కొత్తగా కట్టే ప్రాజెక్టులక్రింద మేము ఎకరము ఒకటింటికి 15 రూపాయలు కట్టుతామని యిప్పుడే వ్రాసియిస్తున్నాము. కట్టకుండా వుండేటప్పుడే మేముయిస్తామని అంటునప్పుడు, కట్టిన ప్రాజెక్టులక్రింద యివ్వటానికి సందేహిస్తారెందుకు ? ఈ రెంటికీకూడ ఎంత తేడా ఉన్నదో గ్రహించండి.

SRI G. YELLAMANDA REDDI :— ఎందువల్ల చెబుతున్నారనుకుంటున్నానంటె సుమారు 100 సంవత్సరాలుగా ప్రాజెక్టులుకట్టినచోట్లలో భూములు అనుభవిస్తున్నారు. లక్షణంగా ఉన్నారు. అందువల్ల ఎన్నిఅయినా కట్టాలని చెప్పవచ్చు. దానికి సంబంధించినంతవరకు మాకేమి ఆక్షేపణలేదు. ఈ రోజున మా మెట్ట ప్రాంతాలలో యిప్పటికే ప్రాజెక్టులుకట్టినచోట్లలో భూమి శిస్తు ఎక్కువగా పెంచారు. దానిమీద water tax వేస్తామని అంటే, దానికి ఒప్పుకున్నాము. దాని

మీద యింకా surcharge వేస్తామని అన్నారు. దానికి మాకు యిష్టములేక పోయినాసరే యిస్తామని ఒప్పుకుంటున్నాము. ఇవి అన్నీ కలిపి చూస్తే, ఎకరము ఒకటింటికి 15, 16 రూపాయలు శిస్తు తగులుతూనే ఉన్నది. మరల యీనాడు రూపాయకు పావలా చొప్పున water rate పెంచుతామని అంటే, ఇది develop చేయాలనే ఉద్దేశ్యముకు బదులు యిది అంతా non-development క్రిందకు వస్తుందేమోనన్నట్లు కనబడుతున్నది అందువల్ల యీ విషయము రెవిన్యూమంత్రి గారు కొంత ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. ఇది ఏరూపములోనైతేనేమి, యిప్పుడు క్రొత్తగా Planning and Development పనులు అమలుపరుచుకుంటున్నాము. దానిని దృష్టిలో పెట్టుకుని, యీ అధిక రేట్లను గూడ అంటే ఎకరమునకు 12, 15 రూపాయలు దృష్టిలో పెట్టుకుని, కనీసము ప్రభుత్వము ప్రకటించినవాటి విషయములో తప్పనిసరిగా మినహాయింపు చేయాలని అన్నారు.

మరొక విషయము ఏమిటంటే మన రెవిన్యూ మినిష్టరుగారు ఏదో ఒక లిస్టు చదువుతూ కొన్ని జిల్లాలలో చాలామట్టుకు పన్ను తక్కువగానే ఉన్నదని అన్నారు. అది ఎందువల్ల చెప్పారో నాకేమిఅర్థము కావడములేదు. ఎందువల్లనంటే, ఇప్పుడు కొత్తగా కట్టేవి, కట్టబోయేవి ఆ లిస్టులో చేర్చనట్లు ఉన్నది. అవి బహుశ నిదానముగా యిందులోనికి వస్తాయన్నమాట.

THE HON. SRI K. CHANDRAMOULI :—భవిష్యత్తులో కట్టబోయే వాటిని గురించికూడా అడుగుచున్నారా !

SRI G. YELLAMANDA REDDI :—బిల్లు పాస్‌చేస్తే మళ్లీ అసెంబ్లీ బిల్లు రద్దుచేసేవరకు ఇది ఉంటుంది కదా ? 15 రూ॥ వరకు గోదావరిజిల్లాలో కడుతూ ఉన్నామని కళా వెంకటరావుగారు అంటున్నారు. మేము గోదావరి జిల్లాలో ధర్మముగా ఉన్నాము. 8/- రూ॥ ఇస్తున్నాము. ఇప్పుడు 4/- వేస్తే 10/- అగుతుంది అంటున్నారు గాని ఈనాడు తిండికిలేనివారమీద ఇంకా వేస్తామంటే ఏ విధముగా కట్టగలరు. ఇప్పుడే రు. 15/- కట్టుతున్నారు.

THE HON. SRI K. VENKATA RAO :—చూడడము చేతనైను. కనుకనే చెబుతున్నాను. గోదావరిమీద ఒక ప్రాజెక్టు 8000 కుసెక్కుల నీరు ప్రతిరోజు కాలవలలోకి పంపించే చిన్న ప్రాజక్టులు కడితే రు. 15/- ఇస్తామని చెపితే ఇక్కడ మంత్రులు మాకు జిల్లాల లెక్క లేదు అంటారు. వెనుకబడిన ప్రాంతాలుకాదని వేదాంతం చెప్పే వారంతా ఎందుకు వెనుకకు వెళుతారో నాకు అర్థం కావడం లేదు.

THE HON. SRI K. CHANDRAMOULI:— వెంకటేశ్వర్లుగారు ఎల్లమందారెడ్డిగారు ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయము చూడవలెనని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు clear గానే చెప్పారు. గాని వెంకటేశ్వర్లుగారు దానిని confuse చేస్తున్నారు.

"Water rate should be enhanced by 25 percent provided that in the case of dry lands, the total rate does not exceed Rs. 10/- per acre in respect of single crop. There will be, however, no enhancement of water rates in the case of lands irrigated under (i) tanks other than those deriving supply from rivers, (ii) wells and (iii) spring channels." అని ఉంది.

THE HON. Dr. B. GOPALA REDDI :—Wet lands కు సంబంధించిన ఈ Act ప్యాసు చేస్తున్నాము. ఇప్పుడు ఎక్కడాకూడా రు. 10/- కంటె ఎక్కువకాదు. రు. 10/- 15/- అవి ఈనాడున్నాయి They are registered as dry lands. వీటిమీద మేము అనుకొన్నది ఏమిటంటే 'Water rate should not exceed' అని. ఇది అన్వయించదని అంటే కడమ రు. 15/- 10/- ఉన్నచోట అన్వయించదు అన్నమాట. Dry lands గురించి మేము వేరే notification క్రింద చెయ్యబోతున్నాము. Executive orders క్రింద ఈచట్టం wet lands కు వర్తిస్తుంది. రు. 0-3-0 వేసినా రు. 10/- కు రాదు. Dry lands గురించి తీర్మానము ఇంతకు ముందె చేసినాము.

SRI G. YELLAMANDA REDDI:— Dry lands, Wet lands ఇంతకు ముందే clarify చేశారు. Wet lands వేరే లేకుండా నీటితీరువా, భూమిశిస్తు రెండూకలిపి 12/- 15/- అగుతుంది. Gazette notification కూడా చేశారు. వాటికి enhancement ఉన్నదా లేదా అన్నది మాప్రశ్న.

Mr. SPEAKER:— Put the motion before the house.

SRI PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా, ఈ బిల్లు చట్టము కాబోయేముందు కొన్ని విషయాలు మంత్రివర్గం దృష్టికి తీసుకొనిరావలసి ఉన్నది. దీనివల్ల 45 లక్షలు వసూలు అగుతుందని అన్నారు. రాబోయే బిల్లువల్ల ఇంకాకొంత వస్తుందని Revenue Department note on certain proposals లోనే ఉన్నది. రెండూకలిపి ఇప్పటికే చాలాపన్నులు వసూలు చేస్తున్నాము. మా వాదనను కాదనలేదు వెంకటరావుగారు. ఇంకా వెయ్యవలెనని

అన్నారు. అభివృద్ధి ప్రణాళికలకు పన్నులు వెయ్యకపోతే ఎలాగుఅని అంటున్నారు. మామాట వినిపించుకోకుండా స్పీకరుపని, మంత్రివర్గంపని వెంకటరావు గారు చేస్తున్నారు.

Mr. SPEAKER:— I am taking objection to it.

SRI PILLALAMARRI VENKATESWARLU:— I too take objection to it. మేము కలవారిమీదపన్నులు వెయ్యమంటున్నాము. Approximateగా అన్నారుగాని definite లెఖ్ఖలు లేనేలేవు. బడ్జటు ఉపన్యాసములో లెఖ్ఖలు చెబుతున్నారు. ఇదివరకే పన్నులు వేసినచోటనే అవసరం లేకపోయినా wrcng arguments మీద పన్నులు వేస్తున్నాము. కాబట్టి ఈబిల్లును వ్యతిరేకిస్తున్నాము.

THE HON. Dr. B. GOPALA REDDI:— ఇది water tax ఎన్ని రోజులనుంచో ఎక్కువ చెయ్యవలెనని ప్రభుత్వంవారు ఆలోచిస్తూ వచ్చినారు గాని ఇంతవరకూ సాధ్యము కాలేదు. Punjab లో 50%, Utter Pradesh లో 75%, Bihar లో 100% ఎక్కువ చేసినారు. అటువంటిది మద్రాసులోను ఆంధ్రలోను ఇన్నిరోజులు ప్రయత్నం చేసినాకూడా హెచ్చింపలేకపోతున్నాము. ఈ నీటితీరువ ఎన్నో శతాబ్దాలక్రిందట నిర్ణయించబడినది, అటువంటిది ఈనాటి పరిస్థితులనుబట్టి, ఆహార పదార్థాలనుబట్టి, ప్రభుత్వ ఖర్చులనుబట్టి 25% ఏమంత ఎక్కువ కాదు. ఇంకా న్యాయంఅయితే Hyderabad level కు తీసుకొనిపోతే సంతోషమే. దీనికి కూడా వెంకటేశ్వర్లుగారు సంసిద్ధులుగా ఉండవలసిఉంటుంది అని హెచ్చరిస్తున్నాను. ఈ బిల్లు ప్యాసుచేసినందుకు సంతోషించుచున్నాను.

Mr. SPEAKER:— The question is:-

"That the Bill be passed into law."

The motion was carried and the Biil was passed into law.

## VI HALF - HOUR DEBATE RE:—RISE IN PRICES OF FOODSTUFFS.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్షా, దేశములో ఈ ఆహారధాన్యాల ధరలు చూస్తే సామాన్యజనము ఇంక బ్రతకలేము అనే నిరాశతో ఉన్నారు. గ్రామాలలో సామాన్య కుటుంబీకుడు ఎంతకష్టపడుతున్నాడో తెలుసుకోవలెను. రూపాయికి 1¼ శేర్లబియ్యము దొరకడములేదు. జొన్నలు 2½ శేర్లు అయినా దొరకడంలేదు మా జీవితం ఏమికావలెనని అడుగుతున్నారు. బస్తీలలో మధ్యతరగతివారి జీతాలు భోజనం గురించి ఖర్చుకు సరిపోవు. దీనికి

Sri Vavilala Gopalakrishnayya ] [ 27th September 1956

కారణమేమి ప్రభుత్వం వేరే fair price shops పెడతామంటున్నారు గాని గుంటూరుజిల్లాలో ఎక్కడా పెట్టలేదు. List లో లేదు. కృష్ణప్పగారు మద్రాసు వచ్చినపుడు ఆంధ్రరాష్ట్రం వారి జాబితాలో లేదు. Production centre అయిన తెనాలి తాలూకాలో ధరలు ఎక్కువగా ఉన్నవి. మిత్రులు ఆ విషయము చెబుతారుకనుక 2, 3 సూచనలు చేస్తున్నాను.

గవర్నమెంటుకనుక fair price shops పెడితే రూపాయికి 2$\frac{1}{4}$ సేర్లు ఉంచేనేగాని ప్రజలు భరించలేరు. అలాచేస్తే తక్కినవారుకూడా తగ్గిస్తారు. చైనాలో ఆ విధముగా చేస్తున్నారు. ప్రభుత్వం ఎక్కడపడితే అక్కడ fair price shops పెట్టింది. అవతల ధర rise అయితే ప్రభుత్వం అమ్మకం ప్రారంభిస్తారు. Industrial centers లోనా, బస్తీలలోనా అనే సందేహము రావచ్చును. దానిలో తేడా లేదు. Industrial centre వారు, బస్తీలవారు ఎక్కువ ఆందోళన చెయ్యగలరు. గ్రామాలవారి ఆందోళనకు తగినంత pressure ఉండదు కాబట్టి వారికి ఈ సదుపాయములు కలుగచేయవలెను.

( At this stage Mr. Deputy Speaker occupied the Chair )

బస్తా రు 75 లు కూడా అమ్ముతున్నారు. అందులో ఉండేది 52 మానికెల నుంచి 46 మానికల వరకు తగ్గిపోతోంది. ధాన్యం ధర పెరుగుతోంది. దీనికి అంతకు ముఖ్య కారణం ఏమి అంటే, పెద్ద రైతులు ధాన్యాన్ని ముందే కొని దాచివేశారు. Floods వచ్చాయంటే ఆశ; పంటలు పోయాయంటే ఆశ; యుద్ధం వస్తుందనే ఆశ కూడా ఉన్నది. బ్యాంకులను అప్పు ఇవ్వవద్దు అని అన్నారు ప్రభుత్వం వారు. ఈలోగానే వారు అప్పులు తీసుకున్నారు, ఇపుడు రిజర్వు బ్యాంకు ఆలోచిస్తోంది, ఇవ్వడమా, మానడమా అని. ఈ ధరలు పెరిగే ధోరణిని తొలగించకపోతే లాభంలేదు. Cost of living index తీసుకుని చూద్దాం, 1936 వ సంవత్సరంలో రు 100 లు ఉంటే ఇప్పుడు ఎంత ఉన్నదో తీసుకుందాము, అవిడివరంలోనే జనవరిలో 373 ఉంటే ఇప్పుడు 438 ఉన్నది; ఆలమూరులో జనవరిలో 363 ఉంటే ఇపుడు 446 ఉన్నది. మాధవరంలో జనవరిలో 396 ఉంటే ఇపుడు 463 ఉన్నది. విశాఖపట్నంలో జనవరిలో 389 ఉంటే ఇపుడు 477 ఉన్నది. ఏలూరులో జనవరిలో 389 ఉంటే ఇపుడు 438 ఉన్నది. ఎక్కడ చూచినా ఈ మధ్య 60 పాయింట్లపైగా పెరిగింది. ధరలు పెరిగినాయి అంటే cost of living పెరిగింది. Real income లో కూడా చాలా మార్పువచ్చింది. ఈ విషయాన్ని ప్లానింగు కమిటీ వారి రిపోర్టులో కూడా చెప్పారు. ఇదివరలో రు 66 లు ఖర్చు అవుతోంది అంటే ఇప్పుడు 266 రుపాయిలు ఖర్చు అవుతుంది. ఈ విషయం రావు గారు ఇచ్చిన రిపోర్టులో కూడా ఉన్నది. గవర్నమెంటు

ఇచ్చిన రిపోర్టులో ఉన్నది. ప్లానింగ్ కమీషన్ వారు final గా publish చేసిన రిపోర్టులో కూడా ఉన్నది. ఈ పరిస్థితులలో dificit financing తప్పదు. Inflation పెరుగుతోంది. చాలా ప్రమాద స్థితి వచ్చేటట్లు ఉన్నది. వాటిని సరి అయిన position లో ఉంచి, ధరలు పెరుగకుండా చేయాలి. కావలసిన stoks తెచ్చి బీద ప్రజానీకం క్షేమాన్ని గుర్తించాలని కోరుచున్నాను.

SRI M. NAGI REDDI :—అధ్యక్షా, ఆహార పదార్థాల ధరలు రోజు రోజుకు విపరీతంగా పెరుగుతున్నాయి. చిన్న రైతాంగం, వ్యవసాయ కూలీలు, ఫ్యాక్టరీలలోను ప్రాజెక్టులక్రింద పనిచేసే కార్మికులు - వీరి అందరి పరిస్థితులు అధ్వాన్నం అవుతున్నాయనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. మాచెర్లలోని నాగార్జునసాగర్ దగ్గర పనిచేసే కార్మికులు కానివ్వండి, సిమెంటు ఫ్యాక్టరీదగ్గర పనిచేసే కార్మికులు కానివ్వండి, డామ్‌దగ్గర పనిచేసేవాళ్లు కానివ్వండి - వీరికి వారానికి రెండు, మూడు రూపాయిలుమాత్రం వస్తోంది. కంట్రాక్టర్లు, వారిక్రింద సబ్ కంట్రాక్టర్లు - ఇట్లా నాలుగైదు చేతులు మారి వారానికి రు 2, 3 లు మాత్రమే వస్తోంది. ధాన్యం ధర తీసుకుందామా, 1-4-0 కు రెండు శేర్లుకన్న రావడం లేదు, గవర్నమెంటు ఈ మధ్య అక్కడ Co-operative Society ఒకటి పెట్టారు. అక్కడకూడా మానిక 1-3-0 తక్కువ ఉండడంలేదు. ప్రాజెక్టుపనిలో ఉన్నవాళ్ళకు 4 అణాలు, 8 అణాలు కూలీ పడుతున్నది. రామకృష్ణరావుగారు సంజీవరెడ్డిగారు right canal opening ceremony కి వస్తారని తెలిసి 2000 మంది ప్రజల సంతకాలు తీసుకుని వెళ్ళి ఈ సంగతి చెబుదామనుకున్నాము. అందుచేతనే అసెంబ్లీకి రావడం కూడా ఆలస్యమైనది. ఈ విధంగా ఆహార పదార్థాల ధరలు పెరుగుతూ ఉండడంవల్ల పారిశ్రామిక కార్మికుల, ప్రాజెక్టు కార్మికుల కూలి పెంచడానికి ప్రయత్నం చేయడంతోబాటు ఆహారపదార్థాలను చవుకగా దొరికే ఏర్పాట్లుకూడా చేయవలసి యున్నది. ప్రతి ఫిర్కా కేంద్రంలోను, ప్రాజెక్టుపనులు జరుగుతున్న ప్రాంతాలలోను ఆహారపదార్థాలను చవుకధరలకు అందించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. ఇటువంటి ఏర్పాట్లు నాగార్జున కొండదగ్గర కూడా చేయాలని కోరుతున్నాను. ఫ్యాక్టరీ యజమానుల దగ్గరనుంచి బియ్యం తెచ్చేవాళ్లు single point tax వేసిన తరువాత retail dealers దగ్గరనుంచి sales-tax వసూలు చేస్తున్నారు old stock అనే పేరుతో. దీనివల్ల గ్రామాలలో అణా, రెండు అణాలు ధర పెరుగుతోంది. ఎన్నాళ్లకు అయిపోతాయి ఈ పాత stocks? పాత stocks ఎంతవరకు ఉన్నాయో account books చూసి sales-tax పడకుండా చూడాలని కోరుతున్నాను. ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకొని విరివిగా చవుక డిపోలు తెరవాలని కోరుతున్నాను.

# HALF - HOUR DEBATE RE: RISE IN PRICES OF FOODSTUFFS

[27th September 1956

SRI R. B. RAMAKRISHNA RAJU :— అధ్యక్షా, ఇటీవల కలెక్టరు గారి దగ్గరనుంచి మాకు communications వచ్చాయి. ధరలు పెరిగాయి అని, గవర్నమెంటు వారు fair price shops పెట్టాలని చూస్తున్నారని, ఎక్కడ పెట్టేది త్వరలో నిర్ణయిస్తామని, ప్రజలలో పలుకుబడి కలిగినవారు, M. L. As వంటి వారు, పెద్ద భూస్వాములు, ధాన్యం జాస్తీగా ఉన్నవాళ్ళ దగ్గరకుపోయి వారితో సంప్రదించి, వారిని ప్రోత్సహించి fair price shops వారి ద్వారా పెట్టించి వారి ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మిస్తే బాగాఉంటుందని గవర్నమెంటునుంచి ఉత్తరువులు వచ్చినట్లు మాకు communications వచ్చాయి. Fair price shops పెట్టడానికి గవర్నమెంటు ధాన్యాన్ని ఎక్కడనుంచి తెస్తున్నారు ? గవర్నమెంటు దగ్గర ధాన్యం ఉన్నదా ? Hoard చేసుకున్నవారి దగ్గరనుంచి ఏదోవిధంగా procurement చేస్తారా ? లేకపోతే private గా పెట్టుకున్న వాళ్ళకు తక్కువ ధరకు అమ్మాలని ఎవరు చెప్పగలరు ? అది అయ్యే పనేనా ? గవర్నమెంటు వారి అభిప్రాయం ఏమో విశదీకరించాలని కోరుతున్నాను.

SRI A. VENKATARAMA RAJU :—అధ్యక్షా, ఆహార సమస్య మీద గత సమావేశంలో sales tax బిల్లు వచ్చినసందర్భములో చర్చకు వచ్చింది. మిగులు ప్రాంతాలయిన డెల్టాలలో రైతాంగం ధాన్యాన్ని అమ్మినపుడు రు 16-8-0 కు బస్తా చొప్పున అమ్మారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఆ విధంగా ధర ఉన్నది, రైతాంగానికి ధర గిట్టుబాటు కాలేదని అనుకున్నాము. ఈ రోజున రు 26 లు వరకు అమలాపురం, రాజోలు ప్రాంతాలలో ఉన్నది. కాకినాడలో రు 28 లు వరకు పెరిగింది. ఇప్పుడు కొనుక్కునే వాడు కొనక్కోలేక పోతున్నాడు. ఇంత తేడా రైతాంగం అమ్మినపుడు, వర్తకుల నుంచి తిరిగి కొనేటప్పుడు ఉండడానికి కారణం ఏమిటి ? ఈ విషయమై ఎందుకు ప్రభుత్వం చర్య తీసుకోదు ? ఈ రకమైన వ్యత్యాసం రావడానికి కారణం ఏమిటో మంత్రి గారు పరిశీలన చేయిస్తే మళ్ళీ సంవత్సరం అయినా ఈ రకంగా జరగడానికి అవకాశం లేకుండా ఉంటుంది. రు 16-8-0 కు అమ్ముతున్నపుడు రైతాంగంలో ఆందోళన వచ్చింది. తిరిగి ఇపుడు కొనుక్కునే ప్రజలలో ఆందోళన వస్తోంది, Producers సంతోషించడం లేదు; కొనుక్కునే వాడు ఆందోళన చెందుతున్నాడు. అంటే ఈ వ్యత్యాసం - రు 10 ల margin ఎవరు కాజేశారు ? దానికి పరిష్కార మార్గం కోసమని కలెక్టరు గారిని meet అయినాను. హైదరాబాదులో బియ్యం stocks ఉన్నాయి; కావలసిన చోటకు పంపుతామని మంత్రి వర్గం వారు చెప్పారు; దానికి 10 వేల రూపాయిలు deposit కడితే పంపుతారు; ఒకవాగను ఖర్చు 10 వేల రూ॥

అంతకు తక్కువ పంపరు; రు 16 ల చొప్పున రేటు ఉంటుంది;ఇక్కడకు వచ్చేసరికి 17 రూపాయిలు కావచ్చును. ఈ విషయాలు చెప్పారు. 10 వేల రూ॥ పెట్టుబడి పెట్టి ఒక్కొక్క వాగను చొప్పున డెల్టా ప్రాంతాలలో సప్లయి చేయడం ఎప్పటికి సాధ్యం అవుతుంది, ఒక మాసంరోజులకయినా stocks వస్తాయా? అందుచేత మేము అర్థం చేసుకున్నంత వరకు పరిష్కారమార్గం ఒకటే కనిపిస్తోంది. రైతాంగం బస్తా 16–8–0 రూ, 17 రూపాయిలకు అమ్మినపుడే కేంద్రప్రభుత్వం కాని. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని stocks కొని నిలువచేసినప్పుడే విచ్చలవిడిగా ధరలు పెరుగకుండా control చేసే అవకాశాలు ఉంటాయి. కాని తీవ్రపరిస్థితులు ఏర్పడిన తరువాత పరిష్కార మార్గం వెదికితే లాభంలేదు. లక్షలాది బస్తాలను ఇతర ప్రాంతాలకు ఎగుమతిచేసే ప్రాంతాలలోనే ధరలు ఈ విధంగా పెరుగుతుంటే ఏమిచేస్తోంది గవర్నమెంటు? ఈసందర్భంలో తీవ్రమైన అసంతృప్తి వస్తోంది, మిగులు ప్రాంతాలలో ధరలు అదుపులో పెట్టటానికి ఇది ఒక్కటే మార్గం. 10 లక్షల బస్తాలు ఎగుమతి చేసే తాలూకాలో 50 వేలు బస్తాలు ప్రభుత్వం control లో stock చేస్తే ధరలు ఇంతగా పెరగవు. గవర్నమెంటు సహాయం లేకుండానే వీరు నిలువచేయ గలిగినారా అంటే State Bank నుంచి loans తీసుకునే stock చేయగలిగారు. ముఖ్యమంత్రి గారికి ఇదివరకే చెప్పినాను. ఈ రకమైన చొరవ వారికి ఇచ్చి గందరగోళం create చేస్తున్నారు. ప్రభుత్వ సహాయంతోనే జరుగుతోంది ఇది. దీనిని తీవ్రంగా ఆలోచించాలి. తక్షణ పరిష్కారం ఏది ఆలోచించినా, వచ్చేసంవత్సరానికయినా తీవ్రంగా ఆలోచించి ఈ పరిస్థితులు తిరిగి ఏర్పడకుండా చూడవలసియున్నది.

SRI P. GOPALU REDDI:— ఉపాధ్యక్షా, ఈ ధరల పెరుగుదల విషయంలో పూర్తి ఆందోళన పత్రికల ద్వారా అన్నిచోట్లను వింటూనేఉన్నాము. అయితే ఈ ధరల పెరుగుదల ఒక్క ఆహారధాన్యాలకు మాత్రమే కాదు. Toilets మొదలుకొని ప్రజలకు కావలసినటువంటి ఇతర వస్తువు లన్నిటికి కూడ ధరలు పెరిగిన విషయం అందరికి కూడ తెలుసును. అయితే ఈనాడు చేస్తున్న ఆందోళనకు కొంత కారణం ఉంది. ఏదో కొద్దిగ మామూలు ధరలకన్న పెరిగింది అని చెప్పక తప్పదు. అయితే కేవలం పెరిగినంతమాత్రాన వెంటనే దానిని అదుపులో తేవడానికి ఏ ప్రభుత్వానికి కూడా సాధ్యంకాని విషయం అని మీరందరు కూడ ఒప్పుకోవలసి ఉంటుంది. ఎందువల్ల అంటే fair price shop లు పెట్టమని చెప్పారు. Arrangements చేస్తున్నారు. పెట్టుతున్నారుకూడ. అయితే ప్రభుత్వం దగ్గర ఉండే stock గతసంవత్సరం తీసిన stock ఆ stock ను అంగట్లో తీసుకొని

Sri P. Gopalu Reddi ] [ 27th September 1956

వచ్చి పెట్టితే దానిని కొనేవాండ్లు కూడా ఉండరు. సరకు నాణ్యంగాలేని కారణం చేత ఆ సందర్భంలో ఎన్ని fair price shop లు పెట్టినప్పటికి కూడా, ఈ ధర వీండ్లు అనుకొన్నంత తగ్గుధరకు రాలేదు. ఒక రైతు పక్షంలో చూచినట్లయితే, ప్రభుత్వం ధాన్యం ధర 18 రూపాయలు fix చేసిననారు. 14 రూపాయలకు అడిగే దిక్కులేనినాడు ఏ ప్రభుత్వంకూడా రైతుకు సహాయంగా ముందుకురాలేదు. మేము subsidise చేసి ఇంకొకఅణా జాస్తి ఇచ్చి కొంటామని అనాడు ఏ కార్మిక సంఘం కూడా చెప్పలేదు. మన రెండుకోట్ల జనాభాలో కార్మిక సంఘం, ఉద్యోగ బృందం ఉండేవారు ఎంతమంది ఉన్నారు. 100 కి 80 మంది వ్యవసాయంమీద ఆధారపడేవారు ఈనాడు వ్యవసాయానికి అధికాహారోత్పత్తికి చేస్తున్నటువంటి కృషిలో వారికి ఎకరా పంటకు ఎంత ఖర్చు అవుతుంది, ఎంత మిగులుతుంది అనే విషయం క్రమంగా లెక్కవేసి చూచినట్లయితే కేవలం ఒక్క పిల్లల చదువుకుకూడ ఉపయోగం లేనటువంటి ఆదాయం ఒక రైతు పొందుతున్నాడని నిష్కర్షగా చెప్పవలసి ఉంటుంది. అయితే రైతులకు ఐక్యంగా ఆందోళన చేయగలిగినటువంటి సమర్థతలేని కారణంచేత, ఈ కొద్దిగ హెచ్చినటువంటి ఈ ధరల ఆందోళన హెచ్చు పెరిగిపోతున్నది. కాని జాస్తిగా పెరిగి అధికఆదాయం పొందవలెనని అధిక ఆశతో రైతు లేడు. రైతుకూడా కొన్ని పరిస్థితులలో తనకు కావలసిన ఇతర వస్తువుల ధరలు క్రమంగా పెట్టగలిగితే, ఈ వస్తువులు కూడ క్రమమైన ధరలకు వాండ్లు అమ్ముటకు సమ్మతిస్తారని నేను నిస్సందేహంగా మనవి చేస్తున్నాను. కేవలం ధరలు హెచ్చిన కారణాన ధరలు తగ్గించి రైతులను నిర్బంధించడానికైనా, ఒక నిర్ణయమైన ధరను ఏర్పాటుచేసి ప్రభుత్వమే ఈ రైతుకు కావలసినటువంటి వస్తువులను, అనగా oil engine లకు నూనె ఇతరవిధములైనట్టువంటి sulphate వగైరా manures ను కూడా వారికి సదుపాయమైన వెలకు ఇవ్వగలిగితే ఈ ధరలను ఇంకా కనీసమైన స్థితికి తెచ్చి ఒక నిర్ధారణ చేయడానికి మనం అందరం ఏకముఖంగా సమర్థించవచ్చును అని అభిప్రాయపడుతూ ఉన్నాను. ఈ ధరల నిర్ణయంలో కొద్దిగ ఆలోచించి ఒక నిర్ణయానికి రావలసినట్లు ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

**SRI M. SATYANARAYANA RAJU**:—అధ్యక్ష మహాశయా, ఈధరలు ఏప్రిలు లగాయితు నెల నెలకు పెరుగుతూ ఉన్నవి. దానిని ప్రభుత్వదృష్టికి గౌరవనీయులగు సభ్యులుకూడ తీసుకొని రావడం జరిగింది. అయినప్పటికి ప్రభుత్వం ఈనాటికి ఏమిచేయలేక పోయింది. ఈ నవంబరులో కొత్త ధాన్యంకూడా వస్తుంది. ఇన్నాళ్లు చేయనిది ఈగవర్నమెంటు ఇక చేస్తుందని నమ్మకంకూడా లేదు. కొద్దిగ ఏదో చేయగలిగితే కలుగుతుంది. అయితే ఇకముందు సమగ్రమైన ఒక

ప్లాను వేసుకోవలసినది. గతించింది గతించి పోయింది. ప్రజలు ఇబ్బందిపడ్డారు. ఆందోళన చేశారు. తతిమ వస్తువులకు ఏమాదిరిగా ధరలు ఉన్నాయో ఆమాదిరి గానే ముందుగానే రైతుకు కనీసము maximum & minimum price కూడా fix చేయవలసి ఉంటుంది. అలా చేసినపుడు ధరలుకూడ తగ్గిపోవును. రైతాంగం ముందుకు రావచ్చును. ధరలు పెరిగినపుడు కార్మికవర్గాలు ఏవిధంగా ముందుకు వచ్చి కష్టాన్ని వెలిబుచ్చుతున్నారో అదేమాదిరిగ ధరలు మందమయ్యేటప్పుడు రైతాంగం కూడ ఇదిమాకు గిట్టుపాటులేదని ముందుకు రావచ్చును. అదికూడ ప్రభుత్వంవారు తట్టుకోవలసి ఉంటుంది. వీటిఅన్నిటికి ఒక సమగ్రమైన ప్లాను వేయ వలెను. ఏమనగా పంటముఖాన harvest time లో ధరలు సాధారణంగా తక్కువగ ఉంటాయి. కాబట్టిఆధరలలో ప్రభుత్వంకొంతమట్టుకుసరకునుసంగ్రహించి తాలూకా వారీగా డిపోలు పెట్టి ఆ డిపోలలో maximum, minimum ధరలు fix చేసి, ఆధరలకే అమ్మేటట్లు చేసి, ఆ price లో కొంత stock ఉంచుకొని ఆ stock ను వర్తక బృందానికి threatening గా ఉండేటట్లుగా, ధరగాని పెంచారంటే ఇదిగో మేము తక్కువ ధరకు అమ్మడానికి సిద్ధంగా ఉన్నామంటే గాని, ఈ సమస్యను పరిష్కరించడం కష్టం. అందువల్ల నేను కోరేది ఏమంటే ఇక ముందైనా ఈ నవంబరు దగ్గరనుంచైనా కొంత stock ను ప్రభుత్వంవారిచేతిలో ఉంచుకొని, ఎప్పుడుకూడ అది ఒక జాగ్రత్తకోసం ఈ ధరవరలను అదుపులో పెట్టుకొనేందుకు ప్రతి తాలూకాలో depots పెట్టి, control చేస్తేతప్ప problem solve కాదు. ఆ విధంగా చేయమని కోరుతూ విరమిస్తున్నాను.

SRI B. SANKARAIAH:—అధ్యక్షా, గత సమావేశంలో ఈ విషయాన్ని గురించి ప్రభుత్వంచేసిన ప్రకటన మీకు తెలిసిఉంది. "పెరిగినటువంటి ధరలకు పేదలు దెబ్బతినకుండా ఉండేదానికి మేము తక్కువ ధరలతో అన్నిచోట్ల షాపులు పెట్టుతూ ఉన్నాము అని చెప్పారు. ఆ విషయంలో ప్రభుత్వం ఎంతవరకు చర్యతీసుకొన్నది ? ఇప్పుడు 40, 50 రూపాయలు తెచ్చుకొనే ప్రభుత్వోద్యోగులు ఎంతోమంది ఉన్నారు. ఇతర వృత్తులమీద నివసించేవారు ఉన్నారు. ఇది వరకు 40, 50 రూపాయలతో జీవించే వాండ్లు. ఒక కుటుంబంలో 4-5 గురు ఉంటే, 20, 30 రూపాయలకు బియ్యం కొనుక్కునేవాండ్లు ఇపుడు మాజిల్లాలో పరిస్థితిచూస్తే సేరు 5, 6 అణాలు ఉండేది, ఇపుడు 11 అణాలకు $11\frac{1}{2}$ అణాల వరకుకూడ పెరిగింది. అలాంటప్పుడు ఇదివరకు 20, 30 రూపాయల బియ్యం కొనుక్కునేవాండ్లు ఇప్పుడు మొత్తం వచ్చిన ఆదాయమంతా కూడా బియ్యానికే సరిపోని పరిస్థితులేర్పడ్డాయి. ఈ శాసన సభలో చెప్పిన విషయములపై నెల రోజు

లలో ఎంతవరకు ఈ ప్రభుత్వం చర్య తీసుకొన్నది? మేము చౌక depot లు పెట్టుతున్నామన్నారు. అవి ఎక్కడ పెట్టారు? హైదరాబాదునుంచి, 4 సంవత్సరములనాడు కొన్నటువంటి బియ్యం దానిని చూడకుండా 10 వేల రూపాయలు ఒక్కసారి చెల్లించి తీసికొనివచ్చి అమ్మేట్లయితే ఇస్తామన్నారు. ఎవరైనా దీనికి పూనుకొంటూరా? "నీళ్లలో బఱ్ఱెను పెట్టి బేరం చేసినట్లు" అని తెలుగులో ఒక సామెత ఉంది అక్కడ ధాన్యం పెట్టి చూడటానికి ఖర్చులు ఇవ్వమంటే ఇవ్వరట. ఒకదమ్మిడీ కూడా ఆదాయం తీసుకొనేదానికి వీలులేదు. ధాన్యంచూచి వచ్చే దానికి ఖర్చులు ఇచ్చేదానికి వీలులేదు. వ్యవసాయమంత్రిగారు నేను చూచి వచ్చాను, చాలాబాగాఉం దిఅన్నారు. ఆమాటమీద ఆధారపడి 10 వేల రూపాయలు పెట్టి ఎవరైనా ధాన్యాన్ని చూడకుండా తీసుకొని shop పెట్టి అమ్మడానికి వీలు ఉందా? అందువల్ల ప్రభుత్వం ఈ విషయంలో యెంతవరకు చౌక depot లు పెట్టి అమలుజరిపింది అందరకు తెలుసును. ప్రభుత్వంచెప్పిన మాటను ఎంతవరకు అమలు జరిపింది, ప్రజలకు ఎంతవరకు సహాయము ఇచ్చింది అనే విషయం కాకుండా, ఎంతోమంది, ఎన్నో కారణాలవల్ల ధరలు పెరిగాయి అంటున్నారు. ఈ విషయాలకు జవాబు 1/2 గంట అయిపోతే ప్రభుత్వం చెప్పే అవకాశంఉండదు. అధ్యక్షులవారు జవాబు చెప్పించేటట్లు చూడవలెనని కోరుతున్నాను.

**SRI G. NAGESWARA RAO**:— ఉపాధ్యక్షా, ఇప్పుడు గత Budget సమావేశంలోనే ఆహార సమస్యను గురించి కొంత మంది సభ్యులు మాట్లాడారు. దాంట్లోనే తూర్పు గోదావరి జిల్లాలోని ప్రాంతాలను గురించి నేను మాట్లాడుతూ 14 రూపాయల ధరలో అసలు ఈ వర్తకులు ధాన్యాన్నంతా బాంకులలో అప్పులు చేసి కొనేశారు. ఆ ధాన్యాన్ని ఇప్పుడు అయినా ప్రభుత్వం వెంటనే పూనుకొని నిలువ చేసుకోక పోతే రేపు ఈ కరువు పరిస్థితులను అరికట్ట లేము. అందుచేత ఇప్పుడు వెంటనే ఈ ధాన్య సేకరణను చేసి వాటి ధరలను పెంచక ముందే ఈ ధాన్యాన్ని సేకరించాలని నేను మాట్లాడినాను. అదే విధంగా కొంత మంది సభ్యులు మాట్లాడినారు. అయినప్పటికీ కూడా ఇంత కాలం అయినప్పటికీ, అసలు ధాన్య సేకరణ అంటూ ఆవిధానమే ప్రభుత్వం అవలంబించలేదు. ఇప్పుడు ఎక్కడో హైదరాబాదులో Stock లు ఉన్నాయంటున్నారు. అది ఏమో ముక్కి పోయిన ధాన్యం, బియ్యం. అవి తీసుకొని వస్తే ఎవరూ కూడా దానిని తినరు. అది కూడా కాకుండా పదివేల రూపాయలు పెట్టుబడి పెట్టుకొంటే ఒక wagon న్ను కలెక్టరుగారు తెప్పిస్తాం అంటున్నారు. అందుచేత ఆ రోజున గత సమావేశంలో గోపాల రెడ్డిగారు ఇచ్చిన హామీ, కలెక్టరు

గార్కి మేము ఆర్డర్లు ఇచ్చి చౌకడిపోలను పెట్టమని. ఈ రోజు వరకూ అసలు తూర్పుగోదావరి జిల్లాలో, మొన్న వరదలలో ఎంతో నష్టంఅయిన జిల్లాలో ఇప్పటికీ చౌకడిపోలను పెట్టలేదు. కనీసం వరద ప్రాంతాలలోకూడా పెట్టలేదు. రెండేసిపూటలు, మూడేసి పూటలు పేదవాండ్లు పస్తులు ఉంటూన్నప్పటికి కూడా ఈ ధాన్యం సేకరణ విధానాన్ని ప్రభుత్వం అవలంబించి ఇప్పటికి అయినా కొన్ని వేలబస్తా హైదరాబాదు, గోదావరి జిల్లాలలో దొరుకుతుంది. ఇప్పటికి 26 రూపాయలకు. అమ్ముతున్నారు. అందుచేత తప్పకుండా నెలరోజుల్లో, నెల పదిహేను రోజుల్లోనైనా ఈయొక్క చౌకడిపోలను పెట్టించాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI S. VEMAYYA:— ఇప్పుడు ముఖ్యంగా కనీసం మనం అందరం మాట్లాడినతరువాతనైనా మనరాష్ట్రంనుండి ఇతరరాష్ట్రాలకు పోకుండా export ను ఆపిందా రాష్ట్రప్రభుత్వం అని అడుగుతున్నాను. కనీసం అది వాళ్ళ చేతులలో నున్నటువంటి అధికారం. కానీ అక్కడక్కడ Reserve Bank Report ను ఒకటి ఇచ్చారు. Stocks on Agriculture మీద advanceను ఇవ్వడంవల్ల ఇట్లా జరిగిందని కూడా చెప్పారు. దాన్నైనా అరికట్టడాన్కి చర్యతీసుకొన్నారా? అని నేను ప్రశ్నిస్తున్నాను. అంతేకాకుండా అక్కడక్కడ అమితంగా stocks ను నిలవ చేసుకొని లాభాలకోసం ప్రయత్నించేవారున్నారు అని ఉంది. మనకు దానిని requisition చేయడానికి ఏదైనా అధికారాలు మీరుతీసుకొని ఎందుకు చేయకూడదు? కనీసం మీ చేతుల్లో ఉన్నటువంటి పనులుకూడా మీరు చేయలేదు. Shops పెట్టుదామన్నారుగానీ ఇంతవరకు జరుగలేదు. కాబట్టి వెంటనే చర్య తీసుకోవాలని కోరుతూ విరమించుచున్నాను.

(At this stage Mr. Speaker resumed the Chair)

THE HON. SRI K. OBULA REDDI:— అధ్యక్షా? గవర్నమెంటు వారు గుర్తిస్తూనే ఉన్నారు. ధాన్యానికి కొంచెం ధరలు పెరిగినాయని అందువల్ల దీనివిషయమై చర్యలను తీసుకొనేదానికి చేసే ప్రయత్నాలన్నికూడా నేను చదువుతే మన మెంబర్లకు అర్థమవుతుంది.

"The prices have been steadily going up since March 1956 and that they were also higher than the controlled procurement prices in 1954. This increase in prices was taken cognisance of even in March 1956 and the Board of Revenue was asked to investigate the position and submit a report indicating the steps to be taken to arrest the rise in prices, if considered necessary. The Board reported at the end of April 1956 that the increase in prices was mainly due to the following reasons.

Sri K. Obula Reddi] [27th September 1956

1. Decrease in the yield of paddy crop.
2. Purchase of stocks by the Government of India by tenders in the open market.
3. Availability of easy credit facilities to the producers and dealers provided by the Banks which enabled them to purchase and corner large stocks.
4. Withholding of stocks by big producers and cornering of stocks by dealers in anticipation of getting higher prices at a later date.

The Board however then considered that no special steps were necessary to meet the situation and suggested that the position might be watched for some more time. It was also observed that though the prices this year were much higher when compared to those in 1955, they were only slightly higher when compared with the prices of 1954. A slight fall in prices was noticed at that time and it was expected that there would be a further reduction in the prices on account of the following factors :—

1. The coming into the market of the dalva paddy which was then under harvest in the Godavary Districts.
2. The decision of the Government of India not to purchase stocks of rice in the open market by calling for tenders in this State.
3. The reported decision of the Government of India to import rice from Burma.
4. The Reserve Bank's reported instructions to the other Banks to restrict advances on paddy stocks.

The Government however continue to keep a close watch over the trend of prices. With the coming of floods in the month of July, 1956 the supply position of rice became somewhat difficult. The Government therefore issued orders on the 6th August 1956 for the opening of Fair Price Shops in the flood-affected areas with immediate effect and at selected centres in other Districts. These Fair Price Shops will be run by Co-operative Societies on no profit and no loss basis. The Societies will be given a minimum allowance to meet the actual incidental expenditure for the purpose of running the fair price shops. This Government are obtaining stocks of rice from the Central reserves. The Government of India have so far allotted 900 tons of first quality rice from the Central reserves in Hyderabad to meet the immediate requirements and we have asked for the allotment of some more stocks. The Central Government are charging for these stocks the price of Rs. 16/- per Imperial maund F. O. R. destination. The retail price chargeable to

the consumers is expected to work out to about Rs. 17/- per maund i. e., it comes to Rs. 0-7-6 per local seer which will be cheaper than the prevailing market rate at least by Rs. 2 to Rs. 3 per maund. It is expected that the prices will come down if these Fair Price Shops come into full working. All the arrangements for opening the fair price shops in Krishna District were complete and in other Districts, arrangements are in progress.

Mr. SPEAKER :—The half hour debate is now closed.

The House then adjourned to meet the next day at 9 A. M.

# APPENDIX I

Department of Industries, Co-operation and Labour

MEMORANDUM PLACED ON THE TABLE OF THE HOUSE

(VIDE ANSWER TO STARRED QUESTION NO. 252)

BY SRI B. RATHNASABHAPATHI, M. L. A.

PRINTED AT PAGE 186 SUPRA

*Memorandum No. 53873 G/55-3, Dated 17-10-1955.*

Sub :—LABOUR-Representation of Sri K. Venkata Rao regarding privileges of Andhras and Non-Andhras in Chittivalasa Jute Mills Ltd , Chittivalasa Regarding.

Ref :—From Sri K. Venkata Rao letter dated 14-7-55.

With reference to his letter cited Sri K. Venkata Rao is informed that as the complaint of discrimination has not been filed by the workers or the Workers' Union in the Mills it is not possible for the Labour Department to intervene and examine the matter thoroughly.

R. PRASAD,
Secretary to Government.

To

Sri K. Venkata Rao,
Praja Socialist Party Member,
Bheemunipatnam.
Copy to the Commissioner of Labour,
Andhra, Madras-4.

# APPENDIX II

VIDE ANSWER L. AQ (STARRED) NO. 241 PRINTED
AT PAGE 188 SUPRA

## CIRCULAR

Sub :—ELECTIONS - Panchayats - conduct of.

It is seen from the reference received from the District Panchayat Officers that in respect of the election of members of panchayats, certain points require clarification and they are set out below :—

27th September 1956]

1. *Allocation of the Additional Seat to one of the existing wards consequent on the increase in the number of the Members of Panchayat by one.*

In their order No. 334 L. A. dated 2-3-56, Government have ordered to increase the already notified number of the members of the panchayat by one, and empowered the District Panchayat Officer having jurisdiction over the Panchayat to allot the additional seat to anyward and notify such allotment. If election of members of a panchayat is already held or has been notified before the allocation of an additional member to one of the existing wards has been made, this work has to be completed as early as possible and election held to that seat also, before election of President is taken up. In other cases the allocation of an additional member should precede the election of members so that election of the additional member can be held along with election of other members.

The allocation of the additional member should be made to the ward, which of all the wards of the panchayat deserves an additional seat on the basis of the voting strength. Class II Panchayats have generally plural member wards. The total voting strength of the Panchayat divided by the total number of members including the additional member allotted will give the average voting strength for a seat. The average voting strength for a seat may be multiplied by the No. of seats allotted to a ward and the result deducted from the voting strength of the ward. The additional seat should be allotted to the ward in which the remainder so left is the highest. An illustration is given below. Suppose there is a panchayat whith a voting strength of 1500 the strength of members of which excluding the President was already fixed at 7. Also suppose that it is divided into three wards and that the voting strength of the wards and the No. of members already fixed is as follows :—

| *Ward No.* | *Voting strength* | *No. of seats fixed including that of reserved seat* |
|---|---|---|
| I | 790 | 4 |
| II | 200 | 1 |
| III | 510 | 2 |

Now the strength has to be raised from 7 to 8. The average voting-strength for a seat will be roughly 1500/8 : 188.

| *Ward No.* | *Voting strength of the ward* | *Average voting strength for a seat multiplied by the No. of seates allotted* | *Reminder* |
|---|---|---|---|
| I | 790/ | 188×4=762 | 38 |
| II | 200/ | 188×1=188 | 12 |
| III | 510/ | 188×2=376 | 134 |

In this case ward III deserves to be given an additional seat.

(TRUE COPY)

SUPERINTENDENT